ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, జూలై 9, 2010

పన్నెండవ సమావేశము, సంపుటము V, సంబరు. 3

వికృతినామ సంవత్సర జ్యేష్ఠ బ.12-13

**FRIDAY, THE 9TH JULY, 2010**

**TWELFTH SESSION, VOLUME V, NO.3**

**18 ASHADH, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| ప్రత్యేక అధికారి | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ పి. రవీంద్రరెడ్డి |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్రవారం, జూలై 9, 2010

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సభా కార్యక్రమం ః
విషయం ః i) శ్రీ కృష్ణ దేవరాయల ఉత్సవంలో ప్రోటోకాల్ అమలు గురించి.
ii) అసెంబ్లీ ప్రాంగణంలో కీ.శే. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపట ఆవిష్కరణ గురించి.

4. అర్జీల సమర్పణ ః

5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

6. కమిటీ నివేదిక సమర్పణ ః
విషయం ః నియమముల కమిటీ.

7. ప్రభుత్వ బిల్లు ః
విషయం ః 2010 ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (సవరణ) బిల్లు (ప్రవేశ పెట్టబడింది)

8. లఘు చర్చ ః
విషయం ః సేవా టికెట్ల అమ్మకం, స్థిర చరాస్తుల రక్షణ, నిధుల వినియోగం, ప్రోటోకాలును పాటించుట, యాత్రికులకు అందిస్తున్న సౌకర్యాలకు సంబంధించి తిరుమ–తిరుపతి దేవస్థానముల విధానంపై చర్చ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010, జూలై 9వ తేది, శుక్ర వారం**
పన్నెండవ సమావేశపు మూడవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

- - -

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను.

MR. CHAIRMAN: I have not allowed that.

The first adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the illegal offer of handing over the Chief Minister post to the Opposition Leader for one week to settle the Babli issue has been disallowed.

The second and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding illegal sale of spurious seeds resulting loss to ryots in the State has also been disallowed.

(INTERRUPTION)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీ మీద మాకు గౌరవం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : నాకు కూడా సభ మీద చాలా గౌరవం ఉంది. మీరు అంటే నాకు చాలా ప్రేమ, అభిమానం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీరు సభకు ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తున్నారు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ లాగా ఉంది. అధికారాన్ని షేర్ చేసుకోవడం ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీరు చాలా సీనియర్. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని.. I have gone through. There is no public importance issue.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, చాలా పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉన్న అంశం. ఇది మామూలు విషయం కాదు. ప్రజలు ఒకరికి అధికారమిస్తే, ఒకరిని ఎన్నుకొని మరొకరిని తృణీకరిస్తే, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని మరొకరికి దానం చేయడం ఏమిటండీ?

MR. CHAIRMAN: I have gone through your paper and I will talk to you later.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రోశయ్య గారు చంద్రబాబునాయుడి గారికి వారం రోజుల పాటు తన ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్నారు. ఇది మామూలు విషయం కాదు.

MR. CHAIRMAN: I will talk to you in Tea Break.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఒకరికి ఇచ్చిన అధికారాన్ని మరొకరికి బదిలీ చేయడానికి అవకాశం ఉంటుందా? Is it possible to transfer the power to another person? దయచేసి చర్చకు అనుమతించండి. We will present our points in the discussions. మెరిట్స్ ఉంటే ఓ.కె. అనండి. డీ-మెరిట్స్ ఉంటే క్లోజ్ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : అంత చర్చ అవసరం లేదు. I have gone through the same and I will talk to you later.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, నకిలీ పత్తి విత్తనాల అమ్మకం ఈనాటికి కూడా విచ్చలవిడిగా జరుగుతోంది. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలపై చర్చ జరుగుతోంది. ఆ సమయంలో వారం రోజుల పాటు అధికారులు హడావుడి చేస్తారు. తరువాత షరా మామూలే. నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, మిర్యాలగూడ మరియు ఇతర ప్రాంతాలలో కూడా నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగినా ఇప్పటివరకు వారిపై ఎటువంటి చర్యలు లేవు. రైతులు ఒకసారి విత్తనాలు వేశారు. అవి మొలవలేదు. రైతాంగం లబోదిబోమంటూ, మొత్తుకుంటున్నారు. మరలా క్రొత్త విత్తనాల కోసం ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేయకపోవడం వల్లనే నకిలీ విత్తనాలు రంగంలోకి వస్తున్నాయి. మధ్య దళారీలు రంగంలోకి వచ్చి రైతులను మోసం చేస్తున్నారు. గుంటూరు, కర్నూలు, వరంగల్ ఈ మూడు జిల్లా కేంద్రాల నుండి నకిలీ పత్తి విత్తనాల సరఫరా బాగా జరుగుతోంది.

MR. CHAIRMAN: Sitaramulu garu, I know the matter is very important, but it doesn't deserve the adjournment of the House. You come with Short Notice Question, then I will allow.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇది సీజను. సీజను దాటిపోయిన తరువాత చర్చ జరిగినా ఉపయోగం ఉండదు.

మిస్టర్ ఛైర్మన్ : సీజను అయితే మూడవ రోజు ఎందుకు వచ్చారు? మొదటి రోజే వాయిదా తీర్మానానికి రావాలి. I will post it for Monday....Anyway, I am posting it on Monday. I got your point....We know the urgency in the matter. Now Question Hour.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

## MAINTENANCE OF KOTHAGUDEM THARMAL POWER STATION

Q. No. 21 (4159)

SRI JUPUDI PRABHAKARA RAO (NOMINATED), SRI POTHULA RAMA RAO (PRAKASHAM),

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

a) Whether it is a fact that loss of over 100 crores of rupees is being sustained as thousands of million units of power is being misutilised due to deficiencies in the maintenance of Kothagudem Thermal Power Station;
b) whether it is a fact that the power generation could not be achieved to its full capacity due to deficiencies in the maintenance of the said Station;
c) Whether it is a fact that the coal worth of Rs.35.11 crores had to be excessively used as the boilers have not been modernized; and
d) the measures being taken to correct the deficiencies in Kothagudem Thermal Power Station?

MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH) – DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) No, Sir.
b) No, Sir.
c) No, Sir.
d) Does not arise.

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, the Minister is clever enough to reply, saying 'No', 'No', 'No' and 'Does not arise'. But, I am not accepting this answer. మొదటి ప్రశ్న, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ నిర్వహణలో లోపాల మూలంగా వేల మిలియన్ యూనిట్ల విద్యుత్తు దుర్వినియెగమువుతూ 100 కోట్ల రూపాయలు దుర్వినియోగమువుతోంది. దీని మీద కరెక్ట్‌గా సమాధానం చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. రెండవది, బీ.హెచ్.ఇ.ఎల్ సరఫరా చేసిన బాయిలర్లలో వాడే ఎకనమైజర్స్ నాసిరకం కావడం వల్ల బొగ్గు ద్వారా రావలసిన స్టీం రాకపోవడం, నిర్వహణను సరిగా డిజైన్ చేయకపోవడంవల్ల దాదాపు వంద కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు కాగ్ రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. Thirdly, the Minister said, 'No, Sir.', but it is a fact that coal worth of రూ.35.11కోట్లు విలువ గల బొగ్గును అవసరం లేకపోయినా కొనుగోలు చేసి అక్కడ పెట్టడం జరిగింది. వందల కోట్ల రూపాయల విలువ చేసే స్పేర్ పార్ట్స్‌ను ఏ మాత్రం ప్లానింగ్ లేకుండా అక్కడున్న స్టోర్సులో డంప్ చేయడం జరిగింది. అవసరం లేకపోయినా, రెండు సంవత్సరాలకు సరిపడ స్పేర్ పార్టులన్నింటిని కొనుగోలు చేసి అక్కడ నిల్వబెట్టడం జరిగింది. As per the norms and regulations of the Public Sector Undertakings, the Purchase Department of any Public Sector Undertaking should not raise such a huge amount on spares. దీనికి మంత్రి గారు నో అని చెబుతున్నారు. నాల్గవ ప్రశ్న, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లోని లోపాలను సరిదిద్దడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని అడిగిన దానికి 'Does not arise' అన్నారు. ఏమి చర్యలు తీసుకోకపోతే.. what for, we are running the Public Sector Units? అక్కడ ఉన్న మూడు వేల మంది ఉద్యోగులలో దాదాపు తొమ్మిది వందల మంది వరకు

ఇంజనీర్లు ఉన్నారు. ఇంకా ఇతర సిబ్బంది ఉన్నారు. వీళ్లందరిని ఉపయోగించుకోవడం లేదు. ప్రాముఖ్యత గల కొత్తగూడెం పవర్ జనరేషన్ యూనిట్‌లో ఇన్ని లోపాలుంటే.. కాగ్ ప్రశ్నించిన తరువాత వీటన్నింటికి సమాధానాలు చెప్పకుండా ఉండగలమా అనేది మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. CAG, which is also a Central Government Unit.

ఉ. 10.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : కాగ్ రిపోర్టు విషయమై-ఈ మధ్య కాలంలో వచ్చిన కొన్ని వార్తా కథనాల వల్ల గౌరవ సభ్యులు ఆందోళన చెంది ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయడానికి, వాస్తవాలను తెలుసుకోవడానికి వేసిన ప్రశ్న ఇది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. నేను వారిని అభినందిస్తున్నాను. కానీ, the first question "Whether it is a fact that loss of over 100 crores of rupees is being sustained as thousands of million units of power is being misutilised due to deficiencies in the maintenance of Kothagudem Thermal Power Station?" మొదటి ప్రశ్నలకు వందల కోట్ల రూపాయల నష్టం లేదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దానికి కారణం కొత్తగూడెంలో మొట్టమొదటి యూనిట్ 43 సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది. తరువాత తొమ్మిది యూనిట్లు కాలక్రమేణా దాదాపు 36 సంవత్సరాల క్రితం పెట్టడం జరిగింది. ఒక రకంగా ఇది చాలా పాత మెషనరీ. 1998, 2004 లో refurbishment programme 5,6 సంవత్సరాలలో చేశాము. అయితే, ఈ యూనిట్ల యొక్క కాలపరిమితి సాధారణంగా 20 సంవత్సరాలుగా ఉన్నమాట వాస్తవం. అయినప్పటికీ ఇవన్నీ 30,40సంవత్సరాల నుండి పనిచేస్తున్నాయి. ఇందులో ఆరు సంవత్సరాలు refurbishing చేయడం వల్ల సంవత్సరానికి 3,575 మిలియన్ యూనిట్లు వచ్చే చోట 2005-06 వరకు దాదాపు 4785 మిలియన్ యూనిట్లు తీసుకురావడం జరిగింది. అంటే పాత ఎక్విప్‌మెంట్‌తో అదనంగా 33 శాతం పెంచగలిగి 2005-06 వరకూ మామూలు స్థాయికి తీసుకురావడం జరిగింది. ప్రశ్న ఇప్పుడు వచ్చింది కాబట్టి ఇందులో నష్టం వచ్చిన మాట వాస్తవం కాదని చెబుతున్నాను.

Second question "Whether it is a fact that the power generation could not be achieved to its full capacity due to deficiencies in the maintenance of the said Station?" సభ్యులడిగిన రెండవ ప్రశ్నకు కూడా లేదని చెప్పడం జరిగింది. పవర్ జనరేషన్ పూర్తిస్థాయిలో ఉందనడానికి 2005-06 నుండి 2009-10 వరకూ జనరేట్ చేసిన మొత్తం యూనిట్లు, ఆగ్జిలరీ కన్సెప్షన్ మా వద్ద వివరాలు కూడా ఉన్నాయి. ఈ వివరాలు ఈ ప్లాంట్‌లో నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి తొమ్మిదిన్నర శాతం లోపల ఉందన్న వాస్తవాన్ని కూడా సభ్యులకు తెలియచేస్తున్నాను. అందువల్ల పూర్తి స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్న విషయాన్ని గమనించాలి. ఇది కాకుండా, లోడ్ ఫాక్టర్ల విషయమై కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో దాదాపు 46 సంవత్సరాల క్రితం 1967 లో మొదటి యూనిట్‌ను ప్రారంభించినప్పుడు 14.55 శాతం ఉండేది. 2009-10 నాటికి అన్ని యూనిట్లకు కలిపి 78 శాతం plant load factor అఛీవ్ చెయ్యడం జరిగింది. జెన్‌కోకి ఓవరాల్‌గా రాష్ట్రంలో 86 శాతం ఉంటే, జాతీయ సగటు 77 శాతం మాత్రమే. జాతీయ సగటు లోడ్ ఫాక్టర్ కంటే జెన్‌కో మొత్తం కలిపి చూస్తే రాష్ట్రంలో 86 శాతం ఉంది. ఇది దేశంలో రెండవ లోడ్ ఫాక్టర్. మొదటి లోడ్ ఫ్యాక్టర్ ఎన్‌టిపిసి. ఇది ఒక రిమార్కబుల్ అఛీవ్‌మెంట్‌గా తెలియచేస్తున్నాను. అదే విధంగా, స్పెసిఫిక్ కోల్ కన్జమ్షన్ కొత్తగూడెం లో 0.82 ఉంది. ఇందులో జెన్‌కోకు సంబంధించి 0.74 ఉంది. నేషనల్ యావరేజ్ 0.77 ఉంది. ఇది పాత యూనిట్ కాబట్టి, కోల్ కన్జమ్షన్ ఎక్కువ ఉన్నమాట వాస్తవమే. అయిప్పటికీ పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి జరుగుతోంది. స్పెసిఫిక్‌గా ఆయిల్ కన్జమ్షన్‌లో 0.91 Ml per KW ఉంటే జెన్‌కో రాష్ట్ర స్థాయిలో మొత్తం మీద 0.65 ఉంటే జాతీయ సగటు యావరేజ్ 2 శాతం ఉంది. ఈ

సందర్భంగా కొత్తగూడెం 0.91 ఉన్న విషయాన్ని సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. ఈ విధంగా ఏరకంగా చూసుకున్నా సగటు కంటే మెరుగ్గా ఇవి పనిచేస్తున్నాయనే విషయాన్ని మరోసారి చెబుతున్నాను.

Question No.3 - "Whether it is a fact that the coal worth of Rs. 35.11 crores had to be excessively used as the boilers have not been modernized?" మూడవ ప్రశ్నకు కూడా వాస్తవం కాదని నేను మనవి చేశాను. నేను specific coal consumption కూడా ఇచ్చాను. Rated capacity కి, Specific coal consumption, coal grading, coal payment వీటన్నింటికి ఒకదానికి ఒకటి అనుసంధానం చేయబడి ఉన్నాయి కాబట్టి వీటి పని విధానంలో ఏ మాత్రం తేడాలేదు. అదే విధంగా R& M works విషయంలో కొత్తగూడెంలో చెయ్యడానికి ఎయిర్ హీటర్లు , స్పెసిఫిక్ కోల్ కన్జమ్షన్ 1994-95 నుండి 1999- 2000 సంవత్సరం వరకూ పాత యూనిట్లకు మరమ్మత్తులు చెయ్యకపోవడం వల్ల 0.99 ఉన్నది 0.81 కి రావడం జరిగింది. వచ్చే రోజులలో మిగతావాటికి మరమ్మత్తులు చేయడానికి రూ. 444.37 కోట్ల రూపాయల తోటి ఏ స్టేషన్లలో 4 x 60 మె. వా. 117 కోట్లు, బి క్యాటగిరీలో 2x 120 మె. వా. 58.15 కోట్లు సి క్యాటగిరీలో 2x120 మె. వా. 268.95 కోట్లు ప్రతిపాదించబడింది. మొదటి రెండింటికి ఫైనాన్షియల్ టైఅప్ అయింది. మూడవది Tie-up is being finalized. ఓవరాల్ షెడ్యూల్ చూసినట్లయితే – కావాలంటే సభ్యులకు వివరంగా అందించడం జరుగుతుంది. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఓవరాల్ కార్యక్రమం ఉన్నది. సిఏజీ విషయాన్ని ప్రస్తావించారు. సిఏజి లేవనెత్తిన అంశాలకు జెన్‌కోవారు రిప్లై ఇచ్చారు. ఆ రిప్లై సిఏజీ పరిశీలనలో ఉంది. రిప్లై ఇవ్వడమే కాకుండా ఇంతకుముందు లేవనెత్తిన అంశాలు వాస్తవం కాదని load factors, specific coal consumption అభ్యంతరాలను విరమించుకోవాలని కూడా సిఏజి వాళ్లకు వ్రాయడం జరిగింది. That is under consideration and it will be discussed any day. ఇది కాకుండా, జూన్ నాలుగవ తేదీన టవర్‌లు ఫెయిలయ్యి బలమైన గాలుల వల్ల 7 టవర్ లైన్లు పడిపోవడం జరిగింది. దీనివల్ల దాదాపు 14 రోజులపాటు విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగింది. దీనివల్ల నష్టం జరగకుండా 250 మె. వా. జనరేటరును వెంటనే ఓవరాల్ చెయ్యడానికి జెన్‌కో అధికారులు నిర్ణయించి ఆ సమయంలో ఓవరాల్ చేసేటువంటి పరిస్థితులు కల్పించి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. ఇకపోతే దాదాపు 650 మె. వా. సరఫరా చేసే స్తోమత ఉన్న టవర్‌లైన్లు ప్రత్యామ్నాయ ట్రాన్సిమిషన్‌ల ద్వారా చేయడం జరిగింది. అందుకని ఎక్కడా నష్టం జరగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, మంత్రిగారు చాలా rosy picture present చేశారు. KTPS గతంలో జనరేషన్‌లో ఆల్ ఇండియా లెవల్‌లో ఒకటవ స్థానంలో ఉంది. ఈ రోజు 18 వ స్థానానికి పడిపోయిందా లేదా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను. మరో విషయమేమంటే 250 MW ప్రొడ్యూస్ చేసే కెటిపిఎస్ 5th స్టేజిని క్లోజ్ చేసి గత సంవత్సరం రోజుకు 7500 మిలియన్ టన్నుల బొగ్గును విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్‌కు మూడు నెలల పాటు నిరవధికంగా సప్లై చేశారా లేదా? దీని వల్ల సామర్థ్యంలో లోటుపాటు జరిగిందా లేదా చెప్పాలి. ఇలా చెయ్యడం వల్ల ప్రతి రోజు 6.2 million tones of power అక్కడ ప్రొడక్షన్ ఆగిపోయింది. అందువల్ల ఎంప్లాయిమెంట్ ఎఫెక్ట్ అయింది. అవునా కాదా చెప్పవలసిందిగా కోరుతున్నాను. కెటిపిఎస్‌లోని 6th stage ను 33 నెలల లోపల పూర్తి చేస్తామని చెప్పారు. కానీ, అది పూర్తవడానికి మరో సంవత్సరం పడుతుంది. అంటే ఈ ఆలస్యం వలన దాదాపు నాలుగువందల కోట్ల రూపాయల నష్టం జరుగుతుంది. అంతేకాక, 12 million

units per day production కూడా ఒక సంవత్సర కాలం పాటు వాయిదా పడుతుందా లేదా అనే విషయాలను మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ గురించి మంచి వివరణ ఇచ్చారు. I also agree the saying 'OLD IS GOLD', 40 సంవత్సరాలు అయినా ఈ పవర్ ప్లాంటు బాగా పనిచేస్తోంది. వెంగళరావుగారి కాలంలో ప్రారంభించబడి, వివిధ దశలు దాటి ఇప్పుడు 1250 మెగావాట్లకి ఎక్స్‌టెన్షన్ కూడా ఇంకో 260 మెగావాట్లు పెట్టారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రశ్నలు వచ్చినప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పడానికి వీలుగా, 30, 40 ఏళ్లు అయినా ఇప్పటివరకూ ఈ ప్లాంట్సు బాగానే పనిచేస్తున్నాయని ఒక పిక్చర్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. మొన్న పెద్ద వరదలు వచ్చాయి. శ్రీశైలంలో సుమారు 36 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా ఆగింది. Because of our old generation – అప్పట్లో సంజీవరెడ్డి గారు కానీ, నెహ్రూ గారి హయాంలో కాని అవినీతి తక్కువై, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్‌లను చాలా పకడ్బందీగా కట్టడం జరిగింది. వాళ్లకి క్రెడిట్ ఇవ్వవలసిందే. ఇది ఇప్పటికీ బాగుంది. వీటిని మరింత బాగు చేయడం కోసం 40 సంవత్సరాలు పనిచేసింది, ఇప్పటికి కూడా పనిచేస్తుందనే తృప్తి మనకు వద్దు, దీనిని మోడరైజేషన్ చేస్తే, మరింత బాగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. బాయిలర్స్‌ని ఇంకా అధునాతనం చేయడం ద్వారా, నాణ్యమైన బొగ్గును వేయడం ద్వారా మరింత బాగా అవి పనిచేయడానికి అవకాశం ఉంటుందని చెపుతున్నాము. ప్రభుత్వానికి వీలయితే చెప్పండి, లేకపోతే లేదు. క్రొత్త యంత్రాలను మోడరనైజేషన్ చేసి, ఎప్పుడు ప్రవేశపెడతారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్) : అధ్యక్షా, యంత్రాల సామర్ధ్యం పెరగడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) : అధ్యక్షా, నార్ల తాతారావు విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించి తరచుగా అంతరాయాలు జరుగుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : కొత్త గూడెంనకు సంబంధించిన ప్రశ్న.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న కూడా దానికి సంబంధించిన అంశంగా మంత్రిగారిని స్వీకరించమని మీ ద్వారా కోరుతున్నాను. విజయవాడలో తరచుగా అంతరాయాలు జరుగుతున్నాయి, దానివలన ఎక్కువ నష్టం జరుగుతోంది. అక్కడ జరుగుతున్న దానికి సాంకేతిక నైపుణ్యం లోపం ఏమైనా ఉందా? లేకపోతే మెరుగైన బొగ్గును సరఫరా చేయడంలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకోవడంలో లోపాలున్నాయేమో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అనుబంధ ప్రశ్నలకు మొదటగా దిలీప్ కుమార్ గారు 1 నుంచి 18వ ర్యాంకింగ్‌కి వచ్చిందా అని అడిగినదానికి సంబంధించి ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. కానీ, ఇది established performance criteria లోపల పనిచేస్తున్నది. జాతీయ సగటు యావరేజ్ కంటే

ఎక్కువ లేదని ప్రస్తావిస్తున్నాను. ర్యాంకింగ్ వివరాలను తరువాత తెలియజేస్తాను. తరువాత బొగ్గును రాయలసీమ ప్రాంతానికి డైవర్ట్ చేశారని అన్నారు, కానీ, ఇది వాస్తవం కాదు.

(అంతరాయం)

అయితే, నాకు సమాచారం ప్రభుత్వం ఇచ్చినా, అధికారులు ఇచ్చినా ఎక్కడా తేడా ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే మేము మాట్లాడతాము. మీరు అడిగిన తరువాత మేము తప్పుడు సమాచారం ఇవ్వవలసిన అవసరం ఉండకూడదు. మనకు ఇచ్చిన సమాచారం మేరకు డైవర్షన్ కాలేదు. కానీ, ఒకటి దాదాపు 2.5 Million Tones of Economic stock is there at present.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : (మైకు లేదు) మేము అడిగింది వేరు. కెటిపిఎస్‌ని రెండు నెలలు మూత పెట్టారు.

SRI PONNALA LAKSHMAIAH: It is not diversion. As per my information, ప్రొవిజన్‌కి, కోల్ లేకపోవడానికి కారణం లేదు. ఈ ప్రొవిజన్స్ అన్నీ overall periods కోసమే చేసినవి. కోల్ డైవర్ట్ చేసి, క్లోజ్ చేసిన విషయం వాస్తవం కాదు. ఇది 5th Stage, 33 Months, One year అని అంటున్నారు, ఇది నవంబర్‌లోగా synchronize చెయ్యడానికి అధికారులు కృషి చేస్తున్నారు. శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు అన్నట్లుగా 40 సంవత్సరముల నుంచి ఉన్న ప్రాజెక్టులను ఇంకా మెరుగు పరచాలనే ఉద్దేశ్యాన్ని సూచించారు. ఇది 20 సంవత్సరముల వరకే పరిమితమైన ఎక్విప్‌మెంట్ అయినప్పటికీ కూడా, దాదాపు 40 సంవత్సరములపాటు పనిచేస్తున్నాయన్న నేపథ్యంలో వీటిని మరింత మెరుగు చేస్తే బాగుంటుందని సూచించారు. ఇది చాలా హర్షణీయమైన సూచన. నేను మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పేటప్పుడే new R & M is already sanctioned for these Units. కేటగిరి ఎ – లో రూ.117 కోట్లు, కేటగిరి బి లో – రూ.58 కోట్లు, ఈ రెండింటికి కూడా Power Finance Corporation తో టై అప్ అయ్యిందని, సి– కేటగిరిలో రూ.268.95 టై అప్ కోసం జెన్‌కో వారు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో సమాలోచనలు చేస్తున్నట్లు, త్వరలోనే అవి పూర్తవుతాయని సమాచారం ఇస్తున్నారు కాబట్టి, ఇప్పుడు ఉన్న ఉత్పత్తి మరింత మెరుగు కావడానికి ఈ రూ.444 కోట్ల ప్రణాళిక వెయ్యడం, ఫైనాన్షియల్ టై అప్ పూర్తి చేసుకోవడం, మిగతాది త్వరలోనే పూర్తి చెయ్యాలన్న సంకల్పంతో ఉన్నామన్న వాస్తవాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవ మిత్రులు విల్సన్ గారు విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ గురించి అడిగారు. ఈ ప్రశ్న వేరుగా ఉంది కావున, దీనికి వ్రాత పూర్వకమైన సమాధానాన్ని తరువాత పంపిస్తాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, నేను అడిగిన బేసిక్ ప్రశ్నకు సమాధానమే రాలేదు.

MR. CHAIRMAN : I have gone to the next question. I cannot allow more than 25 minutes for one question.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, నేను రిక్వెస్ట్ చేస్తున్నాను సార్ మీరు మధ్యలో కూడా చెప్పారు కదా ... ఇది టెక్నికల్‌కి సంబంధించింది...

MR. CHAIRMAN : I have considered and gone to the next question .... I am not allowing. (addressing Sri Ponnala Lakshmaiah) Please send the details to the Member.

**శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకపు 500 వ వార్షికోత్సవాలు**

ప్రశ్న నెం. 22 (4337)

సర్వశ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు), ఐలాపురం వెంకయ్య (కృష్ణా), డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు)

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక పంచశతాబ్ది మహోత్సవాలను జరపడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;
ఆ) అయితే, ఏయే ప్రాంతాలలో ఈ ఉత్సవాలను జరుపుతారు?

సమాచార, పౌర సంబంధాల మరియు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి)

అ) అవునండీ. రాష్ట్రంలోని 10 జిల్లాలలో ఈ ఉత్సవాలను జరుపుతున్నాము.
ఆ) ఈ క్రింది ప్రదేశాలలో ఈ ఉత్సవాలను జరపాలని నిర్ణయించడమయింది.

1. హైదరాబాదు.
2. ఉదయగిరి (పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా)
3. చంద్రగిరి (చిత్తూరు జిల్లా)
4. కొండవీడు (గుంటూరు జిల్లా)
5. శ్రీకాకుళం (కృష్ణా జిల్లా)
6. ఖమ్మం
7. పోట్నూర్ (విశాఖపట్నం)
8. పెనుగొండ (అనంతపురం జిల్లా)
9. కడప
10. కర్నూలు

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, శ్రీకృష్ణదేవరాయులు పట్టాభిషిక్తుడైన 500 సంవత్సరాల ఉత్సవాలు రాష్ట్రపతిచేత ప్రారంభించారు, అలాగే వివిధ ప్రాంతాలలో జరుపుతున్నారని గౌరవ మంత్రివర్యులు అన్నారు, చాలా సంతోషం. కానీ ఈ ఉత్సవాలు గుర్తుండే విధంగా భవిష్యత్తులో కొన్ని నిర్మాణాలు ముఖ్యంగా తెలుగు భాష, చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఏమైనా మ్యూజియం ఏర్పాటు చేసే అవకాశం ఉందా ఇది మొదటి పాయింట్. రెండవది – కృష్ణదేవరాయలు పర్యటించిన ప్రాంతాలలో దాదాపు అనేక వ్యవసాయ చెరువులను త్రవ్వించారు. ఇప్పుడవన్నీ క్షీణ దశలో ఉన్నాయి. వాటిని ఎన్.ఆర్.ఐ.జి.ఎస్. నిధులతో అవి ఆ శాఖ క్రిందకు రాకపోయినా, శాఖల సమన్వయంతో వాటిని పునరుద్ధరించడానికి అవకాశం ఉందా అని మీ ద్వారా అడుగుతున్నాను. మూడవది – రాష్ట్రపతి అంతటి మహా వ్యక్తిని పిలిచి ఆ ఉత్సవాలను ప్రారంభించారు,

సంతోషం. కానీ ఆ ఉత్సవాలలో సభ్యులు ఎవరికీ కూడా, మిగిలిన వారికి వచ్చాయేమో తెలియదు కానీ, ఆహ్వానాలు ఏమీ రాలేదు. కాబట్టి ఇక ముందు జరగబోయే ఉత్సవాలకు అయినా సమన్వయంతో అందరినీ పిలిచి జరపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, పంచ శతాబ్ది ఉత్సవాలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. నేను శాసనమండలి సభ్యుడిని, హైదరాబాద్‌లో ప్రోటోకాల్ కలిగిన వ్యక్తిగా, నాకు ఇన్విటేషన్ రాకపోయినా, మామూలువాళ్లందరికీ వస్తుంది, ప్రభుత్వం రాష్ట్రపతితో ఉత్సవాలు ప్రారంభిస్తున్న సందర్భంగా మన ముఖ్యమంత్రిగారు మంచిప్రేమతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు కాబట్టి నేను కూడా పోవాలనే తలంపుతో వెళ్లాను. అక్కడకు వెళ్లినందుకు అవమానం జరిగింది. అయినా ఛేదించుకుని వెళ్లాము. అంత ఘనంగా నిర్వహించే ఉత్సవాలు మరి ఇక్కడ నిర్వహిస్తున్నపుడు బాగా ప్రచారం జరగాల్సి ఉంది. జరగలేదు. తెలంగాణా ప్రాంతంలో శ్రీకృష్ణ దేవరాయల వారు వ్యవసాయానికి సంబంధించి, ఇక్కడ మెట్టప్రాంతం కాబట్టి చెరువులు ఎక్కువగా త్రవ్వించిన పరిస్థితి ఉంది . ఇపుడే పొన్నాల లక్ష్మయ్యగారు సభనుండి వెళ్లారు గానీ వారి నియోజకవర్గంలో మొత్తం చెరువులు తెగిపోయిన పరిస్థితి ఉంది . ఇన్ని సంవత్సరాల తరువాత కూడా రిపేరుచేసిన ఉదంతం లేదు . శ్రీ కృష్ణదేవ రాయల వారు చేసిన సంక్షేమ కార్యక్రమాలు పునరుద్ధరించేవిధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నాను . కనీసం ఇతర ప్రాంతాలలో ముగింపు ఉత్సవాలు పెనుగొండలో నిర్వహిస్తామని అంటున్నారు . ఆ ఉత్సవాలకు కనీసం ఆహ్వానం పంపితే, ఆయన మంచి కార్యక్రమాలు చేసిన మహానుభావుడు కాబట్టి మాకు అభిమానం ఉంది . కనీసం ఈ ఉత్సవాలు చేస్తున్న సందర్భంలో చరిత్ర తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది . మీద్వారా మంత్రిగారిని అడిగేది, ఇటువంటి ఉత్సవాలు నిర్వహించేప్పుడు శాసనమండలి సభ్యులను పిలిచే ఆనవాయితీ ఉందా లేదా ?

SRI S. INDRASAIN REDDY (ASSEMBLY): Chairman, Sir, I can remember that previously also, the Information Department has conducted series of programmes. On the earlier occasion, I brought to the notice of the Hon'ble Minster regarding extension of invitations and observance of protocol courtesies to the Public Representatives and immediately she had given directions to the appropriate authorities working under her control. But, to my utter surprise, the officials are failed to implement the directions issued by the Minister and thereby violating the protocol. I don't know who are sitting here. More over, if we observe the backside brochure, it is mentioned as "Sri Krishna Davarayalu" which is not correct. Even the Electronic Media i.e. TV-9 Channel has focused it. One more thing, I would like to bring to the notice of the Minister that during the said government programmes, the front side seats are being occupied by the officials and the Public Representatives – MPs, MLCs and MLAs are forced to sit in the back side seats which action is violation of protocol. Further, even though, we are not being invited to the programmes being conducted by the Departments in the Government, at least the Minister should safeguard our interests and protect our rights, privileges and protocol courtesies. Therefore, I request through the Chair, the Minister to take immediate disciplinary action against the erring officials.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, ఉత్సవాలు నిర్వహించడం మంచిదే, ఉత్సవాలు జరిపితే ఒకరోజు చూస్తారు, మర్చిపోతారు, వారు చేసిన సేవలు, కృషి గురించి చిన్న బుక్‌లెట్ వేసి, శాశ్వతంగా పిల్లలందరికీ వాళ్ల ఇండ్ల దగ్గర ఉండేట్లు చేస్తారా ?

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ): అధ్యక్షా, శ్రీకృష్ణ దేవరాయల వారియొక్క సివిల్ వర్క్స్‌పైన వరంగల్ , ఆర్ఇసి కాలేజ్‌లో, ఎవరి సహాయం లేకుండా సోమయాజులు అనేవారు గత పది సంవత్సరాల నుండి రీసెర్చ్ చేస్తున్నారు. ఈ సందర్భంలో ఇంజనీరింగ్ మీద సెమినార్ పెట్టాలనే ఆలోచన మీకు ఉందా అని అడగదలిచాను .

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ): అధ్యక్షా, రవీంద్రభారతిలోని ఫంక్షన్‌కు నేను, సుధాకర రెడ్డిగారు ఇంకా చాలామందిమి వెళ్లాము, గవర్నమెంట్ చేస్తున్న మంచి ఫంక్షన్ కాబట్టి పేపర్లో అందరికీ ఆహ్వానం అన్నందున మాకు ఇన్విటేషన్ లేకపోయినా వెళ్లాము . గీతారెడ్డిగారు చాలా జాగ్రత్తగానే ఇటువంటి ఫంక్షన్స్ చేస్తారు, చాలా కష్టపడ్డారు, శ్రమ తీసుకుని చేశారు, ఏరాట్లకు వెళ్లినపుడు దెబ్బలు కూడా వారికి తగిలాయి, అయినా ఉండిచేశారు . రాష్ట్రపతిగారిని ఆహ్వానించడానికి కూడా తిరిగి పని చేశారు . ఎంఎల్ఏలు, ఎంఎస్‌సిలు అందరిని స్టేజ్‌పైకి ఇన్‌వాల్వ్ చేస్తే బాగుండేది . రవీంద్రభారతిలో ముఖ్యమంత్రిగారి ఫంక్షనయినా కూడా మైక్‌లు పనిచేయవు . రవీంద్రభారతికి మేమంతా వెళ్లినపుడు, మొదటి నాలుగులైన్లు ఖాళీగా ఉంచారు . రాష్ట్రపతి గారి వెనుక ఎవరెవరో వచ్చి కూర్చుంటున్నారు . ఇందులో అధికారుల తప్పు ఉంది . ఆ విధంగా జరిగిన దానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటారా ? మాకు అవమానం జరిగితే ఫరవాలేదు కానీ మంచి ఫంక్షన్ . చరిత్ర కలిగిన మంచి ఫంక్షన్ 500 సంవత్సరాల క్రితం సుపరిపాలన చేసిన గొప్పవ్యక్తికి చెందిన ఫంక్షన్, కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా శ్రీకృష్ణదేవరాయల వారికి మంచి గుర్తింపు ఉంది . అటువంటి ఫంక్షన్‌లో ఇటువంటివి జరగడం చాలా బాధగా ఉంది . రాష్ట్రపతి గారితో ఈ ఫంక్షన్ ప్రారంభింపజేసి వారు అందరినీ అభినందించే విషయంలో .................

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారిగారూ, I have allowed you bypassing your members sitting behind you. Enough is enough.

శ్రీ బి. చంగల్‌రాయుడు (అసెంబ్లీ): అధ్యక్షా, తిరుపతి ఎయిర్‌పోర్టును ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా చేయబోతున్నారు . దానికి శ్రీకృష్ణదేవరాయల వారి పేరు పెడితే సబబుగా ఉంటుంది .

డా. జె. గీతా రెడ్డి : సర్, ఇంతమంది సభ్యులు , అన్నిపార్టీలకు చెందినవారు ఈ చర్చలో పాల్గొన్నారంటే, ఈ కార్యక్రమం ప్రాధాన్యత, ప్రాముఖ్యత తెలుస్తోంది . 500 సంవత్సరాల తరువాత ఒకసారి వచ్చిన అవకాశం, పెద్దలు, ముఖ్యమంత్రి రోశయ్యగారికి ఈ గౌరవం దక్కుతుంది, వారి అధ్యక్షతన ఇంత పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేసుకునే అవకాశం కలిగింది . రాష్ట్రప్రజలు, ప్రజా ప్రతినిధులను గౌరవించాల్సిన అవసరం ఉంది . పెద్ద పెద్ద కార్యక్రమాలు జరుగుతున్నపుడు చిన్న చిన్న తప్పులు జరుగుతాయి . వివరంగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇటువంటి చిన్న పొరబాట్లు జరిగిన విషయం మా దృష్టికి తెచ్చినా మేము బాధపడడంలేదు . చక్రవర్తి, అష్ట దిగ్గజాలను తన ఆస్థానంలో నియమించుకున్నారు, స్వయంగా ఆముక్తమాల్యద రాసినవ్యక్తి . అటువంటి మహనీయుడి జ్ఞాపకంగా

చేశాము . ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో హైలెవెల్ కమిటీ దీనికొర్కై వేశాము . పెనుగొండ ఉత్సవాలకు సంబంధించి అనంతపూర్ జిల్లా నుండి రఘువీరా రెడ్డిగారు, ఆనం రామనారాయణ రెడ్డిగారు, నేను, సంబంధిత అధికారులతో హై లెవెల్ కమిటీ వేయడమే కాకుండా ప్రతి జిల్లాలో, జిల్లా కలక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా ఆదేశాలు ఇచ్చి సంబంధిత జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలతో కమిటీలు వేసి అక్కడివారితో తోచిన రీతిలో ఉత్సవాలు చేయాలని ఆదేశించడం జరిగింది. దీనితోపాటు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం కూడా భాగస్వామ్యం వహించి మేముకూడా ఉంటామని ముందుకు రావడం జరిగింది. ఎప్పుడూ లేనివిధంగా ఈ కార్యక్రమాలు చేసుకున్నాము. మన రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌గారిని పోయిన నెల 25వ తేదీన వెళ్లి ఆహ్వానించడం జరిగింది. మన కార్యక్రమం 5వ తేది ప్రారంభమయితే 25వ తెదీన వారిని ఆహ్వానించేందుకు వెళ్లినపుడు చాలామంది పెద్దలు ఏమన్నారంటే, రాష్ట్రపతి గారిని ఆహ్వానించేందుకు కనీసం రెండు నెలలు ముందుగా వెళ్లాలి, కేవలం పదిరోజుల ముందు వెళితే వారు ఎలా వస్తారని అడిగితే , నేను మంచి మనసుతో వెళుతున్నాను, ఇంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రిగారి దూతగా వెళుతున్నాను అని చెప్పడం జరిగింది. 25వ తేదీ ఆహ్వానించితే, 26వ తేదీనాడు కన్ఫర్మేషన్ పంపారు.

ఉ.10.40

అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వంపై, ఈ రాష్ట్రంపై ఆమెకు వున్న అభిమానం అటువంటిది. ఇది ఒక పెద్ద ఈవెంట్. చరిత్రలో మనం ఒక భాగమయ్యాము. ఇక్కడున్న మనమే కాకుండా ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా చరిత్రలో భాగమైపోయారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు మిగతా విషయాలు కాకుండా జరిగిన లోపాలను గురించి చెప్పండి.

డా. జె.గీతారెడ్డి : లోపాలను గురించి కూడా చెబుతాను. అయితే మాకు కూడా చెప్పుకునే అవకాశం వుంది. ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వుంది, ఎంతో అంకిత భావంతో వుంది. అటువంటప్పుడు ....

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

నేను లోపాలను గురించి కూడా తప్పకుండా చెబుతాను. అది నా బాధ్యత. లోపాలను నివారించడం కాని లేక సవరించడం కాని మా బాధ్యత. 500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మనం నిర్వహించిన ఉత్సవాల గురించి, మా చిత్తశుద్ధి గురించి కూడా చెప్పాలి కదా. ప్రోగ్రామ్ ఎట్లా వుంది, దీని ఘనత ఎట్లా వుంది అనేది చెప్పుకునే అవకాశం నాకు కల్పించాలి సర్. మీరందరూ మాట్లాడారు, నేను విన్నాను. మరి నేను మాట్లాడేటపుడు మీరు కూడా వినాలి కదా. నాకు కూడా చెప్పుకునే అవకాశం ఇవ్వాలి కదా. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో 3 రోజుల పాటు ఈ కార్యక్రమాలను పెట్టుకోవడమే కాకుండా రాష్ట్రంలో మొత్తం 10 జిల్లాలలో ఈ ప్రోగ్రామ్‌ను పెట్టుకోవడం జరిగింది. ప్రతి జిల్లాకూ యూనియన్ మినిస్టర్స్‌ను ముఖ్య అతిథులుగా పిలవడం జరిగింది. రాష్ట్రంలో ఆయా జిల్లాల యంత్రాంగం అంతా కలసి కృషి చేసి ఈ కార్యక్రమం నడిపించారు.

ఇక ఇన్‌విటేషన్ల గురించి చెప్పారు. గుంటూరుకు అంబికా సోనీ గారు వస్తానని కన్‌ఫర్మ్ చేసారు. కడపకు సాయిప్రతాప్ గారు వస్తానని చెప్పారు. విశాఖపట్నానికి సుశీల్ కుమార్ షిండే గారు, పెనుకొండకు

యూనియన్ మినిస్టర్ కుమారి శైలజ గారు వస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఇక్కడ అన్ని కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఇక్కడ లక్ష్మణరావు గారితో మొదలు పెడితే ...

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

I have every right to talk about what we have done.

(తిరిగి అంతరాయం)

మీరు ఒక్క నిమిషం ఆగండి, కొంచం ఓపిగ్గా వినాలి.

( తిరిగి అంతరాయం )

మీరు ఒక్కొక్కరు మాట్లాడింది నేను ఇక్కడ వ్రాసుకున్నాను. నేను అందరికీ జవాబు చెబుతాను. మీరందరూ ఈ గౌరవంలో పాల్గొనలేదా ?

శ్రీ బి. మోహన్ రెడ్డి : మాకు ఇన్‌విటేషన్లు వస్తే పాల్గొంటాము.

డా. జె.గీతారెడ్డి : మీకు ఇన్‌విటేషన్లు ఎందుకు రాలేదు? నేను చెబుతాను. లక్ష్మణరావు గారు మాట్లాడుతూ ....

శ్రీ మహ్మద్ జానీ : మంత్రి గారూ, మీరు ఇన్‌విటేషన్లు పంపించారా? విజయనగర సామ్రాజ్య వైభవం, శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం మొదలైన వాటికి సంబంధించి, 500 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో మనం జరుపుకున్న ఉత్సవంలో పాల్గొనాలంటే, ఆ గౌరవంలో మనం భాగస్వాములం కావాలంటే మాకు ఇన్‌విటేషన్ ఇస్తే పాల్గొంటాము. హైదరాబాదుకు, శ్రీకృష్ణదేవరాయలకు సంబంధం లేనిది ఇక్కడ ప్రెసిడెంట్‌ను పిలిపించి పెద్ద ఉత్సవం చేసారు. హైదరాబాదుకు, విజయనగర రాజులకు జరిగిన యుద్ధం గురించి కూడా చెప్పండి.

( తీవ్ర అంతరాయం )

డా. జె.గీతారెడ్డి : ఏమిటండీ ఇది ? ఒక మహిళా మంత్రికి మీరు గౌరవం ఇవ్వాలి. మాట్లాడే విధానం ఇదేనా ?

శ్రీ మహ్మద్ జానీ : మన చైర్మన్ గారు వెళ్లారు. ఆయనకు ఇన్‌విటేషన్ వుందో లేదో తెలియదు. ఒక్కరే ముందు వరుస కూర్చున్నారు అక్కడ. నేను బాధపడ్డాను. నేను ఆఫీసులో కూర్చున్నాను. వెళ్లాలంటే ఒక్క నిమిషంలో వెళ్లవచ్చు. టి.వి.లో ఫంక్షన్‌ను చూసి, సిగ్గుపడి పోకూడదని నేను నిర్ణయం తీసుకున్నాను.

DR. J. GEETA REDDY: Thank you very much for your complement.

( అంతరాయం )

శ్రీ మహ్మద్ జానీ : మీరు థాంక్స్ చెప్పడం కాదు. కార్యక్రమం సక్రమంగా జరిగేలా చూడడం మీ బాధ్యత. మీరు చేసింది తప్పు.

( తిరిగి అంతరాయం )

డా. జె. గీతారెడ్డి : లక్ష్మణరావు గారు అడిగారు, ఏమైనా పర్మనెంట్ అసెట్స్ క్రియేట్ చేస్తున్నారా అని. ఆల్‌రెడీ దాని మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా చెప్పాను. ఇక రెండో విషయం, ముగింపు సభ పెనుకొండలో జరిగింది. దానికి శ్రీ కృష్ణదేవరాయల రెండవ రాజధానిగా పేరుంది కాబట్టి అక్కడ శ్రీకృష్ణదేవరాయల పేరు మీద ఒక నేషనల్ మ్యూజియంను క్రియేట్ చేసి, దానికి సంబంధించిన

అప్పటి పురాతన వస్తువులను పెట్టేందుకు ఆర్కియాలజికల్ డిపార్ట్‌మెంట్ వారు రూ.3.5 కోట్ల అంచనా వ్యయంతో ఒక ప్రపోజల్‌ను తయారు చేసారు. డిపిఆర్ కూడా తయారవుతోంది. 13వ ఆర్థిక సంఘం నుంచి రూ.3.5 కోట్ల మొత్తం వచ్చే అవకాశం వుంది కాబట్టి పర్మనెంట్ అసెట్స్ గురించి డిటెయిల్స్ తీసుకున్నాము.

ఇక ట్యాంకుల గురించి చెప్పారు, అది మా శాఖకు సంబంధించింది కాకపోయినా, కలెక్టర్లతో ఆ ట్యాంకులను ఐడెంటిఫై చేయమని చెప్పడం జరిగింది

ఇన్‌విటేషన్ల గురించి చాలా మంది చెబుతున్నారు. నేను మాటమాటికీ మా శాఖ సిబ్బందితో మాట్లాడడం, అధికారులతో మాట్లాడడం జరిగింది, వారందరూ కూడా రెపీటెడ్‌గా అందరికీ ఇన్‌విటేషన్లు చేరాయని చెప్పడం జరిగింది. అందుకనే నా ఆన్సర్‌లో అందరికీ ఇన్‌విటేషన్లు పంపించామని చెప్పడం జరిగింది.

( తీవ్ర అంతరాయం )

శ్రీ మహ్మద్ జానీ ః మాకు అందలేదు

(అంతరాయం)

డా. జె. గీతారెడ్డి ః మీరు చెప్పిన దానికి సాక్ష్యం ఏమయినా వుందా ? అందరివీ సంతకాలు వున్నాయి.

(తిరిగి అంతరాయం)

డా. కె. రోశయ్య ః అధ్యక్షా, మామూలుగా ఆహ్వాన పత్రికలు అందలేదనే మాట అందరూ చెబుతున్నారు. గీతారెడ్డి గారు తమ దగ్గరున్న సమాచారం ప్రకారం సవ్యంగా అందరికీ ఆహ్వాన పత్రికలు పంపామని చెప్పినా, ఒక సారి చెకప్ చేయాలి. నేను కూడా పిలిచి మాట్లాడుతాను. ఇటువంటి సంఘటన రిపీట్ కావడం నాకు ఇష్టం లేదు. కొన్ని సందర్భాలలో 1, 2 రోజుల ముందు పంపిస్తారు. అటువంటప్పుడు సక్రమంగా కబురు చేరడం కష్టం . అటువంటి సందర్భాలలో టెలిఫోన్ ద్వారా సమాచారం అందించాలి. ఆ మెంబర్లకు కాని, లేక వారి ఫ్యామిలీలలో వున్న సభ్యులకు కాని చెప్పాలి. ఇన్‌విటేషన్లు పంపిణీ సవ్యంగా జరగలేదని ఇంత మంది చెబుతూ వుంటే, అందాయని చెప్పడం కరెక్ట్ కాదు. దానిని సరిగా చూసుకోవలసిన అవసరం వుంది.

ఇన్‌విటేషన్లు సరిగానే వారి అడ్రస్‌కు పంపినపుడు వేరొకరు సంతకం చేసి తీసుకుని వుండవచ్చు. ఇన్‌విటేషన్లు అందలేదనే మాటను దృష్టిలో పెట్టుకుని నేను పర్సనల్‌గా చూస్తాను, ఇటువంటివి రిపీట్ కాకూడదని నేను ఆల్‌రెడీ చెప్పాను.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా భావించింది. మామూలుగా రాజులు అంటే ఒక రకమైన చులకన భావం వుంటుంది. వారు నిరంకుశంగా వుంటారు, రాజభోగాలు అనుభవించడానికే వుంటారు, ప్రజల ఈతి బాధలు పట్టించుకోరనే భావన వుంటుంది. అయితే ఇక్కడ తద్విరుద్ధంగా శ్రీకృష్ణదేవరాయలుకు ఒక మంచి మహారాజు, బాగా పరిపాలించాడని పేరు వుంది. దానిని దృష్టిలో వుంచుకుని, వారు పట్టాభిషిక్తులై 500 సంవత్సరాలైన సందర్భంగా ఫంక్షన్ పెట్టుకున్నాము.

వారు ఈ రాష్ట్రంలో చాలా ప్రదేశాలలో పర్యటించడం జరిగింది. వారు పర్యటించిన ప్రదేశాలలో సమావేశాలను నిర్వహించడం ద్వారా మనం వారిని గుర్తుకు తెచ్చుకునే అవకాశం వుంది. లక్ష్మణ రావు గారు

పర్మనెంట్ అసెట్స్ క్రియేషన్ గురించి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహాయం తీసుకుని తప్పకుండా ఆ కార్యక్రమం చేస్తాము.

నేను ఒకటే మనవి చేస్తున్నాను. శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన, ఆ చరిత్ర గురించి, వారి పరిపాలనా వైభవం, దాని విశిష్టత కంటే, ఈ ఉత్సవ నిర్వహణ సక్రమంగా జరగలేదనేదానికి ఎక్కువ ప్రాధాన్యత వచ్చేలా వుంది. అది చాలా బాధాకరం . అట్లా జరగకుండా చూసుకుందాము. నా రిక్వెస్ట్ ఏమిటంటే, మంత్రి గారు కాని, ముఖ్యమంత్రి గారు కాని పర్సనల్‌గా ఇన్‌విటేషన్ల విషయంలో బాధ్యత తీసుకోవడం చాలా కష్టం . దానికి మనకు ఒక పెద్ద యంత్రాంగం వుంది. ఆ యంత్రాంగం చేత సవ్యంగా పనిచేయించే బాధ్యత మంత్రులపై, ముఖ్యమంత్రి గారిపై వుంది. ఎక్కడో పొరపాటు జరిగింది. దానికి ఎగ్జామినేషన్ అక్కర లేదు, పోస్ట్‌మార్టమ్ అక్కరలేదు. భవిష్యత్తులో ఇటువంటివి రెపీట్ కాకుండా చూద్దాము. మీకందరికీ ఇన్‌విటేషన్లు అందకపోవడమనేది కేవలం పొరపాటుగా జరిగి వుండవచ్చు కాని వాంఛితంగా చేసింది మాత్రం కాదు.

ఉ. 10.50

మిస్టర్ ఛైర్మన్: సార్, ఇంకొకటి. కృష్ణదేవరాయలు ఆనాడు త్రవ్వించిన చెఱువులు ఉన్నాయి. కంభం చెఱువు అటువంటివి ఉన్నాయి. కాబట్టి వాటిని మరమ్మతులు చేయిస్తే బాగుంటుంది.

డా. కె. రోశయ్య: ఈ ఉత్సవాలు నిర్వహించడానికి సాంస్కృతిక వ్యవహారాల శాఖకు బాధ్యతను అప్పచెప్పడం జరిగింది. సదరు చెఱువులను పూడిక తీయించడం కాదు. ముఖ్యంగా వారి కాలంలో త్రవ్వించినవి అత్యంత ప్రయోజనకరంగా ఉండేవి ఇటీవల అవన్నీ పూడిపోయి ఉన్నాయి. వాటిని బాగు చేయించే కార్యక్రమం, రహదారుల నిర్మాణం నీటికి సంబంధించి వివిధ శాఖలు ఉన్నాయి. సందర్భోచితం కాకపోయినా ఛైర్మన్‌గారు వ్యక్తపరిచారు. కాబట్టి నేను మనవిచేస్తున్నాను.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చెఱువుల పూడిక తీయించడాన్ని కూడా ఈ సందర్భంగా మేము ఇన్‌క్లూడ్ చేసాము. పెద్ద ఎత్తున టార్గెట్ చేసి కృష్ణదేవరాయల కాలం నాటివే కాకుండా ఇతర సందర్భాల్లో త్రాగు నీటికి, సాగు నీటికి పనికి వచ్చే చెఱువులు బాగు చేయడానికి పెద్ద ఎత్తున కార్యక్రమం ప్రారంభమవుతుంది. దానిని అటెండ్ అవుదాము. మిగిలిన కార్యక్రమాలకు సంబంధించి అంటే కళలు, సంస్కృతులను పరిరక్షించడంలో పెద్ద ఎత్తున ప్రయత్నించిన మహనీయులు వీరు. రాయల పేరు చెప్పగానే భువన విజయం, అష్టదిగ్గజాల కవితా గోష్టులు కళ్ల ముందే కనబడతాయి. ఆ స్థాయిలో కాకపోయినా, ఆ పద్ధతిలో విస్తృత పరచేవిధంగా ప్రజలకు చేరువ కావడానికి ప్రయత్నం చేద్దాము.

మిస్టర్ ఛైర్మన్: తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి రెండు ప్రశ్నలు ఉన్నాయి. ఈ రోజు టిటిడి మీద షార్ట్ డిస్కషన్ ఉంది కాబట్టి ఆ రెండు ప్రశ్నలను అందులో కలిపినట్లయితే సమయం మిగులుతుంది. కాబట్టి దేవస్థానానికి నేతి సరఫరాకి సంబంధించిన ప్రశ్నను ఆ సమయంలో తీసుకోవచ్చు. I am only advising with your permission.

శ్రీ కె. ఆర్. అమోస్ (అసెంబ్లీ): దానిలో సబ్జక్ట్ ఏమీ లేదు, సార్, డిపార్ట్‌మెంట్‌కి సజెషన్ మాత్రమే ఉంది.

మిస్టర్ ఛైర్మన్: సభా సమయాన్ని వృథా చేయకుండా అలా చేద్దాము. షార్ట్ డిస్కషన్‌లో వాటిని కలిపితే సమయం కలిసివస్తుంది. అప్పుడు తప్పకుండా ఈ విషయాలు మాట్లాడుకోవచ్చు. నేతి సరఫరా, లడ్డూల గురించి మాట్లాడతారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, క్వశ్చన్‌ని క్వశ్చన్‌గానే ఉండేటట్లు చేయండి. టిటిడి మీద మా ప్రశ్న ఉంది. తరువాత వద్దు. ఆ విధంగా క్లబ్ చేయకండి. మాకు ఉన్న అవకాశాన్ని ఎలా పోగొట్టుకోవాలి. మా క్వశ్చన్‌ని కానివ్వండి.

MR. CHAIRMAN: The Question Nos. 23 (4364) and Question No. 30 (4419) are clubbed with the Short Discussion on TTD and it will be taken-up for discussion immediately after the Tea Break.

**CONSTRUCTION OF MEGA WATER SHEDS**

Q.No.24 (4286)

SRI REDDIVARI REDDPA REDDY (CHITTOOR);

WILL THE MINISTER FOR RURAL DEVELOPMENT BE PLEASED TO STATE;

a) The number of Mega Water Shed Structures sanctioned in Chittoor District;
b) the number of water shed structures constructed under different schemes during the last ten years; and
c) whether there is any improvement in the ground water level under these water sheds schemes?

MINISTER FOR RURAL DEVELOPMENT (SRI VATTI VASANTHA KUMAR):

a) In Chittoor District, 9 Mega Water Sheds with 4730 Water Harvesting Structures have been sanctioned in 2009-2010.
b) 7678 water harvesting structures were constructed in the 314 on-going watersheds under DPAP-IWDP schemes in the last ten years in Chittoor district.
c) Yes Sir. The watershed evaluation reports taken up by the third party reveal that there is raise in ground water table ranging from 1.0 meter to 9.1 meters depending on the amount of rainfall received in a year.

SRI REDDIVARI REDDPA REDDY: Sir, I have put this question in the context of fast depleting of ground water levels. I would like to know from the Hon'ble Minister that on what basis, the water shed structures are being selected? Is there any centralilsed data for this purpose for Chittoor district? ఏ బేసిస్ మీద వాటర్ షెడ్స్ సెలెక్ట్ చేస్తున్నారు. సెంట్రలైజ్డ్ డాటా సిస్టమ్‌ని డెవలప్ చేశారా? వాటర్ షెడ్స్‌లో నిర్మించే స్ట్రక్చర్‌ని ఏ విధంగా ఐడెంటిఫై చేస్తున్నారు? వివిధ పథకాల క్రింద స్ట్రక్చర్స్ కడుతున్నారు. అవి డూప్లికేషన్ కాకుండా ఏదయినా సిస్టంని పెట్టుకున్నారా? ఎందుకంటే, పనికి ఆహారం పథకం నుండి స్ట్రక్చర్స్ కడుతున్నారు. డూప్లికేషన్ జరుగుతోంది. దాని వల్ల ఏ పర్పస్ కోసం వాటర్ షెడ్స్ కడుతున్నామో, ఆ పర్పస్‌కి కాకుండా డబ్బు వృథా అవుతోంది. రెండవ విషయం, గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచడానికి కాబట్టి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌కి, డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్

ఏజెన్సీస్‌కి కోఆర్డినేషన్ ఉందా? జిల్లాలో గ్రౌండ్ వాటర్ లెవెల్ మానిటర్ చేయడానికి పర్మనెంట్ ఏజెన్సీని పెట్టుకున్నారా?

శ్రీ వట్టి వసంతకుమార్‌: సభ్యులు చాలా రకాల అనుమానాలు వ్యక్తపరచారు. బేసిక్‌గా వాటర్ షెడ్ కార్యక్రమం చేపట్టడానికి ప్రియారిటి ఇష్యూ, డిప్లీటింగ్ గ్రౌండ్ వాటర్ లెవెల్స్‌ని బాగు చేయడానికి, చాలా చోట్ల ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ ఏరియాస్ ఉన్నాయి కాబట్టి వాటర్ ఫర్‌దర్‌గా డిప్లీట్ కాకుండా లెవెల్స్‌ని నార్మల్ స్థాయిలో తీసుకురావడానికి ఈ కార్యక్రమం చేపట్టాము. చిత్తూరు జిల్లాలో ఉన్న 66 మండలాలకు 49 మండలాల్లో 601 గ్రామాల్లో ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ క్యాటగిరి క్రింద వాటర్ లెవెల్స్ తయారయ్యాయని గుర్తించడం జరిగింది. ప్రత్యేకించి ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ గ్రామాల్లో 2009-10వ సంవత్సరంలో ఐడబ్లుఎంపి ప్రోగ్రామ్ క్రింద తీసుకోవడానికి దాదాపు ఈ 2010-11వ సంవత్సరానికి 104 గ్రామాలను ఈ ప్రతిపాదనలో తీసుకొన్నాము. వాలిడ్ పాయింట్‌ని గౌరవసభ్యులు రేయిజ్ చేశారు. పనికి ఆహార పథకం నుండి ఈ కార్యక్రమంలో లోపాలు జరుగుతున్నాయి, ఏ, ఏ ప్రోగ్రామ్స్ జరుగుతున్నాయని ప్రశ్నించారు. 1995వ సంవత్సరం నుండి ఈ వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ వివిధ ప్రోగ్రామ్స్ క్రింద వివిధ నిబంధనల క్రింద చేయడం జరిగింది.

మొట్టమొదట 1995వ సంవత్సరంలో 11 జిల్లాల్లో ఈ రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ లెవెల్స్ శ్రీకాకుళం, ప్రకాశం, చిత్తూరు, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాలన్నీ కూడా డిపిఏపి ప్రోగ్రామ్ క్రింద చేపట్టగా ఒక్క అనంతపురం జిల్లాలో మాత్రం డెజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఉండేది. తరువాత వీటన్నింటిని నాన్ డిపిఏపి డిస్ట్రిక్ట్స్‌లో టేకప్ చేయడం జరిగింది. మొత్తం రాష్ట్రంలోని 6,795 వాటర్ షెడ్స్‌కిగాను 33,98,000 హెక్టార్లు డిపిఏపి, డిడిపి, ఐడబ్ల్యుఎంపి., క్రింద చేపట్టడం జరిగింది. 6,795 వాటర్ షెడ్స్‌లో 2,235 వాటర్ షెడ్స్ పూర్తి అయ్యాయి. సుమారు 11,17,000 ఎకరాలను కవర్ చేస్తున్నాము. ఆన్‌గోయింగ్‌గా 4,560 వాటర్ షెడ్స్‌తో డిపిఏపి, డిడిపి, ఐడబ్ల్యుఎంపి., క్రింద సుమారు 22,80,000 ఎకరాలను కవర్ చేస్తున్న ప్రోగ్రామ్స్ ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి.

ఉ. 11.00

దీనిలో కూడా రకరకాలు ఉన్నాయి. ఎందుకంటే, ఇది షార్ట్ డిస్కషన్ అయితే ఇంకా వివరంగా చెప్పగలిగే వాడిని, ప్రీ-హరియాలి వాటర్ షెడ్స్ అని, హరియాలి వాటర్ షెడ్స్ అని, ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం అని, ఇలా రకరకాల ప్రోగ్రాంల్ని దీనిలో చేపడుతున్నాం. But the concept of Water Shed అన్నదే very very clear. గడిచిన సంవత్సరంలో మా అనుభవంలోకి వచ్చిందేమిటంటే, చాలా చోట్ల ఈ వాటర్ షెడ్ ప్రోగ్రాంలో ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్ లేకుండా bits and pieces క్రింద, ఎక్కడో ఒక చెక్ డ్యాం అని, మరొకటని టేకప్ చేయడం మూలంగా, ఏ పర్పస్ కోసమైతే ఈ వాటర్ షెడ్స్ ప్రోగ్రాంను మనం టేకప్ చేశామో, అది full-fledged గా ఇంప్లిమెంట్ కావడం లేదని గుర్తించాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కూడా ఏమి చెప్పారంటే, గతంలో అయిదు వందల హెక్టార్ల లోపునే ఒక్కొక్క గ్రామంలో ఈ వాటర్ షెడ్స్ ప్రోగ్రాంను టేకప్ చేస్తూ ఉండే వాళ్లం. ఆ రకంగా కాకుండా ఒక మండలం, రెండు మండలాలనుగాని అనుసంధానం చేసి, వెయ్యి నుండి అయిదు వేల హెక్టార్ల ఏరియాను ఒక ఇంటిగ్రేటెడ్ mega Water Shed

Programme అని చెప్పి టేకప్ చేసుకొని, గవర్నమెంట్ అఫ్ ఇండియాకి మనం ప్రపోజ్ చేస్తే, డైరెక్ట్‌గా గవర్నమెంట్ అఫ్ ఇండియా ఆ ప్రోగ్రాంకి నిధులను మంజూరు చేస్తున్నది.

తరువాత, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ గ్రౌండ్ వాటర్ లెవల్స్‌ను చెక్ చేస్తుందా అని గౌరవ సభ్యులు అడిగారు. అది కూడా నా మినిస్ట్రీ పరిధిలోనే ఉంది. It is a continuous process, not only Ground water Department but also third party తో కూడా, ఈ వాటర్ షెడ్స్ ప్రోగ్రాముల ద్వారా ఎంత లాభం చేకూరుతుంది? అక్కడ డిప్లీటెడ్ వాటర్ లెవల్స్ ఏమైనా పెరుగుతున్నాయా లేదా అన్నది కూడా కంటిన్యువస్‌గా మానిటర్ చేస్తున్నాం. We are calling it as evaluation studies, that are being taken up by mid term evaluation. అట్లానే ఫైనల్ evaluation కూడా, ఈ వాటర్ షెడ్స్ ప్రోగ్రాం కంప్లీట్ అయిన తరువాత చేస్తామని చెప్పాము. ప్రత్యేకించి వాటర్ షెడ్స్ ఐడెంటిఫికేషన్‌కి now we are taking the help of NRSA శాటిలైట్ ద్వారా ఎక్కడెక్కడైతే బాగా ఎక్కువగా డిప్లీటెడ్ ఏరియాలు ఉన్నాయో, ఎక్కువగా over exploited areas ఉన్నాయో గుర్తించి, వాటిన్నింటిని కూడా prioritization చేసుకుంటూ, గ్రౌండ్ వాటర్ లెవల్స్ రీచార్జ్ అయ్యేలాగా చూసుకోవడమే కాకుండా, the drinking water is also the first and foremost concern for us. త్రాగు నీటి కోసం గ్రౌండ్ వాటర్ మీద ఆధారపడే గ్రామాలు, ప్రాంతాలు చాలా ఉన్నాయి. ఆ ప్రాంతాలలో కూడా highest priority తోటి ఈ కార్యక్రమాలను చేపడుతున్నాం. Besides this poverty index ని కూడా పరిగణనలోనికి తీసుకొని, ఎక్కడెక్కడైతే utmost poverty, poorest of the poor people ఉంటున్నారో, ఎక్కడైతే ఎస్సీ, ఎస్టీ పాప్యులేషన్ ఎక్కువగా నివసిస్తున్నారో, అటువంటి ప్రాంతాలకు ప్రయారిటీనిచ్చి ఈ వాటర్ షెడ్స్ ప్రోగ్రామ్స్ టేకప్ చేస్తున్నాం.

MR. CHAIRMAN: Question No.25 (4209) is postponed at the request of the Member.

## జంటనగరాల్లో ట్రాఫిక్ జామ్‌లు

ప్ర. నెం.26 (4488)

సర్వశ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ (అసెంబ్లీ), సయ్యద్ అమినూల్ హసన్ జాఫ్రీ(హైదరాబాద్) ;

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) హైదరాబాదు, సికింద్రాబాదు, జంట నగరాలలోని విపరీతమైన ట్రాఫిక్‌ను తట్టుకోవడానికి ప్రస్తుతమున్న రోడ్డు నెట్‌వర్క్ సరిపోవడంలేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ట్రాఫిక్ సిగ్నల్స్‌తో విపరీతమైన ట్రాఫిక్ జంక్షన్‌లు గల రోడ్లు ఎన్ని?

ఇ) 10 సంవత్సరాల నాటి పాత వాహనాల వివరాలతోబాటు జంట నగరాలలో రిజిష్టరైన టూ వీలర్లు, ఫోర్ వీలర్ల మొత్తం సంఖ్య ఎంత? గత 5 సంవత్సరాలుగా ప్రతి నెలా అదనంగా చేరుతున్న వాహనాలు ఎన్ని?

ఈ) జంట నగరాలలోని మొత్తం విస్తీర్ణంలో రోడ్ల కోసం కేటాయించిన స్థలం నిష్పత్తి ఎంత? జంట నగరాలలో వాహనాల సంఖ్య ఎంత? కావలసిన స్థలం ఎంత?

ఉ) సంవత్సరం వారీ వివరాలతో ప్రజల నుండి గత ఐదు సంవత్సరాలలో ట్రాఫిక్ చలాన్ల ద్వారా వసూలు చేసిన మొత్తం ఎంత?

ఊ) ఈ సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) ః

అ) అవునండీ.

ఆ) విపరీతమైన ట్రాఫిక్ గల రోడ్లు 24 ఉన్నాయి.

ఇ) దాదాపుగా 16,57,009 టూ వీలర్లు, 4,57,420 ఫోర్ వీలర్లు జంట నగరాలలో రిజిష్టరయ్యాయి. అందులో పది సంవత్సరాలకు పైబడి రిజిష్టరై ఉన్న 4,50,855 టూ వీలర్లు, 1,17,680 ఫోర్ వీలర్లు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి నెలా సుమారు 10,000 వాహనాలు అదనంగా చేరుతున్నాయి.

ఈ) కనీసం సుమారు 15 శాతం నుండి 18 శాతం వరకు అవసరముండగా జంట నగరాలలోని మొత్తం విస్తీర్ణంలో రోడ్డు కోసం స్థలం 11 శాతం దామాషాగా ఉంది. జంట నగరాలలోని వాహనాల సంఖ్య ఒక కిలో మీటరు పొడవు గల రోడ్డుకి 723 పిసియు (పాసెంజర్ కారు యూనిట్) లుగా ఉంది.

ఉ) గత ఐదు సంవత్సరాలుగా దిగువ చూపిన మొత్తాలను వసూలు చేయడమయింది.

| వరుస సంఖ్య | సంవత్సరం | మొత్తం (రూపాయలలో) |
|---|---|---|
| 1. | 2006 | 15,67,03,200/- |
| 2. | 2007 | 14,94,10,250/- |
| 3. | 2008 | 15,59,05,750/- |
| 4. | 2009 | 18,13,46,240/- |
| 5. | 2010 (జూన్ వరకు) | 10,68,51,505/- |

ఊ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**ITEM No. (f) OF THE LCQ.No. 4488 (S)**

Steps taken to solve the traffic problem in Twin Cities*:-

1. In the year 2007-08, 2190 Home Guards were allotted to Traffic Branch. During the current year, another 600 Home Guards are being recruited for Traffic Branch.
2. Traffic Officers are concentrating more on the traffic regulation duty during peak hours. Officers of all ranks are available on the roads at all times.
3. For booking traffic violations, in addition to spot challaning, Surveillance Cameras, Digital Cameras, Laser Gun, etc., are put to use. Use of automated traffic red lights and speed violation enforcement system has been introduced at (10) junctions to book signal jumping violations.
4. The Government has constructed 20 Flyovers and PVNR Express way to ease traffic.
5. Seven Foot over bridges are erected
6. A special drive is being conducted to keep carriage way clear by removing wrong and illegal parking of vehicles on the main roads in front of the commercial establishments.
7. Encroachments are being removed by removing the push carts in the lanes and bylanes with the help of GHMC.
8. Footpaths are also being cleared for pedestrians to walk.
9. Steps are being taken to reduce the stoppage time of traffic for VIP convoys to bare minimum.
10. Political parties / student groups are being requested not to disturb the smooth flow of traffic, while holding dharnas etc.
11. No Permission is given for exhibitions, Marriage processions, publicity etc. which may cause obstruction to the free flow of traffic.
12. The road cutting works by different agencies is being regulated strictly by taking an undertaking that the repair work should be undertaken continuously round the clock and the roads should be re-corpeted after the work is over.
13. Movement of RTC Buses is regulated by making them to stop their buses at bus bays compulsorily.
14. Auto stands are being earmarked with white lines.
15. The managements of all schools and colleges were asked to allow the vehicles like autos and cars carrying their students into their premises. 25 students have been identified in every school to help in regulation of traffic in front of the school premises.

**P.SABITHA INDRA REDDY**
**MINISTER FOR HOME**

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, as we all are well aware that the traffic situation in the twin cities of Hyderabad and Secunderabad is deteriorating. In various meetings we have also raised this issue. I would like to mention that the coordination is required between the departments to get this problem rectified. Firstly, what I would like to say here is that there are about 500 junctions with traffic signals in the city, out of which almost 45 percent of the signals are not functioning properly. But the signals at the junctions are maintained by the GHMC and most of them are maintained by the traffic department. As far as my knowledge is concerned, 45 percent of the traffic signals are not working in the twin cities. Sir, I want to know what measures the Government is going to take to solve the present problem? Another important thing I want to highlight is approximately 10,000 new vehicles are being added per month, with such a rapid growth in the traffic, the roads which are required as per the norms is 21 percent of the area in the city. But, we have allocated only 11 percent. So, the roads widening must be taken up with a war footing. The coordination of various departments is very much required. The R.T.A. is the Registering Authority of the vehicles. But, the R.T.A does not take care of the challans. The Traffic Police are writing challans both right and left sides of the roads in every nook and corner of the city and they least bother about the streamlining and regulating the traffic in the twin cities. Whether there is any provision that traffic police will regulate the traffic or impose challans on the people who violate the law?

( At that juncture, Sri Syed Altaf Hyder Razvi shown a original challana to the Hon'ble Chairman in the august House)

The first and foremost thing I would like to mention here is that this is the challana which I have received recently for the vehicle which I have sold two years back and it was registered in somebody's name. In that connection, I have also addressed a letter to the Assistant Commissioner, Traffic indicating that I have sold this vehicle and that person has got it registered and also shown the connected papers to him. Even though, to my shock, again I have received this challan. This clearly shows that there is no coordination between both the departments. Moreover, the data is not up dated from the R.T.A. The Traffic Police who take the data at least once in a month they should check the data thoroughly and impose fine for violation of Law. Another important thing is pedestrian crossing. The pedestrian crossing is the king of the road. In majority of the cases the people are dying do to lack of pedestrian crossings only. At least in the city the foot over bridges should invariably be provided wherever it is required.

MR.CHAIRMAN: Mr.Syed Altaf Hyder Razvi are you giving a statement or a reply?

SRI SYED ALTAF HYDER RAZVI: Lastly, I would like to say is at least a committee should be constituted with various departments and see that the traffic problems are taken care of. Whether the Hon'ble Minister for Home is having any plan to make a coordination Committee with various departments? The Minister for Home can reply.

మిస్టర్ ఛైర్మన్ ః మినిస్టర్ గారూ.. రోడ్స్ డివైడర్స్ నిమిత్తం చాలా డబ్బు ఖర్చుపెడుతున్నారు. 2009 సం.లో డివైడర్స్‌ను లెఫ్ట్ నుండి రైటుకు ఒక ఫీటు జరుపుతారు, మరలా ఈ సంవత్సరం రైటు నుండి లెఫ్ట్‌కు ఒక ఫీటు జరుపుతారు. వాటి నిర్మాణానికి ఫండ్స్ కూడా బాగానే ఖర్చు పెడెతున్నారు. ఎందుకిలా చేస్తున్నారంటే, మాకు ఫండ్స్ ఉన్నాయి మేం చేస్తామని చెబుతారు. కాని, డివైడర్ల దగ్గరే ఎక్కువగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కాబట్ట, సరైన ఇంజనీర్ల ద్వారా ప్లాన్ తీసుకొని డివైడర్స్‌ను నిర్మిస్తే బాగుంటుంది. ఆ ఖర్చు పెట్టే డబ్బు కూడా సేవ్ అవుతుంది. It is only a suggestion.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, జంట నగరాలలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే చాలా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఉ.11.10

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినట్లుగా departments co-ordiation is most important అనేది ప్రభుత్వం కూడా గుర్తించింది. గతంలో రాజశేఖర్‌రెడ్డి గారు రెండవసారి ముఖ్యమంత్రి కాగానే ప్రత్యేకించి హైదరాబాద్ ట్రాఫిక్‌కు సంబంధించి ఒక మీటింగ్ కండక్ట్ చేసినప్పుడు రాజశేఖర్‌రెడ్డి గారు చెప్పిందేమిటంటే ట్రాఫిక్ పోలీసులు, రవాణాశాఖ, మునిసిపల్‌శాఖ అధికారులు, హెచ్.ఎమ్.డి.ఏ అధికారులు కలిసి కో-ఆర్డినేషన్‌తో పనిచేస్తేనే ట్రాఫిక్ సమస్యకు కొంత వరకు పరిష్కారం కనుకొనగలమని చెప్పడం జరిగింది. హైదరాబాదుకు సంబంధించిన ఎమ్మెల్యేలు గాని, ఎమ్మెల్సీలు గాని, గౌరవ ప్రజాప్రతినిధులందరిని పిలిచి నేను కూడా ఒక మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. ఆ మీటింగ్‌లో కూడా వారు చాలా సలహాలు, సూచనలు చేశారు. గౌరవసభ్యులు కూడా డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేషన్ లేకపోతే ట్రాఫిక్ సమస్య ఇంకా జటిలమవుతుందని చెప్పడం జరిగింది. దానికి సంబంధించి అడిషనల్ కమిషనర్ (ట్రాఫిక్), అడిషనల్ కమిషనర్(జి.హెచ్.ఎం.సి), హెచ్.ఎమ్.డి.ఏ చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ట్రాన్స్‌కో ఇంజనీర్లతో ఒక ట్రాన్స్‌పోర్టేషన్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వీరందరూ కలిసి ప్రతి పది రోజులకొకసారి మీట్ అవుతూ ఎక్కడెక్కడ ట్రాఫిక్ ఇబ్బందులున్నాయి, వాటిని ఏ విధంగా పరిష్కరించాలనే దాని గురించి చర్చిస్తారు.

అంతే కాకుండా ఎక్కడ రోడ్ జంక్షన్‌లను, సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలి, ఎక్కడ బాటిల్‌నెక్స్ ఉన్నాయి వాటిని ఎలా అధిగమించాలి. జంక్షన్స్‌నన్నింటిని అప్‌గ్రేడ్ చేయాలా? లేకపోతే, ప్రత్యామ్నాయంగా రోడ్లను ఏ విధంగా ఏర్పాటు చేయాలనే దాని గురించి మీరు చెప్పిన సమస్యలన్నీ పరిష్కరించడానికి కమిటీ ప్రతి పదిరోజులకొకసారి మీట్ అవుతుంది. హైదరాబాద్‌కు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతి పది రోజులకొకసారి మీట్ అవ్వాలంటే కష్టం కనుక కనీసం ప్రతి మూడు నెలలకొకసారైనా ట్రాఫిక్ సమస్య గురించి చర్చించేందుకు కమిటీతో మీట్ అయ్యే అవకాశాన్ని మాత్రం పరిశీలిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇవే కాకుండా బస్ అండ్ ట్రక్ టర్మినల్స్‌ను కూడా సిటీ బయటనే ఏర్పాటు చేయాలని ఒక ప్రతిపాదన చేయడం జరుగుతున్నది. దీనితోపాటు ట్రాఫిక్ ఇంజనీరింగ్ సెల్‌ను కూడా ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇదే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని comprehensive plan ను రూపొందించడానికి రూ.15 కోట్లు అవసరమవుతాయని చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు పంపించడం జరిగింది. అయితే దీని గురించి చాలావరకు చర్యలు తీసుకోవడం జరిగింది. జంటనగరాలలో రోడ్ ఏరియా ఆరు నుంచి ఏడు శాతం వరకే ఉన్నది కనుక రోడ్ ఏరియాను పెంచుకోవాల్సిన అవసరమున్నది. మొత్తం కార్పోరేషన్ పరిధిని చూస్తే పదకొండు శాతం. In the peak hours the density of the vehicles per hour is 3,000. అందువల్ల రోడ్ ఏరియాను పెంచుకోవాల్సిన అవసరమున్నది.

ఇతర నగరాలతో పోల్చుకుంటే హైదరాబాదులో రోడ్ ఏరియాను పెంచుకోవాల్సిన అవసరమున్నది, ఆ దిశలో కూడా ప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటి వరకు రోడ్లు వైడనింగ్ చేయడం గాని, ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ ఏర్పాటు చేయడం గాని, అవసరమైనచోట ఫ్లై ఓవర్స్‌ను ఏర్పాటు చేయడం గాని, ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను ఇప్పటివరకు మూడు వేల మందిని పెట్టాము. ఇంకొక ఆరు వందల మందిని అదనంగా రిక్రూట్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము. నేను చెప్పినవన్నీ కూడా మిగతా డిపార్ట్‌మెంటువారితో కో ఆర్డినేట్

చేసుకుని సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే రోజుకు 650 కొత్త వాహనాలు రోడ్డు మీదకు వస్తున్నాయి. అందువల్ల, సంబంధిత సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రోడ్లను వెడల్పు చేయించి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భాను ప్రసాదరావు (కరీంనగర్)ః అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం బెంగళూరు సిటీలో మొత్తం ట్రాఫిక్ అంతా అస్తవ్యస్థమైన పరిస్థితులలో, అక్కడ ఒక Advisory Committee ని వేసి అక్కడున్న ట్రాఫిక్ ప్లానింగ్ మొత్తం స్టడీ చేసి నారాయణమూర్తి లాంటి ఎమినెంట్ పర్సన్స్‌ను అడ్వైజరీ కమిటీలో వేసి చర్యలు తీసుకోవడం ద్వారా ట్రాఫిక్ సమస్యను కంట్రోల్ చేయగలిగారు. అదే విధంగా, హైదరాబాద్‌కు సంబంధించి వివిధ డిపార్ట్‌మెంట్స్ అధికారులతో ఒక కమిటీని వేశామని మంత్రిగారు చెబుతున్నారు, అలా కాకుండా ఇతర ఫీల్డ్స్‌కు సంబంధించిన ఎక్స్‌పర్ట్స్, ప్రొఫెషనల్స్‌తో కలిపి అడ్వైజరీ కమిటీని వేస్తే ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. ఎస్. ప్రభాకర్‌రావు (హైదరాబాద్) ః అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయంలో ఏరియాకు సంబంధించి కొన్ని పరిధులుంటాయి. ట్రాఫిక్‌కు కూడా అదే విధంగా కొన్ని పరిధులుంటాయి. కాకపోతే పక్కన రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఉంటుంది కాబట్టి ఎక్కడైతే ట్రాఫిక్ సమస్య ఉండని రోడ్లు ఉంటాయో ఆ ప్రాంతాలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే ట్రాఫిక్ ఉన్న చోటకు వచ్చి ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడానికి ఏమైనా అవకాశమున్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ట్రాఫిక్ రూల్స్ వయలేట్ చేసిన వారికి, చెయ్యని వారికి కూడా చలాన్‌లు విచ్చలవిడిగా వేస్తున్నారు. ఎక్కువ చలాన్‌లను కలెక్ట్ చేసినందువల్ల సంబంధిత ఆఫీసర్లకేమైనా అవార్డ్స్ గాని ప్రమోషన్స్ గాని ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉన్నదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

(శ్రీ బి. మోహన్‌రెడ్డి సభలోకి ప్రవేశించారు)

మిస్టర్ ఛైర్మన్ ః మోహన్‌రెడ్డి గారూ, సప్లిమెంటరీ మీ దగ్గరినుంచే రావాలి, ఎందుకంటే ట్రాఫిక్ జామ్ గురించి ఎక్కువగా మీరే మాట్లాడతారు. మీరేమో హౌస్‌లోకి ఇప్పుడు వచ్చి చివరికి ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడతానంటారు.

శ్రీమతి పి. సబిత ఇంద్రారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనల మేరకుఅడ్వైజరీ కమిటీ గురించి తప్పనిసరిగా పరిశీలిస్తాము. అదే విధంగా గౌరవ సభ్యులు రేయిజ్ చేసినట్లుగా రద్దీ అధికంగా ఉండే సమయంలో ట్రాఫిక్‌కు సంబంధించిన అధికారులంతా కూడా ట్రాఫిక్‌ను నియంత్రించడానికి రోడ్లపైనే ఉండి ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తూ నియంత్రిస్తున్నారు. చలాన్‌ల గురించి చెప్పాలంటే, రద్దీ సమయాలలో అసలు చలాన్ల జోలికే వెళ్లము. ఒకవేళ ఎక్కడైనా ఎవరైనా రూల్స్‌ను డీవియేట్ చేస్తే, అటువంటి వారిని కంట్రోల్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Last Mohan Reddy Garu.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, నాకు ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

(డా.కె. నాగేశ్వర్ గారి నుంచి అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ః నాగేశ్వర్‌గారు మీరు మాట్లాడటానికి ఇది మీ సబ్జెక్ట్ కాదు కూర్చోండి.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, హైదరాబాదు నగర ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడతానంటే నా సబ్జెక్టు కాదని మీరు ఏ రకంగా చెప్పగలరు. ట్రాఫిక్ సమస్య గురించి నన్ను గంటసేపు మాట్లాడమన్నా నేను మాట్లాడతాను.

MR.CHAIRMAN: Prof. Nageshwar Garu I allowed Mr. Mohan Reddy please take your seat.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో జనం పెరుగుతున్నారు, వెహికల్స్ పెరుగుతున్నందువల్ల ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉదయం పది నుంచి పన్నెండు గంటల వరకు, సాయంత్రం అయిదు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ విపరీతంగా ఆగిపోతున్నది. ఆ టైమ్‌లో మీరు బయటకు వెళ్లరు. మీరు గనుక ఆ టైమ్‌లో బయటికి వెళితే ట్రాఫిక్ గురించి మీకు తెలుస్తుంది. అందువల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒక కమిటీ వేసి బెంగుళూరు, ఢిల్లీ, కలకత్తా వంటి మహా నగరాలలో ఏ విధంగా ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్నారనేది అధ్యయనం చేసి అవి ఇక్కడ కూడా అమలు చేయడానికి అవకాశమున్నదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్‌రెడ్డిః అధ్యక్షా, ఖైరతాబాదు నుంచి పంజాగుట్ట చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్న విషయం వాస్తవం. డివైడర్‌లు కట్టడం వల్ల మొత్తం ట్రాఫిక్ అంతా కూడా ఎర్రమంజిల్ కాలనీ నుంచి డైవర్షన్ అవుతున్నది. ఎర్రమంజిల్ కాలనీ నుంచి డైవర్షన్ చేయడం వల్ల రోడ్డు ప్రక్కనుంచి పాదచారులు నడవడానికి వీలులేకుండా మొత్తం నిమ్స్‌కు సంబంధించిన అంబులెన్స్‌లు పెడతారు. అంబులెన్స్‌లు రోడ్డుకు ఇరువైపులా ఉండటం వల్ల పాదచారులు నడవడానికి కూడా అవకాశం లేదు. దీని గురించి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అంతే కాకుండా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసే అంబులెన్స్‌ల గురించి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా లేదా అనేది తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, ట్రాఫిక్ నియంత్రణ గురించి అడ్వైజరీ కమిటీ వేయమని సభ్యులు చెబుతున్నారు గనుక దాని గురించి తప్పనిసరిగా పరిశీలిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నాకు ట్రాఫిక్ సమస్య గురించి మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః నాగేశ్వర్‌గారూ, మీరు ఎమోషన్‌గా ఫీల్ కావద్దు. ఇదేం టి.వి ఛానల్ కాదు.

డా. కె. నాగేశ్వర్ః అధ్యక్షా, మీకు ఛానళ్ల పట్ల చిన్న చూపు ఉంటే నాకేం అభ్యంతరం లేదు.

MR.CHAIRMAN : Prof. Nageshwar, you have a right to talk. Please, hear to me. I have seen the records. ట్రాఫిక్ గురించి ఎక్కువగా మాట్లాడింది మోహన్‌రెడ్డిగారే. అందువల్లనే నేను

వారికి అవకాశం ఇచ్చాను. I am guided by the previous record. I know the choice and the interest of the Member. I am telling with my experience. I am telling you Prolf. Nageshwar, you have every right to talk on any subject. Please, put your supplementary.

ఉ.11.20

MR.CHAIRMAN: Prof. Nageswar, please put your supplementary.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, నా ప్రశ్న గతంలో కూడా సభలో అడగడం జరిగింది. జంటనగరాలలో 7-8 శాతం రోడ్డు స్పేస్ ఉంటే, పాత బస్తీలో నాలుగు శాతం మాత్రమే రోడ్డు స్పేస్ ఉంది. 2005 నుండి 2010 సంవత్సరాల మధ్య కాలంలో పాత బస్తీలో చార్మినార్ వైపుకు నడిపే బస్సుల సంఖ్యను తగ్గించారనేది నిజమా? గతంలో కూడా సభలో అడుగుతూ, మినీ బస్సులను పాత బస్తీలో నడిపించాలనే డిమాండ్ ఉందని తెలియజేయడం జరిగింది. పాత బస్తీలో సీనియర్ ట్రాఫిక్ కన్‌జెషన్ ఉండి ఆటోలు పెరిగిపోతున్నాయని అడిగితే గౌరవ మంత్రి వర్యులు పాత బస్తీలో మినీ బస్సులు నడపడానికి ఆలోచిస్తామని సభలో హామీ ఇచ్చారు. ఇప్పటివరకు కన్సిడర్ చేయలేదు. కన్సిడర్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవది, హై డెన్సిటీ ట్రాఫిక్ ఉన్న ప్రాంతాలలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును బలోపేతం చేయాలి. ఏ నగరంలో అయినా 70 శాతానికి మించి ప్రజలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మీద ఆధారపడితే, ఆ సిటీ ట్రాఫిక్ మెయిన్‌టెనెన్సు క్రిందకు వస్తుంది. హైదరాబాదులో 40 శాతం మాత్రమే ఉందనేది నిజమా? ఏదైనా హై ట్రాఫిక్ డెన్సిటీ ఏరియాను గుర్తించారా? హై ట్రాఫిక్ డెన్సిటీ ఏరియా నుండి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఏర్పాటు చేయాలి. ఉదాహరణకు, నిజాంపేట, కూకట్‌పల్లి ఏరియాలో ఎక్కువ సంఖ్యలో సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన ఉద్యోగులున్నారు. వీరంతా ఫోర్ వీలర్లు ఉన్నవాళ్లు. వీరంతా ప్రతిరోజు హైటెక్ సిటీకి వెళతారు. చాలారోజుల నుండి ఆ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులను నడపమని అడుగుతున్నాము. ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సరిపడినన్ని సిటీ బస్సులు లేవు. పరిస్థితి ఈ విధంగా ఉంటే, ట్రాఫిక్‌ను ఎలా తగ్గిస్తారు? కొన్ని దేశాలలో హై-ట్రాఫిక్ డెన్సిటీ ఉన్న ఏరియాలలో ఫ్రీ ట్రాన్స్‌పోర్టు నడుపుతున్నారు. షాపింగ్‌మాల్స్, సినిమా హాళ్లు ఉన్న ప్రాంతాలలో ఫ్రీ ట్రాన్స్‌పోర్టు నడపడానికి ప్రయత్నం చేయమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్ గారూ, మీరు అనుబంధ ప్రశ్న అడుగుతున్నారు కాని ప్రధాన ప్రశ్నను అడిగిన వారు రజ్వీ గారు. You are coming with supplementary on traffic. I do admit. But, you never initiated a question on the traffic. That is what I want to tell.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఇది ట్రాఫిక్‌కు సంబంధించి ప్రశ్నే.

MR.CHAIRMAN: I know. Don't enter into dialogue with me.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, కూకట్‌పల్లి, నిజాంపేటలలో ఉన్న ట్రాఫిక్ సమస్య గురించి ప్రశ్నించడం జరిగింది.

MR.CHAIRMAN: Please, take you seat.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు అడిగిన రెండు పాయింట్లు కూడా ఆర్టీసీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి. పాత బస్తీలో మినీ బస్సులను నడిపే దాని గురించి గతంలో

సభలో ఇచ్చిన హామీ ప్రకారం పరిశీలించమని ఆర్టీసీ వాళ్లకు ఒక నోట్‌ను పంపించడం జరిగింది. అలాగే, బస్సులను ఎక్కడ నడిపించాలి, ఎక్కడ అవసరమనేది ఆర్టీసీకి సంబంధించిన విషయమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు సలహా ఇచ్చినట్లు, అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందనే దాని మీద తప్పకుండా దానిని పరిశీలిస్తాం. ప్రభుత్వంలో పరిశీలించి దానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక గౌరవ సభ్యులు శ్రీ బి. మోహన్‌రెడ్డి గారు చెప్పినట్లు, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలంటే ఢిల్లీ, బాంబేలను సందర్శించాల్సిన అవసరం లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రి గారికి మూడు కార్లు, ఎస్కార్ట్ ఉంటుంది కాబట్టి ట్రాఫిక్‌ను ఆపి డైరెక్టుగా వెళ్లిపోతుంటారు. సిటీలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః అధ్యక్షా, ఎవరిని ఇబ్బంది పెట్టాలని కాదు. న్యూఢిల్లీలో రోడ్డు ఏరియా 15 శాతం ఉంది. గంటకు 1500 నుండి 2000 వరకు డెన్సిటీ ఉంటుంది. అక్కడ రోడ్డు ఏరియా ఎక్కువగా ఉంది. ట్రాఫిక్ సమస్య పరిష్కరించడానికి హైదరాబాదుకు సంబంధించిన ఎం.ఎల్.సీలు, ఎం.ఎల్.ఏలు, ఇతర ప్రజాప్రతినిధులందరితోను, సంబంధిత అధికారులతోను మూడు నెలలకు ఒకసారి సమావేశాన్ని ఏర్పాటు చేశాం. తప్పకుండా, సభ్యులు ఆ సమావేశానికి వచ్చి ఏ ప్రాంతంలో రోడ్డు ఏరియాను పెంచవచ్చు, ఎక్కడ ప్రయివేటు స్థలాన్ని తీసుకోవచ్చనే విషయాలను చర్చించండి. అక్కడ ఒక నిర్ణయం తీసుకొని పరిష్కారాన్ని కనుగొందామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## VACANT POSTS IN RURAL WATER SUPPLY DEPARTMENT

Q. No. 27 (4166)

SRI B.CHANGAL RAYUDU

Will the Minister for Rural Water Supply be pleased to state:

a) Whether it is a fact that many posts are vacant in each category of Assistant engineer, Deputy Executive Engineer, Executive Engineer, Superintending Engineer in the Rural Water Supply Wing of Panchayat Raj and Rural Development Department; if so, the details thereof?

b) Whether there is any proposal to fill up the same at the earliest; and

c) The number of persons working on out-source basis?

MINISTER FOR RURAL WATER SUPPLY ( SRI P. VISWARUPU )

a) Yes, Sir. There are 1430 vacant posts in the cadre of Section Officer (Assistant Executive Engineer/Assistant Engineer), 45 vacant posts in the cadre of Deputy Executive Engineer and 3 vacant posts in the cadre of Executive Engineer.

b) Yes, Sir.

c) No, Sir.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, సూపరింటెండింగు ఇంజనీర్ల పోస్టుల ఖాళీల గురించి కూడా అడిగాను. ఇక్కడ సమాధానంలో ఏ.ఇ.ఇ., ఏ.ఇ., డీ.ఇలకు సంబంధించిన ఖాళీల వివరాలు ఇచ్చారు. సూపరింటెండింగు ఇంజనీర్ల ఖాళీల గురించి కూడా అడిగాను కాని దాని గురించి మంత్రి గారి సమాధానంలో లేదు. బహుశా మంత్రి గారికి పూర్తి సమాచారం లేదనే విషయం దీని వల్ల అర్ధమవుతుంది. చీఫ్ ఇంజనీర్ల పోస్టుల ఖాళీల గురించి కూడా సమాచారం ఏదైనా ఉంటే చెప్పమని కోరుతున్నాను. డ్రాఫ్ట్స్‌మెన్, వర్కు ఇన్‌స్పెక్టర్ల గురించి ప్రశ్న అడగక పోయినా వాటి గురించి సమాచారం ఇస్తారని ఊహించుకొని సభకు వచ్చాను. రెండవది, పంచాయతీరాజ్ శాఖలో అయితే కంట్రాక్టర్లు పీ.ఆర్ ఇంజనీర్ల దగ్గరకు వెళతారు. అదే రూరల్ వాటర్ సప్లయిలో మాత్రం ఇంజనీర్లే కంట్రాక్టర్ల వద్దకు పోవాలి. ఇక్కడ స్ట్రక్చరల్‌కు సంబంధించిన పనులుంటాయి. దీనిలో పెద్ద లాభం కూడా ఉండదు. అందువల్ల ఆర్.డబ్ల్యు.యస్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చిన ఇంజనీర్లు అంతా మరల తిరిగి తమ, తమ శాఖలకు వెళ్లిపోయారు. ఇప్పుడు ఆర్.డబ్ల్యు.యస్ శాఖకు సంబంధించిన పనులు కూడా పీ.ఆర్ ఇంజనీర్లే చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు వేయడానికి దాదాపు రూ. 1600కోట్లు ప్రభుత్వం కేటాయించినా తగిన సిబ్బంది లేనందున ఆర్.డబ్ల్యు.యస్ వింగ్ నిర్వీర్యమైపోతోంది. ఈ శాఖకు క్వాలిటీ కంట్రోలు చీఫ్ ఇంజనీరు లేరు. ప్రపంచ బ్యాంకు నుండి 9 జిల్లాలో పనలు చేపట్టడానికి నిధులు తీసుకువచ్చారు. దానికీ చీఫ్ ఇంజనీరు లేరు. ఫీల్డ్ స్థాయిలో ఉండే వర్కు ఇన్‌స్పెక్టర్లు లేరు. డ్రాఫ్ట్స్‌మెన్ లేరు. ఈ విధంగా ఈ శాఖ నిర్వీర్యమై పోతుంటే.. కూడు, గూడు, నీరు గురించి మాట్లాడుకునే పరిస్థితిలో నీటికి సంబంధించిన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోపు భర్తీ చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. డ్రాఫ్ట్స్‌మెన్‌లను వర్కు ఇన్‌స్పెక్టర్లుగా చేస్తారా? చీఫ్ ఇంజనీర్ల భర్తీ గురించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చి నెల రోజులకు పైగా అయినా ఇంత వరకు భర్తీ చేయలేదు. స్ట్రక్చరల్ డిజైనుకు క్వాలిటీ కంట్రోలు ఎంత అవసరమో అందరికి తెలుసు.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, ప్రస్తుతం 22 జిల్లాలలో ఎక్కడా ఎస్.ఇ. పోస్టులు ఖాళీగా లేవని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వాస్తవంగా, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 508 ద్వారా 18.07.2007 వ సంవత్సరంలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి విభజించి ఆర్.డబ్ల్యు.యస్. శాఖ ఏర్పాటుకు ప్రక్రియ మొదలైంది. ఇప్పటికి ఈ శాఖ ఏర్పడి మూడు సంవత్సరాలు మాత్రమే అయింది. క్రొత్తగా ఏర్పడిన గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ప్రభుత్వ ఉత్తర్వు 400 ప్రకారం 19.06.2008 ద్వారా 1.4.2008 నుండి ఈ శాఖ పనిచేస్తుంది. విభజన ప్రక్రియలో, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ఈ శాఖలో పనిచేయడానికి ఆప్షన్ అడగడం జరిగింది. ఎవ్వరైతే ఆప్షన్ ఇచ్చారో వారిని ఉంచుకొని మిగిలినవారిని డెప్యుటేషన్‌లో తీసుకోవడం జరిగింది. ఆ విధంగా కొంతమంది ఆప్షన్ ఇచ్చారు. మిగిలిన వారిని వివిధ ప్రభుత్వ శాఖల నుండి డెప్యుటేషన్‌లో తీసుకోవడం జరిగింది. అయితే ఇటీవల కాలంలో, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ తమ అధికారులను తిరిగి తీసుకోవడం జరిగింది. 157 డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉంటే 119 మంది అధికారులను పీ.ఆర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ తిరిగి తీసుకోవడం జరిగింది. మిగిలిన 38 మంది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ డీ.ఈ.ఈలు మా దగ్గర పని చేస్తున్నారు. అదే విధంగా, 667 మంది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఏ.ఈ.ఈలు మా దగ్గర డెప్యుటేషన్‌లో పనిచేస్తుంటే, దానిలో 388 మందిని వాళ్లు తిరిగి తీసుకోవడం జరిగింది. మిగిలిన 279 మంది మాత్రమే మా దగ్గర పనిచేస్తున్నారు. ఆ విధంగా మా డిపార్ట్‌మెంట్‌లో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. అయితే, ఇటీవల కాలంలో పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా 572 పోస్టులకు వ్రాత పూర్వక పరీక్షను పూర్తి చేశాం. ఇంటర్వ్యూలు కూడా అయిపోయాయి. వీరిలో మెకానికల్‌కు సంబంధించిన వాళ్లు కోర్టుకు వెళ్లడం వల్ల ఈ

ఇంటర్వ్యూల ప్రక్రియ ఆగిపోయింది. కోర్టు కూడా ఈ మధ్యనే క్లియరెన్స్ ఇచ్చింది. పబ్లిక్ సర్వీసు కమీషన్ వారు రోస్టర్ విధానాన్ని అడిగారు. రోస్టర్ విధానాన్ని కార్యదర్శి గారు క్లియర్ చేసి పంపించడం జరిగింది. ఈ మధ్యకాలంలో గవర్నర్ గారు ఏపీపీఎస్సీ ద్వారా జరిగే నియామకాలు కూడా యూపీపీఎస్సీ తరహాలో జరగాలని అనడం వల్ల ఈ ఇంటర్వ్యూలు తాత్కాలికంగా ఆగాయి. త్వరలో 199 ఏ.ఇ. పోస్టులను రిలీజ్ చేస్తామన్నారు. 372 ఏ.ఇ.ఇ. పోస్టులకు మాత్రం మరొకసారి ఇంటర్వ్యూకు పిలవాలి కాబట్టి అది గవర్నర్ గారి నిర్ణయం మీద ఆధారపడి ఉంది. ఏదేమైనప్పటికి, ఇప్పటికే 572 పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తి అయ్యాయి. మిగిలిన పోస్టులకు త్వరలో డెప్యుటేషన్ మీద తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. పోయిన వేసవిలో ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండడానికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు, ఆ శాఖ అధికారులు, మేము కూడా కూర్చొని మండలానికి ఒక ఇంజనీరు చొప్పున 1099 మండలాలకు కేటాయించడం జరిగింది. మిగిలిన పోస్టుల భర్తీకి కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది కాబట్టి తొందరలోనే మిగిలిన పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేసుకొంటామని తెలియచేస్తున్నాను. వాస్తవంగా ఇది క్రొత్త డిపార్ట్‌మెంట్ కాబట్టి సభ్యులందరూ జాలి చూపించాలి. ఈ డిపార్ట్‌మెంట్‌కు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా, ప్రతి వ్యక్తికి రక్షిత మంచినీటిని త్రాగించాలనే ఉద్దేశ్యంతో రాజశేఖర రెడ్డి గారు ఈ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. తొందరలోనే ఈ పోస్టులన్నీ భర్తీ చేసి పూర్తి సామర్థ్యంతో ప్రజలందరికి రక్షిత మంచినీరు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా, గౌరవ సభ్యులు క్వాలిటీ కంట్రోల్ గురించి అడిగారు. క్వాలిటీ కంట్రోల్ వింగ్‌ను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ.11.30

శ్రీ ఎస్. జగదీశ్వర రెడ్డి (మహబూబ్‌నగర్) : రాష్ట్రప్రభుత్వం గ్రామీణ నీటి పారుదల సరఫరాకు చాలా ప్రాధాన్యతనిచ్చి ఎన్నో నిధులను ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా, వరల్డ్‌బ్యాంకు వంటి సంస్థలు కూడా గ్రామీణ నీటిపారుదల శాఖకు ఎన్నో నిధులను మంజూరు చెయ్యడం జరిగింది. అయితే, ఈ శాఖలో సిబ్బంది కొరత వల్ల ఆశించినటువంటి ఫలితాలను సాధించలేకపోతున్నాము. అయితే, ఇంతకుముందు మంత్రిగారు A.P.P.S.C. ద్వారా పోస్టులను భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం . తొందరగా సిబ్బందిని నియమించి రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నాము.

**<u>VACANT POSTS IN RURAL WATER SUPPLY DEPARTMENT</u>**

Q. No. 28 (4441)

SRI POTLA NAGESWAR RAO (KHAMMAM), SRI Y.V.B. RAJENDRA PRASAD, SRI ARIKALA NARSA REDDY (NIZAMABAD);

Will the Minister for Rural Development, NREGP be pleased to state:

a) Whether any irregularities and misuse of NREGS grants have been identified by Social Audit Teams and other Enquiry Agencies in the State?
b) If so, the District-wise findings of such enquiries?
c) Grant sanctioned, released and spent in each district? and
d) Action taken against the concerned together with the amounts recovered, if any?

MINISTER FOR RURAL DEVELOPMENT, IKP, PENSIONS, SSHGs & MGNREGP (SRI V. VASANTH KUMAR)

a) Yes, Sir.
So far 52,556 irregularities have been detected by the social audit teams in the state.

b) Statement showing the District wise breakup of the irregularities detected by the Social Audit teams is placed on the Table of the House.

c) An amount of Rs.13,179.00 Crores was sanctioned and released to the 22 Districts implementing MGNREGS, out of which an amount of Rs.12245.00 Crores has been spent so far. The District wise details are placed on the Table of the House. (Statement-II).

d) As per the Social Audit findings, 4,664 functionaries were dismissed, 299 Officials were suspended, 641 police cases/ FIRs were booked. Departmental enquiries were initiated against 1671 officials, and Rs.13.29 Crores of misappropriated amount has been recovered

Statement showing the District-wise Break-up of Irregularities detected by Social Audit Team to the Q No. 48 (4441) of Clause (b)

| S.No | District Name | No. of Irregularities |
|---|---|---|
| 01. | Adilabad | 1895 |
| 02. | Anantapur | 6345 |
| 03. | Chittoor | 5879 |
| 04. | East Godavari | 1351 |
| 05. | Guntur | 675 |
| 06. | Karimnagar | 1761 |
| 07. | Kadapa | 4061 |
| 08. | Khammam | 889 |
| 09. | Kurnool | 3022 |
| 10. | Krishna | 664 |
| 11. | Mahaboobnagar | 3469 |
| 12. | Medak | 1338 |
| 13. | Nalgonda | 6283 |
| 14. | Nizamabad | 2524 |
| 15. | Prakasham | 644 |
| 16. | Rangareddy | 490 |
| 17. | Srikakulam | 1825 |
| 18. | S.P.S.Nellore | 1242 |
| 19. | Vizianagaram | 1808 |
| 20. | Visakhapatnam | 2033 |
| 20. | Warangal | 1897 |
| 21. | West Godavari | 2461 |
| | TOTAL | 52556 |

Statement-II to the Q No. 48 (4441) of Clause (c)

| S.No | District | Total funds released | Expenditure |
|---|---|---|---|
| 01. | Adilabad | 672.25 | 671.00 |
| 02. | Anantapur | 907.50 | 863.00 |
| 03. | Chittoor | 728.08 | 699.00 |
| 04. | Kadapa | 668.02 | 647.00 |
| 05. | Karimnagar | 742.09 | 715.00 |
| 06. | Khammam | 655.12 | 654.00 |
| 07. | Mahaboobnagar | 851.59 | 796.00 |
| 08. | Medak | 636.14 | 604.00 |
| 09. | Nalgonda | 728.01 | 698.00 |
| 10. | Nizamabad | 653.64 | 629.00 |
| 11. | Ranga Reddy | 353.87 | 327.00 |
| 12. | Vizianagaram | 714.67 | 689.00 |
| 13. | Warangal | 734.79 | 716.00 |
| 14. | East Godavari | 620.02 | 578.00 |
| 15. | Guntur | 214.60 | 186.00 |
| 16. | Kurnool | 757.27 | 707.00 |
| 17. | Nellore | 337.76 | 331.00 |
| 18. | Prakasham | 418.73 | 415.00 |
| 19. | Srikakulam | 593.96 | 583.00 |
| 20. | Krishna | 155.83 | 130.00 |
| 20. | Visakhapatnam | 380.68 | 376.00 |
| 21. | West Godavari | 249.04 | 231.00 |
| | APSEGF A/c | 404.93 | |
| | TOTAL | 13178.59 | 12245.00 |

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఒక్క ఉపాధి హామీ తప్ప గ్రామాలలో ఖర్చు పెట్టడానికి నిధులు ఏమీ లేవు. రూ. 12,200 కోట్లు ఇప్పటివరకూ ఖర్చు పెట్టినట్లు చెబుతున్నారు. ఇందుకు గాను, మీరు ఏ పాటి ఆస్తులు సృష్టించగలిగారు? అవి ఉత్పాదకతను పెంచే విధంగా చేయబడినవా లేదా? కర్నూలు జిల్లాలో రూ. 116కోట్ల మేరకు ఉపాధి హామీ పథకం డబ్బులు దుర్వినియోగం కాబడ్డాయి. దానికి గాను రూ. 8 కోట్లు రికవరీ చేయడమైనది. కర్నూలు జిల్లామీద ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రేమేమో తెలియదు గానీ, ఉపాధి హామీ పథకం విషయమై రెండు సార్లు రాష్ట్రపతి అవార్డులు రావడం జరిగింది. రూ. 116 కోట్లు దుర్వినియోగం అయినటువంటి జిల్లాకి, రూ. 8 కోట్లు రికవరీ చేసిన జిల్లాకి ఎందువల్ల వచ్చిందో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. ఉపాధి హామీ చట్టంలోని 13,16 సెక్షన్ల ప్రకారం గ్రామాలలో సర్పంచులే పనులను నిర్దేశించాలి అని నిర్దేశిస్తే, రాష్ట్ర ప్రభుత్వం జి.వో. 41 ద్వారా దీనిని శాసన సభ్యులు, ఎమ్‌పిటిసిలు, జడ్‌పిటిసీలు, ఎమ్‌పిపిలు పనులను కేటాయింపు చేసుకుంటున్న మాట వాస్తవమేనా? పనులు జరిగాయా లేదా అనేది మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, పదమూడువేల కోట్లు రూ.లు అయిందని చెప్పారు. అది ఎప్పటినుండి ప్రారంభమయిందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే, 52 వేల కేసులు ఇర్రెగ్యులారిటీలపై బయటపడ్డాయని అన్నారు. అందుకు సంబంధించిన మొత్తం ఎంత? రూరల్ డెవలప్ మెంట్ శాఖ వారు ఇచ్చిన జీ.వో. 231, తేదీ, 24.7.2009 న చాలా స్పష్టంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద్ర వేయబడే రోడ్లు, డ్రైన్ల 'WBM, Road Connectivity to S.C./S.T. Habitations and other un-connected habitations". అని చెప్పడం జరిగింది. 'While selecting the habitation to be connected, habitation with higher population shall be given priority" అని స్పష్టంగా జి.వోలో ఇవ్వడం జరిగింది. కానీ, తూర్పుగోదావరి జిల్లా తాళ్లరేవు మండలంలో, చొల్లంగి గ్రామ పంచాయతీలో రూ. 39 .50 లక్షల రూపాయలతో ఒక రోడ్డును శాంక్షన్ చేసి పని పూర్తి చేశారు. మంత్రిగారు ఇచ్చిన జీ.వో.కి వ్యతిరేకంగా ఆ రోడ్డును ఏ రకంగా శాంక్షన్ చేయడం జరిగింది? ఇందాక గౌ. సభ్యులు చెప్పినట్లు జీ.వో. 41 ప్రకారం సర్పంచులు ఆ పనులను చేయవలసి ఉంది. కానీ, సర్పంచులకు తెలియకుండా ఆ పనులను చేపట్టినట్లు, సంబంధిత సర్పంచి, జడ్‌పిటిసి లిఖిత పూర్వకంగా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అది ఏ రకంగా జరిగింది? అయితే, రూ.39.50 లక్షలు జిల్లా పరిషత్ కాంపోనెంట్ నుండి శాంక్షన్ చేశారు. ఆ సాక్ష్యాలతో సదరు మండలానికి చెందిన జడ్‌పిటిసి కి ఇది శాంక్షన్ అయినట్లు తెలియదు. అదేమంటే డిఎఫ్‌వో అడిగారు, కలెక్టరు చెప్పారు, అందుకని శాంక్షన్ చేశామని అంటున్నారు. మంత్రిగారు ఇచ్చిన జీవో లో స్పష్టంగా District Collector will obtain proposal for road connectivity project through the Zilla Parishad, which is approved and identified by the Zilla Parishad General Body, అని చెప్పడం జరిగింది. ఆ జడ్‌పిటిసికి తెలియకుండా ఎలా శాంక్షన్ అయింది? ఇప్పుడు మంత్రిగారు ఇచ్చినటువంటి లిస్టులో ఈ ఇర్రెగ్యులారిటీ ఉన్నదా? లేదా? అయితే, దీని మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఎంతమందిని శిక్షించారనేది మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : ఎన్‌ఆర్‌ఇజిపి పథకంలోని బెనిఫిషరీలందరికీ పోస్టల్ అకౌంట్స్ ఓపెన్ చెయ్యమని ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. ఇప్పటివరకూ రాష్ట్రంలో అందరికీ పోస్టల్ అకౌంట్స్ ఉన్నాయా? లేదా? లేకపోతే ఎప్పటిలోగా చేస్తారు?

MR. CHAIRMAN: When Hon'ble Speaker of Bihar visited here, I went and called him. He was telling his experiences in the presence of our Speaker and the Hon'ble Minister was also there.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు నాగేశ్వరరావు మాట్లాడుతూ, 12వేల కోట్ల విషయంలో ఏ విధమైన ఆస్తులు ఉన్నాయని అడిగారు. ఈ విషయమై మా శాఖనుండి పూర్తి వివరాలతో ఒక బుక్‌లెట్‌ను ప్రింట్ చేయడం జరిగింది. దానిని గౌరవ సభ్యులకు పంపడం జరుగుతుంది. MI tanks distillation and restoration కొరకు Rs.1924 crores 18,131 number of tanks కి ఖర్చు చేయడం జరిగింది. సుమారు గా ఏడు లక్షల ఎకరాల ల్యాండ్ డెవలప్‌మెంట్‌కి రూ. 1,051 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 13,038 ఎకరాలలో రూ. 602 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఆరు లక్షల డెబ్బై వేల ఎకరాలలో సిల్టేషన్‌కి సుమారు రూ. 301కోటి రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

ఉ. 11.40

నదీ పరీవాహక ప్రాంతాలలో సుమారుగా 1,08,358 Kilometers feeder channel works రూ. 487 కోట్ల 60 లక్షలతో చేపట్టడం జరిగింది. హార్టికల్చర్ డెవలప్‌మెంట్‌లో భాగంగా 4,52,000 ఎకరాలకు రూ.362 కోట్లు వ్యవసాయ శాఖకి convert చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. Mini percolation tanks సుమారుగా 84,709 No's, 169 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగింది. Percolation Tanks 9,312 No's, 69కోట్ల 89 లక్షల రూపాయలతో చేపట్టడం జరిగింది. Farm Points – 75, 752 No's – Rs.136 crores ; Strong Bund 3,75,000 acres – 168 crores; Roads Connectivity -4,893 km – 467 crores of rupees . Restoration and digging of Wells 20,000 No. of wells – 1400 crores of Rs. 45,667 km – 274 crores of rupees, Diversion of Drains 37,958 km – 246 crores of rupees; Filling water-logged areas 54,637 acres – 54 crores of rupees. తరువాత కర్నూలు గురించి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, రూ.116 కోట్లు అవినీతి జరిగిందని వారు అంకెలు చెపుతున్నారు కానీ, అది సత్య దూరం. కర్నూలులో రెండు కోట్ల 49 లక్షల రూపాయల Financial Irregularities, Social Audit ద్వారా బయటపడింది. దానిలో రూ.56 లక్షల వరకూ రికవరీ చేయడం జరిగింది. దాదాపు 22.25 శాతం రికవరీ జరిగింది. మిగిలిన వారిమీద Revenue Recovery Act was invoked, Criminal Cases file చేయడం జరిగిది. కర్నూలులో the action taken was taken against 2 P.Os, 4 – APOs, 58 Filed Assistants, 1-Computer operator, 3-Technical Assistants 737 మేస్త్రీల మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. తరువాత సెక్షన్ 13, 16 గురించి గతంలో చాలా వివరంగా ఈ హౌస్‌లో చెప్పాను. జీవో ఎం.ఎస్.నెం. 41 గురించి ఎన్నిసార్లు హౌస్‌లో చెప్పినా దీనిని politically motivated గా డైవర్ట్ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఈ రాష్ట్రంలో చేపట్టబడిన పంచాయతీ రాజ్ కన్వర్‌జెన్సీలో ఏ రోడ్డు కార్యక్రమం కూడా without a Resolution of the Gram Panchayat, it will not be executed. స్పెసిఫిక్‌గా చొల్లంగి గ్రామ పంచాయతీ మీద కొన్ని పత్రికా యాజమాన్యాలు కక్షగట్టి అవాస్తవాలు కొన్ని నా మీద ఆపాదించే కార్యక్రమాలు చేస్తూ ఉంటే, దాని నుండి పొలిటికల్ మైలేజ్ పొందడానికి అపోజిషన్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. చొల్లంగి అనే గ్రామంలో రోడ్డు వేశారని, అదేదో నాకు వ్యక్తిగతంగా సంబంధం ఉండి, నేను వేయించుకున్నట్లు మాట్లాడుతున్నారు. దాని బాపతు రికార్డును అంతా కూడా నేను లీగల్ నోటీసుతో పంపించడం జరిగింది. Already, it is in the process of Criminal Defamation case. ఇది జెడ్.పి.పి. కాంపొనెంట్‌తో D.F.O., Wild Life Sanctuary ఆయన నాతో, ఈ మధ్యన ఎక్కువ మంది సందర్శకులు రావడం అయ్యింది, కావున మాకు ఇక్కడ Wooden Bridges ఎక్కువ అవసరం ఉందని చెప్పి వ్రాస్తే, జెడ్.పి.పి.

కాంపోనెంట్‌లో with the Zilla Parishad's Resolution, the Collector gave administrative sanction. ఇవన్నీ సర్పంచికి తెలియదు, మా దగ్గర రికార్డు ఉందని, సర్పంచుల పేరు మీద పంచాయతీలో తీర్మానం జరిగిందని, సర్పంచ్‌ని execute చేయడానికి ఆథరైజేషన్ జరిగింది. సర్పంచ్ అతని పేరు మీద ఆంధ్రా బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయడం జరిగింది. The entire record will be sent for your kind perusal. But, repeatedly, the Members of Opposition Party are trying to malign me, politically, on and off and I am sending the entire record by afternoon today. ఇందులో ఏ రకంగా సంబంధం లేకపోయినా, ప్రొసీజరల్‌గా ఎక్కడా డిఫెక్ట్ రాకుండా, whatever mentioned in the G.O. was scrupulously followed and that was with the knowledge of the Z.P.T.C. there. జిల్లా పరిషత్‌లో వీటిమీద తీర్మానం జరిగింది, దీనికి కలెక్టర్ శాన్‌క్షన్ ఇచ్చారు. ఎగ్జిక్యూషన్‌కి సంబంధించి ఆ గ్రామ సర్పంచ్ అకౌంట్ ఓపెన్ చేసినప్పటికీ కూడా ఈ రకంగా మాట్లాడుతుంటే, అంటే అక్కడ అపోజిషన్ పార్టీల వల్ల elected representatives ఉంటే, వాళ్లు పొలిటికల్‌గా ఏదో ఒక రకమైన అభాండాలు వేస్తుంటే, వాటిని పట్టుకుని గౌరవ సభ్యులు ఇక్కడ ఎవరినో ఒక మంత్రిని కించపరిచే విధంగా చేయడం సబబు కాదని చెబుతున్నాను. అధ్యక్షా, I am sending the entire record to you, Sir, within next one hour.

MR. CHAIRMAN : I am going to Next Question.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : బెనిఫిషరీలకు పోస్టాఫీసులలో అకౌంట్....

Sri V. VASANTH KUMAR: All the beneficiaries and all the job card holders వాళ్ల పేర్ల మీద ఇప్పటికే పోస్టాఫీసులలో అకౌంట్లు ఓపెన్ చేయడం జరిగింది.

Q No. 29 (4122)

MR. CHAIRMAN: LCQ No. 29 (4122) is postponed at the request of the Member.

## CORRUPTION IN T.T.D

Q. No. 30 (4419)

SRI BODAKUNTI VENKATESWARLU (ASSEMBLY), SRI Y.V.B. RAJENDRA PRASAD, SRI POCHIM REDDY SUBBA REDDY (ANANTHAPUR, KADAPA, KURNOOL);

Q. No. 30 (4419) is clubbed with short discussion on TTD. Hence, the question is deemed to have been answered)

Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that TTD Vigilance Wing has pointed out many irregularities in the affairs of the TTD since 2006 including sale of Seva Tickets upto 2060;

b) If so, the details of the report and whether a copy be placed on the Table of the House; and

c) steps taken to curb the irregularities in the administration and to protect the credibility of the temple?

MINISTER FOR ENDOWMENTS (SRI GADE VENKATA REDDY):

a) Yes, Sir.

b) Discrete enquiries were conducted by the Vigilance Wing of TTD for the missing of Gold Dollars and irregularities in allotment of Arjitha Seva Tickets.
In respect of missing of Gold Dollars, Government have entrusted the case to Dr. Subhrendru Bhattacharya, IAS, Member, Commissioner of Inquiries, for conducting regular enquiry and report, which is awaited.
In respect of Arjitha Seva Tickets, the Executive Officer, Tirumala Tirupati Devasthanams, Tirupati has handed over all the connected records to the Additional Superintendent of Police and Regional Vigilance & Enforcement Officer, Tirupati, for thorough probe in to the matter. The report is awaited.

c) i) the employees, who are working in focal point for more than 2 years were transferred.

ii) CCTV Cameras were installed in all major temples of TTD including Kalyana Katta Complex, Laddu Tickets issue counter, Vaikuntam Queue Complex-I & II etc.

iii) Seeghra Darshanam was introduced on payment of Rs.300/- by which the intended pilgrims can go directly for Darshan through Vaikuntam Queue Complex to avoid dalari System and black marketing of Darshan Tickets.

iv) Display boards were installed in the accommodation allotment counters, indicating the availability of accommodation.

v) To avoid irregularities in advance booking of Seva Tickets, the system of photo identity proof has been introduced. All the bulk bookings of Vastram, Abhishekam, Thomala and Archana Seva tickets made in one name were cancelled and decided to allow one Vastram Ticket, five for other Arjitha Sevas in a year in the name of one person. With introduction of Identity proof to be produced by the pilgrims, possibility of impersonation is curtailed.

MR. CHAIRMAN: We have completed all the questions. After the tea break, I will take up the short discussion on T.T.D. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.45 a.m., for fifteen minutes tea break)

మ. 12. 20

(టీ విరామానంతరం సమావేశం తిరిగి మ. గం. 12.25నిలకు ప్రారంభమయింది)

(గౌరవ చైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ దాచూరి రామిరెడ్డి ః అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి.

<u>సభా కార్యక్రమం</u>

<u>**i)** శ్రీకృష్ణదేవరాయల ఉత్సవంలో ప్రోటోకాల్ అమలు గురించి</u>

SRI S. INDRASAIN REDDY: Chairman, Sir, with your kind permission I would like to present this petition in connection with breach of privilege caused not only to the Members of this august House but also to the Chair and I request you kindly to examine the same tomorrow itself.

శ్రీ కె. దిలీప్‌కుమార్ : అధ్యక్షా, దయచేసి దీనిపైన యాక్షన్ తీసుకోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, మాకు అర్థం అవుతోంది ఏమిటంటే, నిన్న జరిగిన శ్రీకృష్ణ దేవరాయల వారికి సంబంధించిన ఫంక్షన్‌లో ఇన్విటేషన్ లేదనీ, సిట్టింగ్ ఎరేంజ్‌మెంట్స్ లేవనే అభిప్రాయంతో ఇందాక చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ సందర్భంలో ఇక్కడే ఉన్నారు. వారు ఖచ్చితంగా చెప్పారు. ఏదన్నా పొరబాటు జరిగింది వాస్తవం కావచ్చు. దానిని రెక్టిఫై చేయడానికి the Hon'ble Chief Minister has already intervened into this subject and assured this House that he would speak to the concerned officials and ensure that such type of lapses would not be repeated in future. అని ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత దాని విషయంలో గట్టి పట్టుబట్టి, ప్రివిలేజ్ మోషన్ లేకపోతే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ లేకపోతే కంటెమ్ట్ అనేది ఎంతవరకు సమంజసం అనే విషయం వారిని ఆలోచించాలని కోరుతున్నాను. సభ్యులు, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానంతో తృప్తిపడలేదు. తరువాత పిలిచి మాట్లాడుతామని అన్నారు కాబట్టి పునరాలోచించాలని పెద్దలను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఏదన్నా ప్రభుత్వ కార్యక్రమాలు జరిపేటప్పుడు కొన్ని పద్ధతులు ఉన్నాయి . ఆ పద్ధతులు, ప్రోటోకాల్, రూల్స్ పుస్తకాలలో ప్రింట్‌చేసిన కాగితాలు కేవలం చదువుకోడానికే తప్ప, ప్రయోజనం లేని పద్ధతిలో తయారవుతోంది . అమలు జరగడంలేదు . నిన్న జరిగిన ఫంక్షన్ ఇన్విటేషన్స్ వరకు చర్చ జరిగింది . అసలు వేదికపైన కూర్చున్నవారు ఎవరు ? వేదికముందు కూర్చున్నవారు ఎవరు ? వేదికపైన అధికారులు కూర్చుని, శాసనమండలి అధ్యక్షులు ముందు కూర్చునే పద్ధతి వస్తే ప్రభుత్వం సభా సంప్రదాయాలు ఎక్కడ పాటిస్తున్నది ? మనం కొన్ని నిబంధనలు కాపాడాలి, చట్టసభలను గౌరవించాలి . దానికి ఒక పద్ధతి ఉంది . ఆ సిస్టం ప్రకారం ఏర్పాట్లు చేయలేదు . ముందుగా జిఏడి సిట్టింగ్ ఏర్పాట్లు చూసుకోవాలి . వారుమటుకు వేదికమీద కూర్చున్నారు . అటువంటి పరిస్థితి ఉంటే ఆహ్వానించడం దేనికి ? ఇన్విటేషన్ పంపి, అగౌరవపరిచే పరిస్థితి రావద్దు . మేము బలవంతంగా మమ్మలను గౌరవించండి అని చెప్పుకోవాలా ? దయచేసి తమరు ఈ బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్‌ను అంగీకరించాలని కోరుతున్నాము . అధ్యక్షులవారికి మేమంతా నోటీసు ఇచ్చాము . దీనిని ఎడ్మిట్‌చేసి, విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను .

మ.12.30

శ్రీ గాదె వెంకటరెడ్డి : ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ విషయంలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. సభ్యుల యొక్క గౌరవం కాపాడవలసిన బాధ్యత వుంది. నేను కూడా పైన కూర్చున్నాను. చైర్మన్ గారు క్రిందన కూర్చోవడం చూసి నాకు చాలా బాధ కలిగింది. కొన్ని పొరపాట్లు జరిగాయి. ఇటువంటి పొరపాట్లు ముందు ముందు జరగకుండా చూస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత ఈ విషయంలో ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం ఎంత వరకూ సమంజసమో ఆలోచించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR. CHAIRMAN: I am satisfied with the reply given by the Minister for Endowments.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : సర్, మీరు శాటిస్‌ఫై అయ్యారు కాని మేము శాటిస్‌ఫై కాలేదు. సాక్షాత్తు చైర్మన్ గారికే గౌరవం లేకపోతే మాకేం గౌరవం వుంటుంది? స్వయంగా మంత్రి గారే ఆయన చాలా బాధ పడ్డానని అంటున్నారు. ఇంత అన్యాయం జరుగుతూ వుంటే మీరు ఎట్లా శాటిస్‌ఫై అవుతారు ?

మిస్టర్ చైర్మన్ : మీరు ట్రెజరీ బెంచెస్‌లో ఎందుకు వున్నారు? Dadi Veerabhadra Rao garu, I will talk to you and take a decision.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, తమరు శాటిస్‌ఫై అయ్యానని చెబుతున్నారు. కాని సభ శాటిస్‌ఫై కాలేదు. ఇందులో మీకు సంబంధించిన ఇస్యూ వుంది కాబట్టి మీరు ఈ మోషన్‌ను అడ్మిట్ చేయడానికి మొహమాట పడుతున్నారు కాబట్టి ఈ జరిగిన సంఘటనకు ఎవరైతే బాధ్యులు వున్నారో వారికందరికీ సభ తరపున ఒక వార్నింగ్ ఇస్తూ ఒక తీర్మానం చేయండి, మేము యాక్సెప్ట్ చేస్తాము.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: Nothing will go on record. నాగేశ్వర్ గారూ మనది పెద్దల సభ. What was discussed in the august House is enough. The message has already gone to the Chief Minister. This message is very strong and sensible. Please, believe me and leave the matter to me. I will take a decision in the matter.

శ్రీ మహ్మద్ జానీ : అందరి తరపునా చైర్మన్ గారు తాను శాటిస్‌ఫై అయ్యానని చెప్పిన తరువాత మనం ఏమీ చేయలేము.

MR. CHAIRMAN: The message has gone to the Chief Minister that is enough. Don't create any new precedent. Please, try to understand me.

శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి : సర్, మంత్రి గారు చెప్పిందీ, వారు చెప్పింది, ఇవన్నీ please, forward to the Hon'ble Chief Minister. Let the Hon'ble Chief Minister take a decision.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, మీ ఇన్‌వాల్వ్‌మెంట్ అనేది యాదృచ్ఛికం. I accept the feelings of the Hon'ble Chief Minister and also Mr.G.Venkat Reddy. ఇక్కడ మీరూ, మేము శాటిస్‌ఫై కావడమనేది కాదు. Let it be submitted and take your decision. Let it go on record. We have signed and the same was submitted to you Sir.

MR. CHAIRMAN: I will talk to the concerned and close the matter.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, వారు ఆ పేపర్ మీద ఇచ్చింది తీసుకోండి.

MR. CHAIRMAN: Okay, it is on record.

శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి : సర్, అసలు అక్కడ ఏమి జరిగిందంటే, how can an officer sit before His Excellency President of India when the prominent leaders are sitting down? How it has happened? దాని మీద కూడా గాదె వెంకట రెడ్డి గారు స్పందించాలి.

SRI GADE VENKATA REDDY: Don't make the issue more complicated. The Hon'ble Chief Minister is contacted and he is very particular about it. The Hon'ble Chief Minister also admitted that there was a lapse and he will take necessary action against the concerned. The Leader of the House has already pointed out the issue and there is no need of further discussion in the august House on this subject.

MR. CHAIRMAN: Okay, let us leave the matter.

**ii) అసెంబ్లీ ప్రాంగణంలో కీ.శే. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి చిత్రపట ఆవిష్కరణ గురించి**

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, నిన్న శాసన సభా ప్రాంగణంలో మన దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా వారి చిత్రపటావిష్కరణ జరిగింది. ఇది కొత్తగా పెట్టిన సాంప్రదాయంగా మనకు కనిపిస్తోంది. ప్రత్యేకించి, వారి మీద మాకు గౌరవం వుంది. శాసన పరిషత్ పునరుద్ధరణకు తగిన శ్రద్ధ తీసుకుని పని చేసిన ముఖ్యమంత్రిగా ఆయన మీద మాకు అపారమైన గౌరవం వుంది.

SRI GADE VENKATA REDDY: Chairman Sir, I am on the point of Order. The issue was happened in the Legislative Assembly with the prior permission of the Hon'ble Speaker. The portrait of Late Dr.Y.S.Raja Sekhara Reddy, former Chief Minister was unveiled. Whether this august House has got the *locus standi* to discuss the discretionary powers of the Hon'ble Speaker of the Legislative Assembly?

శ్రీ దాడి వీరభద్రరావు : నిన్న ఛెయిర్ నుంచి ఒక అనౌన్స్‌మెంట్ చేయడం జరిగింది, ఒక బులెటిన్ కూడా రిలీజ్ చేయడం జరిగింది. This is a combined function అని, కౌన్సిల్ మెంబర్స్ కూడా అటెండ్ కావాలని చెప్పారు.

SRI KANNA LAKSHMI NARAYANA: Are you questioning the Chair?

శ్రీ దాడి వీరభద్రరావు : అందుచేత, we have got every right. సర్, ఆ పటాన్ని తీసివేయమని చెప్పడం లేదు. మనకు అనేక మంది ముఖ్యమంత్రులు వున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు గారు, బూర్గుల రామకృష్ణారావు గారు, నీలం సంజీవరెడ్డి గారు వంటి ముఖ్యమంత్రులు చాలా మంది వున్నారు కాబట్టి వారి చిత్రపటాలు కూడా శాసన సభా ప్రాంగణంలో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, ఇది ప్రిసిడెంట్ కాదు. కాసు బ్రహ్మానందరెడ్డి గారి చిత్రపటం వుంది, టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటం వుంది. It is not a new precedent. వారు తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో వున్నారు. మీరు ఎన్.టి. రామారావు గారిని అవమానపరచి ఆయన నుంచి పవర్ అయితే ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు కాని ఆయన ఫొటో పెడతామని ఎప్పుడైనా చెప్పారా? చెప్పలేదు, ఆయన ఫొటో పెట్టుకోలేదు. మీరు కావాలనే ఆయన ఫొటో పెట్టుకొలేదు. ఇక్కడ జరిగిన విషయం ఏమిటంటే, ఒక

రాష్ట్ర ముఖ్యమంత్రి, తన వ్యక్తిగత పనుల మీద కాకుండా, ప్రజా సమస్యల మీద రచ్చబండ కార్యక్రమానికి వెళుతూ దురదృష్టవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోయారు. దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. మీరు ఎట్లాగూ పెట్టుకోలేకపోయారు. ఆయన నుంచి పవర్ అయితే లాక్కోగలిగారు కాని కనీసం ఆయన ఫొటోను పెట్టుకోవాలనే ఆలోచన కూడా రాలేదు. ఇప్పుడెవరేమి చేస్తారు ?

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు. అనవసరంగా నేను డిస్‌ప్యూట్ చేస్తున్నాను అనే ఫీలింగ్ వారు తీసుకొస్తున్నారు.

( అంతరాయం )

నేను డిస్‌ప్యూట్ చేస్తే కదా కోట్ చేయడానికి, నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు.

మ.12.40

రెండవ విషయం, రాష్ట్రానికి సేవ చేసిన ముఖ్యమంత్రుల ఫోటోలు పెడితే బాగుంటుందనే ఆలోచన ఆ రోజు వారికి వచ్చింది. అది బాగానే ఉంది.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు రాష్ట్రానికి సేవ చేసి చనిపోయిన ముఖ్యమంత్రుల ఫోటోలు అని మాట్లాడసాగారు )

( అంతరాయం )

ఎవరయినా చనిపోక తప్పదు. అందరం అక్కడికి వెళ్లవలసిన వారమే. ఆ రోజు ఎన్.టి. రామారావుగారి ఫోటో పెట్టాలనే ఆలోచనని తెలపకపోవడానికి కారణం ఏమిటంటే, అప్పుడు ముఖ్యమంత్రుల ఫోటోలు శాసనసభలో పెట్టే సంప్రదాయం లేదు. కాబట్టి అప్పుడు పెట్టదలచుకోలేదు. పెట్టాలంటే అందరి ముఖ్యమంత్రుల ఫోటోలు పెట్టాలి కాబట్టి అప్పుడు మేము పెట్టలేదు. ఈ రోజు కూడా మేము డిమాండ్ చేసేది అదే. మనం మన వారందరికి వారసులం. శ్రీ బెజవాడ గోపాల రెడ్డి, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ నీలం సంజీవరెడ్డి గారు మొదలైన వారి అందరి ఫోటోలు పెట్టేందుకుగాను ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

(అంతరాయం)

వారి వారి జయంతి సందర్భంలో వారి వారి ఫోటోలు ఆవిష్కరించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(గౌ. సభ్యులు శ్రీ వై. శివరామిరెడ్డి కౌన్సిల్‌లో కూడా రాజశేఖరరెడ్డిగారి చిత్ర పటాన్ని ఆవిష్కరించాలని అనసాగారు)

మిస్టర్ ఛైర్మన్: శివరామిరెడ్డిగారూ మీరు మీ స్థానంలో కూర్చోండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు(అసెంబ్లీ) : కౌన్సిల్‌లో రాజశేఖరరెడ్డిగారి విగ్రహం పెట్టాలి. ఎందుకంటే వారే.....

MR. CHAIRMAN: Did you talk to me on this subject? None of you have talked to me on this subject.

శ్రీ బి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారికి ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేకమైన స్థానం ఉంది. రెండవది, మనం అంతా ఇక్కడ కూర్చున్నాము. ఇక్కడ లీడర్ ఆఫ్ ది అపోజిషన్ లేచి నిలబడి మాట్లాడుతున్నారంటే అది ఆయన వేసిన **(*)** అని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

**(*) Expunged as ordered by the Chair.**

(గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోమనండిఅని అనసాగారు)

మిస్టర్ ఛైర్మన్: మోహన్‌రెడ్డిగారూ, అందరూ, మీ, మీ, సీట్లో మీరు కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు: వారు అన్‌పార్లమెంటరీ పదాన్ని వాడారు. ఆయనకే (*)పెట్టారు. మాకు ఏమీ (*) పెట్టలేదు.

( అంతరాయం )

MR. CHAIRMAN: No mike to anybody.

డా. కె. నాగేశ్వర్ : శాసనమండలిని (*) పోలుస్తారా?

( అంతరాయం )

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: ఎల్.ఓ.పి.,గారు ఎన్నోసార్లు చెప్పారు. రాజశేఖరరెడ్డిగారి వల్లే కౌన్సిల్ వచ్చిందని అన్నారు. ఆయనే చెప్పారు.....

శ్రీ దాడి వీరభద్రరావు: ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడకు వచ్చి మనం బి.పి. పేషంట్లుగా ఉండరాదు.

(అంతరాయం )

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, (*) అంటే భేషరతుగా ఇచ్చేదని అర్థము...

మిస్టర్ ఛైర్మన్: ఇక్కడ బి.పి. పేషంట్స్‌గా ఉన్నారు. ఇచ్చేది ఏమిటి? మాట్లాడడానికి వచ్చారా, కొట్లాడడానికి వచ్చారా?

( అంతరాయం )

వారు క్లియర్‌గా చెప్పారు. ఎల్ఓపి.,గారు మాట్లాడేటప్పుడు డిస్ప్యూట్ ఏమీ లేదన్నారు. అక్కడికి ఆ మ్యాటర్ అయిపోయింది. ముఖ్యమంత్రుల చిత్రపటాల ఆవిష్కరణ గురించి మాట్లాడారు. కాసు బ్రహ్మానందరెడ్డిగారి విషయంలో, నాకు తెలిసినంతవరకూ సురేష్‌రెడ్డిగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు, ఈ విషయం కాసు కృష్ణారెడ్డిగారు మా ముందు పెట్టారు. నేను స్పీకర్‌గారితో మాట్లాడాను. తప్పకుండా వారి జన్మదినాన అంటే జూలై నెలలో వస్తుంది. ఆ రోజు చేద్దామని అందరూ సహకరించి చేశారు. ఆ రోజే ఏమని అనుకొన్నామంటే, మిగతా ముఖ్యమంత్రుల చిత్రపటాలను కూడా ఆవిష్కరణ చేయాలంటే, నేను ఏమన్నానంటే, ఏదయినా అకేషన్ ఉండాలి. జన్మదినాన చేయాలని అన్నాను.

( అంతరాయం )

నేను మాట్లాడేది రికార్డ్‌లోకి పోనివ్వండి. తప్పకుండా నేను ముఖ్యమంత్రిగారితో, స్పీకర్‌గారితో మాట్లాడి ఏమి చేయాలో సవ్యంగా చేయడం జరుగుతుంది. ఈ అంశాన్ని ఇంతటితో పూర్తి చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : కాసు కృష్ణారెడ్డిగారు రిక్వెస్ట్ చేశారని అన్నారు. On the request of Mr.Kasu Krishna Reddy only.

**(*) Expunged as ordered by the Chair.**

MR.CHAIRMAN: It is not a request. He suggested and he came to my chambers and I went to the Speaker's chambers. స్పీకర్‌గారికి వారు చెప్పారు. అప్పుడు శత జయంతి ఉత్సవం ఏ విధంగా చేయాలి? మనం అందరం కలసి చేయాలి, బాగా చేయాలని అనుకొని ఒకటి కాదు, రెండు సమావేశాలు స్పీకర్‌గారి ఛాంబర్స్‌లో పెట్టుకున్నాము.

Sri KANNA LAKSHMI NARAYANA: I am not disputing about the issue. Either it is a request or a suggestion. Somebody has represented. ఇక్కడ రిప్రజెంటేషన్ అనేది లేకుండా ఎలా? ఏదైనా రిప్రజెంటేషన్ ఉండాలి.

మిస్టర్ ఛైర్మన్: ఆ విషయం అంతా అయిపోయింది. ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏదయినా ఉంటే ముఖ్యమంత్రిగారితో మాట్లాడతాను. స్పీకర్‌గారితో మాట్లాడతాను. మేము ముగ్గురము కలిసి సవ్యంగా చేస్తాము. ఈ విషయాన్ని నాకు వదలివేయండి.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ వై. శివరామిరెడ్డి సెప్టెంబరు రెండవ తేదీన చేయాలిఅని అనసాగారు )

సెప్టెంబరు రెండవ తేదీ నాకు బాగా గుర్తు ఉంది. మాట్లాడదాము. మీరు మీ సీట్లో కూర్చోండి. ఇందాక వీరభద్రరావుగారు మాట్లాడుతూ ఏ విధమైన డిస్‌ప్యూట్ లేదనడం చాలా సంతోషం. పెద్దల సభకు తగిన గౌరవం ఉంది. ఆ రికార్డ్ అలాగే ఉంచండి. కాబట్టి మిగతా విషయాలు ముఖ్యమంత్రి, స్పీకర్ గార్లతో కలిసి మాట్లాడి సవ్యంగా చేస్తాను. మేము ముగ్గురం కలిసి చేస్తాము.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మేము తొడ గొట్టి గెలిచి వచ్చాము. వారు అన్న పదాన్ని వారు విత్‌డ్రా చేసుకోమనండి.

MR. CHAIRMAN: I will go through the record and it will be expunged from the record.

శ్రీ దాడి వీరభద్రరావు: దీనిలో ఒక విధాన నిర్ణయం ఉండాలి. ఎవరు రిక్వెస్ట్ చేశారనేది కాకుండా మనం ఒక విధాన నిర్ణయం తీసుకొని ఈ రాష్ట్రానికి సేవ చేసిన ముఖ్యమంత్రులందరి చిత్ర పటాలను ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ముఖ్యమంత్రి పదవిలో ఉండి ప్రజా సంక్షేమ కార్యక్రమానికి వెళుతూ దివంగతులయ్యారు, అటువంటి వారి చిత్రపటాలు పెట్టాలని అనసాగారు)

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఈ అంశానికి సంబంధించి ఎవరూ వ్యతిరేకం కాదు. ఇలా చేయడం చాలా సంతోషకరమైన విషయం. సురేష్‌రెడ్డిగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు , తమరు ఛైర్మన్‌గా ఉన్న ప్పుడు ప్రస్తావన వచ్చింది. ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవ చేస్తూ ఎవరయితే దివంగతులయ్యారో , ఆ ముఖ్యమంత్రుల చిత్రపటాలను ఆవిష్కరించే విషయంలో ఎటువంటి భిన్నాభిప్రాయం లేదు. తప్పకుండా ముఖ్యమంత్రిగారితో, స్పీకర్ గారితో మాట్లాడి మంచి సంప్రదాయాన్ని తీసుకువస్తే బాగుంటుంది. మేము దానిలతో ఏకీభవిస్తున్నాము. తప్పకుండా ఈ విషయంలో చొరవ తీసుకొని చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో కాంట్రావర్సీ అవసరం లేదు. ఇది (*)అనేది కాదు. కానీ ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. 1984వ సంవత్సరంలో శాసనమండలి రద్దు అయింది.

(*) Expunged as Ordered by the Chair.

మ.12.50

శాసన మండలి రద్దయిన తరువాత 2004కి ముందు మేం కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్స్ మ్యానిఫెస్టోలో కూడా శాసన మండలిని పునరుద్ధరిస్తామని చెప్పడం జరిగింది. చెప్పాం.. గెలిచాం.. అధికారంలోకి వచ్చాం.

మిస్టర్ ఛైర్మన్ : ఆ విషయాన్ని వదిలేయండి సార్. I have contributed. You have contributed. Everybody had contributed. Who had not contributed?

<u>అర్జీల సమర్పణ</u>

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల పాఠశాలు, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఇంత వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించి, అడ్మిషన్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభం కాలేదు. పాఠశాలలు తెరచి నెల రోజులు అయ్యింది. కోర్టు తీర్పులు గాని, ఇతర సంకేతిక ఇబ్బందులుగాని ఉంటే, తాత్కాలికంగా ఈ సంవత్సరం 4వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపధికగా ఆయా పాఠశాలలో ప్రిన్సిపాల్స్‌గా ఉన్న వారే మండల స్థాయి లేదా రెండు మండలాల స్థాయిలో మెరిట్‌ని నిర్ణయించి అడ్మిషన్లు జరపాలని కోరుతున్నాను. అదేవిధంగా, నవోదయ పాఠశాలలను దృష్టిలో పెట్టుకోకుండా మన రాష్ట్రానికి సంబంధించిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ఈ నెలాఖరుకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైంది.)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి :అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కీ.శే.డా.వై.యస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వికలాంగుల యొక్క సాధకబాధకాలను గుర్తించి, శ్రీమతి సునీతా లక్ష్మా రెడ్డి గారి అధ్యక్షతన వారి కొరకు ప్రత్యేకంగా ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ కొన్ని సిఫార్సులను చేసింది. ఆ చేసిన సిఫార్సులను ఇంత వరకు అమలు చేయలేదు. కాబట్టి, ఆ పోరాట సమితి తరపున ఇచ్చిన డిమాండ్లలో ముఖ్యంగా వారికి రూ.500/-, రూ.600/-, రూ.700/- పెన్షన్లను ఇచ్చే విషయం ఉంది. అలాగే, అత్యాచార, అవమాన కార్యక్రమాలు జరిగినటువంటి పరిస్థితులలో దానిని నిరోధించే చట్టాన్ని స్థానిక సంస్థలలో Co-option చేసుకునేటువంటి విషయాలను, అట్లాగే, బ్యాక్ లాగ్ పోస్టులను ఫిలప్ చేసే విషయాల మీద, వారు మీకు రిప్రజెంట్ చేయమన్నారు. మీరు as a Chairman గా దీనిని దృష్టిలో పెట్టుకొని, ఆ వికలాంగుల యొక్క హక్కులను రక్షించేటువంటి విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైంది.)

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the 38th Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2008-09, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the G.O.Ms. No.43, Industries & Commerce (Tex.) Department, dated 12-5-2010, as required under Section 6 of the Andhra Pradesh Relief undertakings (Special Provisions) Act, 1971.

కమిటీ నివేదిక సమర్పణ – నియమముల కమిటీ

SRI SINGAM BASAVA PUNNAIAH: Sir, I beg to present :

"A copy of the Report of the Committee on Rules, as required under Rule 257 (1) of the Ad-hoc Rules of Procedure and conduct of business in Andhra Pradesh Legislative Council."

MR. CHAIRMAN: Committee Report presented. Now, we will take up Bill.

ప్రభుత్వ బిల్లు

**2010,** ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (సవరణ) బిల్లు
(ప్రవేశపెట్ట బడింది)

I request the Minister to introduce the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010.

SRI SHILPA MOHAN REDDY (MINISTER FOR HOUSING): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010 be introduced."

MR CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010 be introduced."

The motion was carried and the Bill was introduced.

Now, we will take up short discussion on Tirumala Tirupati Devasthanams. చెప్పండి బాబు రాజేంద్ర ప్రసాద్ గారూ.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ః ఒక్క నిమిషం సార్. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామ పంచాయితీలో ఉన్న రోడ్డుకు సంబంధించి ఇందాక నేను మాట్లాడాను. మంత్రిగారికి సంబంధం ఉంది కాబట్టి, ఆ రికార్డ్స్ అన్నీ ...

మిస్టర్ ఛైర్మన్ ః రాజేంద్ర ప్రసాద్ గారూ.. ఆ విషయానికి సంబంధించిన రికార్డులను మంత్రిగారు నాకు pass on చేశారు. ఆ సమయంలో Leader of Opposition గారు నా దగ్గరే ఉన్నారు. వారు కూడా చూశారు. నాతో డిస్కస్ చేయమన్నారు. అవసరమైతే ఫ్లోర్ లీడర్లతో కూడా మీరు డిస్కస్ చేయవచ్చని వారు చెప్పారు. That I will pursue. Leave the matter to me.

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ ః ఫ్లోర్ లీడర్లతోటి ఒక సభా సంఘాన్ని వేయండి సార్.

MR.CHAIRMAN: I will talk with the Floor Leaders.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : నా దగ్గర రికార్డ్స్ ఉన్నాయి సార్. ఆ రికార్డులను మీకు పంపిస్తున్నాను. ఒక సభా సంఘాన్ని వేయండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : లేదు.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : మీరు ముందే లేదని చెబితే ఎట్లా సార్..

మిస్టర్ ఛైర్మన్ : అది కాదు రాజేంద్ర ప్రసాద్ గారూ.. ఏది జరుగుతుందో ఆ మార్గంలోనే నేను వెళ్లతాను. జరగని దానికి అనవసరమైన శ్రమ, టైం వేస్ట్ ఎందుకు? నేను ఫ్లోర్ లీడర్లతో మాట్లాడతానని చెప్పాను. Mr.Rajendra Prasad, pass on your record to me I will club this record with your record.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : సభా సంఘాన్ని వేయండి సార్.

మిస్టర్ ఛైర్మన్ : అదేమి అవసరం లేదు. Let us start short discussion on Tirumala Tirupati Devasthanams. శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి గారూ..

<u>లఘుచర్చ</u>

<u>**i) సేవా టికెట్ల అమ్మకం, స్థిరాస్తుల రక్షణ నిధుల వినియోగం, ప్రోటోకాల్‌ను పాటించుట, యాత్రికులకు అందిస్తున్న సౌకర్యాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానముల విధానంపై చర్చ**</u>

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (అనంతపుర్, కడప, కర్నూల్) : అధ్యక్షా...

మిస్టర్ ఛైర్మన్ : శివారెడ్డి గారూ.. ఒక్క విషయం గమనించండి. మనం డిస్కస్ చేయబోయే సబ్జెక్టు తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినది. అది చాలా ముఖ్యమైన, పవిత్రమైన అంశము. మనం ఎంతవరకు మాట్లాడితే అంత వరకు బాగుండి. మనం మాట్లాడేటువంటి భావనగాని, పదాలు గాని, భక్తులకు బాధ కలిగించ కుండా మనం సబ్జెక్ట్ మీద దృష్టిని కేంద్రీకరించి, ఆ విషయం మాట్లాడదాం. ఎందుకంటే, ఈ సబ్జెక్టు చాలా ముఖ్యమైనది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: అధ్యక్షా, ఆ రిపోర్టు బయట పెడితే ఆ సమస్య కూడా ఉండదు కదా!

మిస్టర్ ఛైర్మన్ : మీరు భక్తుల భావాలను దృష్టిలో పెట్టుకొని మట్లాడండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: ప్రశ్న అడిగినప్పుడే రిపోర్ట్ సబ్మిట్ చేస్తే, ప్రజలందరికీ విషయం తెలిసిపోతుంది.

మిస్టర్ ఛైర్మన్ : శివారెడ్డి గారూ.. సబ్జెక్టుకు సంబంధించిన అన్ని విషయాలు మీరు క్లుప్తంగా, నిర్భయంగా మాట్లాడండి. మాట్లాడేటప్పుడు దానికి సంబంధించిన నిజానిజాలు, సాక్షాలు అన్ని చెప్పవచ్చు. కాని, ఒక్క విషయాన్ని గమనించండి. ఒక పదాన్ని ఒక సమయంలో వాడితే ఒక రకంగా, మరొక సమయంలో వాడితే మరో రకమైన అర్థం వస్తుంది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: ఈ సబ్జెక్ట్ మీద మాట్లాడడానికే చింతిస్తున్నాను సార్.

శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి : ప్రశ్న వేశాం సార్, మాట్లాడడానికి మాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : అవకాశం ఇస్తాను ముందు కోర్చోండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం మనందరికీ తెలుసు, ఎంతో పరమ పవిత్ర పుణ్యక్షేత్రం. దేశ ప్రతిష్టతకు, గౌరవానికి, సాక్షాత్తు హైందవ ధర్మ సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీకగా ఉంది. కాని, గత 15 ఏళ్లుగా ఇటువంటి గొప్ప తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తమ రాజకీయ పునరావాస కేంద్రంగా, తమ అవసరాలను తీర్చే ఒక బంగారు బాతుగా, కొంత మంది నాయకులు, అధికారులు మార్చేసుకొని, పూర్తి స్థాయిలో అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడిన మాట వాస్తవం. ఆ విషయాలను మనం ప్రత్యక్షంగా ప్రతిరోజు న్యూస్ పేపర్లో చూస్తున్నాం. కేసుల రూపంలో కూడా మనం చూస్తున్న మాట వాస్తవం. ఏ విషయమైనా ఒక్కటి ఆలోచించండి. అది ఆర్జిత సేవలు కానివ్వండీ.. టికెట్ల విక్రయ విషయంలో కానివ్వండీ.. సభ్యులు ఇచ్చిన డూప్లికేట్ సిఫార్సు పత్రాల విషయం కానివ్వండీ.. ఆభరణాల దొంగతనం కానివ్వండీ.. అపహరణ కానివ్వండీ లేదా తాకట్టు పెట్టడం కానివ్వండీ.. ఎస్.వి ఛానల్‌లోని అక్రమాలు కానివ్వండీ.. regularization of posts కానివ్వండీ.. క్రొత్తగా చేసిన రిక్రూట్‌మెంట్స్‌లో కానివ్వండీ.. దేంట్లో చూసిన అవినీతి ప్రజ్వలిస్తున్న మాట వాస్తవమా? కాదా? అనే దానిని సభ్యులు ఆలోచించ వలసినదిగా నేను కోరుతున్నాను. ఎందుకంటే, సుమారు రూ.60 వేల కోట్ల విలువ చేసే ఆభరణాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్నట్లు అంచన. రోజుకి కోటి రూపాయల నగదుతోబాటు మూడు కేజీల బంగారం కూడా భక్తుల నుండి కానుకల రూపంలో దేవస్థానానికి వస్తుంది.

మ.1.00

రూ.1500 కోట్ల వార్షిక బడ్జెట్‌ను మనం తిరుమల తిరుపతి దేవస్థానంలో చూస్తున్నాం. అంతే కాకుండా ఇక్కడ కేవలం మనీ ఫ్యాక్ట్ కాదు. సంవత్సరానికి సుమారు రెండు కోట్ల మంది భక్తులు భక్తితో తిరుమలను సందర్శిస్తున్నారు. భక్తుల మనోభావాలను గాయపరచే విధంగా తిరుమలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టే బాధతో సంబంధిత విషయం మాట్లాడాల్సి వచ్చిందని తెలియజేస్తున్నాను. తిరుమలలో అసలు ఏయే అక్రమాలు జరిగాయనే దానికి మచ్చుగా కొన్ని మాత్రమే మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే, సేవా టికెట్లకు సంబంధించి గాని స్వామివారి ఆభరణాలకు సంబంధించి గాని ఆల్‌రెడీ ఎంక్వైరీ జరిగింది. దీని గురించి రమణకుమార్ గారి రిపోర్టు బయట పెట్టమని మేం ఎన్నోసార్లు అడగడం జరిగింది. మీరు సంబంధిత రిపోర్టును బయట పెడితే గనుక దీని గురించి చర్చించాల్సిన అవసరమే లేకుండా మీరే వెంటనే యాక్షన్ తీసుకుంటారు. కానీ, రిపోర్టును బయట పెట్టకుండా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గారిని

రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేశారంటే నిజంగా అవినీతి ఏ విధంగా జరుగుతుందన్నది మీరు ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

మచ్చుకు మనం కొన్ని విషయాలను తెలుసుకోవాల్సిన అవసరమున్నది. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి నగలు 1996 సంవత్సరానికి ముందు మిరాశీదార్ల ఆధ్వర్యంలో ఉండేవి. 1996 నుంచి 2006 వరకు కేవలం ఒక వ్యక్తి పది సంవత్సరాలు అతని గుప్పిట్లోనే పెట్టుకున్నారు, దీనికి సంబంధించిన లాకర్ తాళపుచెవులు కూడా రెండూ అతని దగ్గరే ఉండేవి. కనీసం అతను ఎటువంటి వ్యక్తి అన్నది కూడా ఆలోచించకుండా కొన్ని వేల కోట్ల రూపాయల విలువ చేసే ఆభరణాలను అతని కంట్రోల్‌లో ఉంచటం వల్ల ఆభరణాల చోరీకి అవకాశం కలిగిందనే మాట మీకు తెలియజేస్తున్నాను.

అదే వ్యక్తి డాలర్స్ స్కామ్‌లో మూడు వందల డాలర్ల అక్రమానికి పాల్పడ్డాడని అతని మీద, ప్రభాకర్‌రెడ్డి మీద కేసులు కూడా పెట్టడం జరిగింది. కేసు పెట్టి సస్పెండ్ చేసిన వ్యక్తిని తిరిగి నెల రోజులకే అదే పోస్టులో నియమించడమంటే ఇది అధికార దుర్వినియోగం కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను? రమణాచారి వంటి ఆఫీసర్లు అతని నియామకం తప్పని, తిరిగి పద్దెనిమిది మంది మీద కేసులు రిజిస్టర్ చేయగా, అవి ట్రయల్‌లో ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. తిరుమలలో శ్రీవారి ఆభరణాలకు సంబంధించి గజిట్ లేదు, రిజిస్ట్రేషన్ లేదు, అకౌంటింగ్ లేదు,ఆడిట్ లేదు. అసలు శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకలు ఎక్కడ పోతున్నాయనేది తెలియని పరిస్థితి ఉంది. కనుక తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకురావల్సిన అవసరం ఉన్నది. ఆ మేరకు విధాన నిర్ణయాన్ని మార్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేస్తున్నాను. స్వామి వారికి భక్తులిచ్చిన కానుకలను కూడా అకౌంటబుల్, ఆడిటబుల్‌గా ఉండే విధంగా ఒక రిజిస్టర్ మెయింటెయిన్ చేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇప్పటికే స్వామివారికి సంబంధించిన ఆభరణాలు ఎన్ని పోయాయనేది ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

ఇక స్వామివారి సేవా టిక్కెట్ల విషయంలో భారీ కుంభకోణం జరుగుతున్నది. గత ఆరు సంవత్సరాల నుంచి సుమారుగా నాలుగు వందల కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని, సంబంధిత కుంభకోణంపై విచారణకు కూడా ఎన్నో కోట్ల రూపాయలు చేతులు మారాయని ఎంక్వైరీ చేశారు. ఎంక్వైరీ రిపోర్టును మాత్రం బయట పెట్టడానికి సంకోచిస్తున్నారు. కుంభకోణానికి సంబంధించిన ఒక సంఘటనలో తిరుమల తిరుపతి దేవస్థానం స్పెషల్ ఆఫీసరైన ధర్మారెడ్డి గారిని కూడా ఇంక్లూడ్ చేయాలని సాక్షాత్తూ న్యాయస్థానమే అదేశిస్తున్నదంటే మనం ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాజేంద్ర ప్రసాద్ అనే ఒక భక్తుడు వస్తే సుప్రభాతం టికెట్ రూ.2,500/- ఉంటే దానిని రూ.20,000/-లకు అమ్మిన ఘనత వీరికి దక్కింది. దీనికి రికార్డెడ్ ఎవిడెన్స్ కూడా ఉంది. భక్తుడు వాయిస్‌ను కూడా రికార్డ్ చేశాడు. అతన్ని తప్పించడానికి అధికారులైతేనేమీ, ప్రభుత్వమైతేనేమీ ప్రయత్నిస్తే ఇది తప్పు, he should be included in the Court case అని నలుగురు పేర్ల మీద కేసులు పెట్టడం జరిగింది. అంటే ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయనేది మనం ఒకసారి ఆలోచించుకోవాలి.

సాక్షాత్తూ రమణ దీక్షితులుగారు కూడా దేవస్థానంలో తప్పులు జరుగుతున్నాయని చెప్పి ముఖ్యమంత్రిగారిని కలిసిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నిస్తున్నాను? బోర్డ్ మెంబర్ విజయసాయిరెడ్డి గారు

కూడా దేవస్థానంలో చాలా అన్యాయాలు అక్రమాలు జరుగుతున్నాయి, వీటిని మనం అరకట్టాల్సిన అవసరమున్నదని గుర్తు చేశారు. ఇటువంటి తరుణంలో మంత్రిగారేమో we don't want involve in every issue of TTD అనడం లేకపోతే no action should be initiated against Dharma Reddy Garu అనడం చాలా బాధాకరంగా ఉన్నది. మంత్రిగారు క్లియర్‌గా అన్నట్లుగా పేపర్లలో మెన్షన్ చేస్తున్నారు. ఒరిజినల్‌గా సంబంధిత లొసుగులు ఎక్కడ మొదలవుతున్నాయంటే online system of reservations వచ్చిన తర్వాత సాఫ్ట్‌వేర్‌లో రిజర్వ్ చేసుకునే టిక్కెట్లు .....................

శ్రీ గాదె వెంకట్ రెడ్డి : ఏ పేపర్లో వచ్చిందో, ఎప్పుడు చెప్పానో ఒకసారి నాకు సంబంధిత పేపర్‌ను పంపిస్తే నేను చెబుతాను. I don't think that I have said like that. I don't even like to do such things.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఎవరిపైన యాక్షన్ తీసుకోవాలనే దానిగురించి ఒక లిస్టును మంత్రిగార్కి ఇవ్వండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: లేదు సార్, మీరే అక్కడినుంచి రిపోర్ట్ తెప్పించుకోండి. The Hindu news-paper read thus "Endowments Minister Mr. Gade Venkat Reddy said, we do not want to involve in every issue about the TTD. No action should be initiated against Dharma Reddy, since many issues are involved."

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి: పత్రికలలో వచ్చిన విషయాలన్నింటిని పరిగణనలోనికి తీసుకుని ఇక్కడ చర్చించడం జరిగితే it is not desirable to base on the reports given in the Press media. Secondly, you cannot raise something against the person, who is not the Member of the House and who is not supposed to reply the allegations so made. You have to get proper data while speaking on such issues.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: సార్, కేసులే వాళ్ల మీద ఎత్తివేసే పరిస్థితి వస్తుంటే మనం కూడా ఇక్కడ చర్చికోలేకపోతే ఎలా మీరే చెప్పండి. సాక్షాత్తూ న్యాయస్థానమే ఎందుకు పేరు తీసేస్తున్నారు, సంబంధిత అధికారి పేరును మళ్లీ ఇంక్లూడ్ చేయమని చెప్పింది. టిక్కెట్ల గురించి రిజర్వేషన్ సిస్టమ్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ముందుగానే టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత నంబర్లన్నీ ఏయే తేదీలలో వచ్చాయన్నది చూసుకొని దొంగ సంతకాలు చేసి వాటిని ప్రీపోన్ చేసుకొని టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముకునే పరిస్థితులు వస్తున్నాయి.

వస్త్రం టిక్కెట్టు ఖరీదు రూ.12,250/- ఉంటే ఒక ఛైర్మన్‌గారి పీరియడ్‌లో డిస్క్రిమినేటరీ పవర్స్ కింద అది రూ.50,000/- అయింది. అంటే మనకు ఆదాయం వస్తుందని పెంచడం వాస్తవమే కావచ్చు. కానీ, అదే టిక్కెట్లు ఈరోజు బ్లాక్‌లో రూ.1,20,000/- నుంచి రూ.1,30,000/-లకు అమ్ముతున్నారు. అభిషేకం టిక్కెట్లు కూడా రూ.30,000/- నుంచి రూ.40,000/- వరకు బ్లాక్‌లో అమ్ముతున్నారు. సుప్రభాతం టిక్కెట్లు కూడా అదే పరిస్థితిలో ఉన్నాయి. మీకు ఒక చిన్న ఎవిడెన్స్‌ను చూపించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజేష్ బల్వాడ్ అనే ఉస్మానాబాద్ భక్తుడు, ఎన్.జి.ఖరేకర్, పి.జిభుటాడియా అనే భక్తులు 2013 సంవత్సరం సెప్టెంబర్ 13 వ తేదీన they have already booked. సుమారు వంద టిక్కెట్లను పది మంది భక్తులు బుక్ చేసుకుంటే, సంబంధిత టిక్కెట్లను ప్రీపోన్ చేసుకున్నట్లుగా దొంగవి క్రియేట్ చేసి సెప్టెంబర్ 2009

సంవత్సరంలోనే అమ్ముకున్న ఘనత కొంత మంది వ్యక్తులకున్నది. మరి వారి పేర్లను మెన్షన్ చేయొద్దంటే ఎలా సార్? ఇది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారు చేసిన సంతకమే. ఉస్మానాబాద్ నుంచి ఫ్రీఫోన్ చేసుకుని టిక్కెట్లను అమ్ముకున్నారు. వారిని ఎంక్వైరీ చేసిన ఘనత రమణ కుమార్ గార్కి దక్కింది. కాని సంబంధిత రిపోర్టును బయట పెట్టడానికి ఎందుకో ఆక్షేపిస్తున్నారు. అవసరమైతే సంబంధిత రిపోర్టు నా దగ్గర కూడా ఉన్నది, నేనే బయట పెట్టిస్తాను.

SRI GADE VENKAT REDDY : Please pass on the relevant papers to me. You may hand-over the papers to the Hon'ble Chairman. We will not spare anybody, if found guilty.

(Sri M. Venkata Siva Reddy passed on the relevant file and papers to the Chair)

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డిః సార్, తిరుమలలో అవినీతి ఎందుకు జరుగుతున్నది? దానిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది. ఇక బల్క్ టిక్కెట్ల విషయంలో కూడా ఎంక్వైరీ చేశారు, దాంట్లో తేలిన విషయమేమిటంటే 2006 సంవత్సరం నుంచి 2008 సంవత్సరం వరకు కేవలం 62 మంది పేర్ల మీద 7,493 transactions జరిగాయి. అంటే కేవలం 62 మంది మాత్రమే భక్తులా? వారు తప్ప మిగతా వారు ఎవరూ స్వామి వారి సేవలు చేసుకోకూడదా? Mr.Paras & family పేరు మీద 541 transactions జరిగినట్లుగా ఉన్నది. అతను ఎవరు, ఏమిటని ఆలోచించాల్సిన అవసరం లేదా?

మ.1.10

అధ్యక్షా, మనలాంటి మామూలు భక్తులు తోమాల,అర్చన, ఇతర సేవలకు టికెట్ రిజర్వ్ చేయాలంటే, దాదాపు ఐదారు సంవత్సరాలు పడుతుంది. సుప్రభాత దర్శనానికి మూడు, నాలుగేళ్లు పడుతోంది. అదే, చెన్నైకు సంబంధించిన ఒక వ్యక్తి ధరఖాస్తు పెట్టుకొన్న 20 రోజులకే టికెట్ ఇచ్చారంటే ఎలా? దానికి సంబంధించి సంతకాలు చేసిన రికార్డు కూడా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ ః వెంకట శివారెడ్డి గారూ, మీరు చెప్పిన వ్యక్తులలో కొంతమంది ప్రముఖుల పేర్లు కూడా ఉన్నాయి. వాళ్లకు ఏమీ సంబంధం లేదు. పత్రికలలో ఏదో వ్రాస్తుంటారు. ఏదైనా ఉంటే, లిస్టు ఇస్తున్నారు కదా! దీనిలో కొంతమంది ముఖ్యమైన వాళ్లున్నారు.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి ః అధ్యక్షా, తిరుపతికి పోయి టికెట్లు తీసుకోవాలంటే..

MR. CHAIRMAN: Please do not mention the names. The names are going on record. Please give the list of names.

శ్రీ గాదె వెంకట రెడ్డి ః అధ్యక్షా, ఎవరి పేర్లు అయితే గౌరవ సభ్యులు చెబుతున్నారో.. అక్కడ అవకతవకలు జరిగినట్లు కాని, చట్ట విరుద్ధంగా చేసినట్లు తేలితే.. As regards bulk tickets, we have taken decision to abolish. పొరపాట్లు జరుగుతున్నాయని చెబుతున్నారు కాబట్టి I am not denying that. We will get them examined. If something goes wrong and if anybody is held responsible, we will take necessary action against him. I am not going to spare anybody.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, మేము చెప్పాల్సిన అవసరం లేదు. నివేదికలు చూచి మంత్రి గారినే చర్య తీసుకోమనండి. ఈ విధంగా ఇచ్చుకుంటూ పోతే.. కొంతమంది పెద్దల పేర్లతో 2060 సంవత్సరం వరకు కొన్ని రకాల సేవా టికెట్లు రిజర్వు అవ్వడం అనే దాని మీద కొద్దిగా ఆలోచించాల్సి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : శివారెడ్డి గారూ, ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడవలసిన వారు ఉన్నారు కాబట్టి త్వరగా ముగించండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, ప్రైమాఫేసీ ఋజువులున్నాయి కాబట్టి వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విచారణ నివేదికలో సూచించడం జరిగింది. ఉద్యోగ నియామకాలలో కూడా అవకతవకలు జరిగాయి. మరల ఈ మధ్యనే 1069/1989 జీ.వోలో రూల్ నెం. 13ను సవరణ చేశారు. రూలు ఏమి చెబుతుందంటే.. "The person or persons appointed after superannuation, shall in no case be continued beyond 60 years of age." ఈ రూలు టీటీడీలో మొదటి నుండి ఉంది. ఈ రూలును అక్కడకు వెళ్లే ఐ.ఏ.యస్ ఆఫీసర్లు చూడడం లేదా? 60 సంవత్సరాలు దాటిన దాదాపు 61 మందిని కొనసాగిస్తున్నారు. వారందరికి టిఏ, డిఏలు, అలవెన్సులు అన్నీ కలిపి కొన్ని లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. అది తప్పు అని చెప్పి మరల జీవోను సవరణ చేయడం జరిగింది. వాళ్లందరిని తీసివేయడం కూడా జరిగింది.

MR. CHAIRMAN: You can point out that, they are violating the Rules. ఆ రూలు అందరికి తెలుసు కాబట్టి చదవాల్సిన అవసరం లేదు. రూలును అతిక్రమిస్తున్నారని చెప్పండి. సమయాన్ని సద్వినియోగం చేయండి.

SRI MUNDLA VENKATA SIVA REDDY: Whatever it is. బి.వి. రమణ కుమార్ గారి నివేదిక మొత్తాన్ని బయట పెట్టగలిగితే జరిగిన అక్రమాలన్నీ బయటకు వస్తాయి. అక్కడి నుండి బదిలీ చేసిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసరు ఇచ్చిన నివేదికను చూడగలిగితే ఎవరెవరి మీద చర్య తీసుకోవాలో తెలుస్తుంది. తప్పులు జరిగాయని తేలితే, సంబంధిత వ్యక్తులపై తప్పని సరిగా చర్య తీసుకోవాలి. చివరిది, విఐపి దర్శనాలలో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. దాని గురించి ఆలోచించాలి. ఉదయం 8.45గంటలకు దర్శనానికి వచ్చిన వారిని గంటల తరబడి క్యూలో నిలబెట్టి క్యూను ఆపివేస్తే ఎలా? దాదాపు 1.30 గంటలు క్యూను ఆపిన ఘనత ప్రస్తుత టీటీడి ఛైర్మన్‌కే దక్కుతుంది. అది ఎంత పెద్ద వాళ్లు అయినా రావచ్చు, రిలయన్స్ అధినేత అంబానీ కావచ్చు, విజయమాల్యా కావచ్చు. వ్యక్తుల పేర్లు అనవసరం. కాని, గంటల తరబడి సామాన్య భక్తులను రోడ్డు మీద నిలబెట్టే పరిస్థితి వచ్చిందని హిందూ పేపర్లో మెయిన్ హెడ్డింగులో వచ్చింది. "The Queue was stopped for Liquor Tycoon". కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరచే విధంగా కార్యక్రమాలు తిరుమలలో జరుగుతున్నాయి కాబట్టి ఖచ్చితంగా ప్రభుత్వం జోక్యం చేసుకొని సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియచేస్తూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Reddappa Reddy Garu, I know, you can present. I can oblige you.

SRI R. REDDAPPA REDDY: At the outset, I thank the Hon'ble Chairman for giving me this opportunity. There would not have been better time to discuss the T.T.D. issue than this, because the term of the present Office bearers is going to expire next month. వచ్చే నెలలో కొత్త బోర్డును ఏర్పాటు చేయబోతున్నారు. మంత్రి గారు తనకున్న అనుభవం, నైపుణ్యం, తెలివితేటలను ఉపయోగించి మంచి టీటీడి బోర్డును భక్తులకు ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం నియమించే టీటీడి బోర్డు ఛైర్మన్ కాని, బోర్డు మెంబర్లు కాని they are not appointed for their own sake nor they are appointed to fulfill their personal ambitions. The Board Members are appointed to take care and interest of the devotees and the general public. కాబట్టి, ఎవరైతే భక్తుల లక్ష్యాన్ని, ఇంట్రెస్టును కాపాడతారో వారిని మాత్రమే టీటీడి బోర్డు సభ్యులుగా, ఛైర్మన్‌గా నియమించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. అదే విధంగా, టీటీడి బోర్డులో 14 మంది మెంబర్లు ఉంటారు కాబట్టి వారిలో ఇద్దరిని మఠాల పీఠాధిపతుల నుండి కూడా తీసుకుంటే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, మఠాల పీఠాధిపతులను బోర్డు మెంబర్లుగా తీసుకుంటే మతాచారాల ప్రకారం ఎలా ఉండాలో సలహాలు ఇవ్వడం వల్ల బోర్డు తీసుకునే నిర్ణయాలపై భవిష్యత్తులో కోర్టులకు వెళ్లకుండా ఉంటారు. దానితో పాటు, బోర్డుకు కూడా మరింత గౌరవం పెరుగుతుంది. బోర్డులో మఠాల పీఠాధిపతులను కూడా తీసుకుంటే విలువలను కూడా పెంపొందించినట్లు అవుతుందని మంత్రి గారికి సలహా ఇస్తున్నాను. టీటీడిలో జరుగుతున్న అవినీతి గురించి శివారెడ్డి గారు చెప్పారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి క్లుప్తంగా కొన్ని పాయింట్లు చెబుతాను. గర్భగుడిలో దళారుల అవినీతి ఎప్పటి నుండో ఉందని అనుకుంటున్నాను. దీనికి పరిష్కారం సరైన టెక్నాలజీని ప్రవేశపెట్టడం ఒక్కటే మార్గం. తిరుమల దేవస్థానంలో ఎస్కలేటర్ పెడితే దళారుల అవినీతి ఉండదనేది నా అభిప్రాయం. గర్భగుడిలోకి వెళ్లినప్పుడు అధికారాన్ని ఉపయోగించడం నాకు ఇష్టం లేదు. స్వామి వారి దర్శనం చేసికొని తిరిగి వెళ్లిపోతున్నా కాని అక్కడుండే తెలిసిన వాళ్లు చేతులు పట్టుకొని మరి కొద్దిసేపు నిలబడండని చేతులు పట్టుకుంటూ ఉంటారు. నా దృష్టిలో అది మంచిది కాదు కాబట్టి ఎస్కలరేటర్‌ను కనుక పెట్టినట్లయితే భక్తులు వరుసగా దర్శనం చేసుకొని వెళ్లిపోతుంటారు. అదే విధంగా, రోప్‌వే అనేది ఆగమ శాస్త్రం ప్రకారం పనికిరాదని అంటున్నారు. ఆగమ శాస్త్రానికి అది అడ్డం కాదు. ఆగమ శాస్త్రం ప్రకారం వాళ్లు ఏమి చెప్పినా కౌంటర్ చేసేదానికి శాస్త్రాన్ని పరిశీలించి చెప్పడానికి పండితుల సలహాలను తీసుకోవాలి. రోప్‌వేను గుడి పైన నిర్మిస్తే అది ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా ఉంటుంది, కాని గుడి క్రింద దానిని ఆపుచేస్తే విరుద్ధం కాదు. దీని వల్ల దాదాపు 40వేల మంది భక్తులు కొండపైకి ఒకేసారి వెళ్లడానికి వీలుంటుంది. ఎందుకంటే, రాబోయే 200 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని మనం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రోప్‌వే నిర్మాణం వల్ల వాహనాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని అరికట్ట వచ్చు. వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతాయి కాని రోప్‌వే వల్ల జరగవు. The best technologies have come in the World. I request the Hon'ble Minister to examine the rope-way proposal once again. ఎందుకంటే, అక్కడ ఉండే వ్యాపార వేత్తలు, హోటల్ యజమానులు మొదలైన వారంతా ప్రతి విషయానికి శాస్త్రాన్ని అడ్డం పెట్టి తిరుపతిలో మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయకుండా అడ్డుకుంటున్నారు. దేశ, విదేశాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం యూపీఏ ప్రభుత్వం తిరుపతిలో ఇంటర్నేషనల్ రైల్వే స్టేషన్ మంజూరు చేసి దాదాపు ఒక్క సంవత్సరం అయింది. అక్కడుండే వ్యాపారవేత్తలు ఇప్పుడున్న రైల్వే స్టేషన్ ప్రాంతంలోనే ఇంటర్నేషనల్ రైల్వే స్టేషన్ కావాలంటున్నందున పనులు ప్రారంభించలేకపోయాం. దీని కోసం 300 ఎకరాలు కావాలి. మూడు వందల ఎకరాలను అక్కడ ఎక్కడి నుండి తీసుకువచ్చి ఇస్తారు. ఇప్పుడున్న రైల్వే స్టేషన్ వెనుకకు కాని, ముందుకు కాని జరిగితే మనం అక్కడ ఇంటర్నేషనల్ రైల్వే స్టేషన్‌ను పెట్టుకోవచ్చు. మనం కాపాడ వలసింది భక్తుల ఇంట్రెస్ట్‌ను కాని అక్కడ ఉండే వ్యాపార వేత్తల ఇంట్రెస్ట్‌ను కాదు. రాబోయే

రెండు వందల సంవత్సరాల కాలంలో దేశ, విదేశాల నుండి వచ్చే భక్తుల ఇంట్రస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని రాజకీయ ఒత్తిళ్లకు గురి కాకుండా మంచి స్థలాన్ని సేకరించి, ఇంటర్నేషన్ రైల్వే స్టేషన్ లొకేషన్‌ను గుర్తించాలని కోరుకుంటున్నాను. అదే విధంగా, కొండపై వాహనాల రద్దీ ఎక్కువైంది. రద్దీ వల్ల వృద్ధులు, మహిళలు, గ్రామాలు, పల్లెల నుండి వచ్చే వారందరికి అక్కడి తిరగడానికి ఇబ్బందిగా ఉంది. ట్రాఫిక్‌కు సంబంధించి అక్కడ ఏక్కడైనా హోల్డింగ్ ఏరియాను పెట్టి, అక్కడ నుండి బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలను నడపాలి. కొండపై కాటేజీల నుండి గుడికి, గుడి నుండి కాటేజీలకు తిరగడానికి బాటరీ ఆపరేటెడ్ వాహనాలను ప్రవేశపెట్టాలి. ఇది ఇప్పుడు పెట్టకపోయినా భవిష్యత్తులో అయినా పెట్టాలి. ఆ అవకాశాన్ని మీరే తీసుకొని, కీర్తిని సంపాదించుకోవాలని మంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా, టీటీడికి ఉన్న భూములను ఇష్టం వచ్చినట్లు హౌసింగ్ సొసైటీలకు ఇచ్చి వేస్తున్నారు. భక్తులు వెంకటేశ్వర స్వామి మీద నమ్మకంతో ఎంతో భక్తితో ఆ భూములు టీటీడికి ఇచ్చారు. తిరుపతి పట్టణం మధ్యలో ఉన్న భూమిని వాళ్లకు, వీళ్లకు అని చెప్పి ఇళ్ల స్థలాలకు ఇవ్వకుండా కేవలం భక్తుల సౌకర్యాల కోసం ఉపయోగించాలి. ఆ భూమినంతటిని. First and foremost comes the interest of the public and devotees. It is not only the interest of employees and officers, but devotees' interest will come first and that has to be kept in view while utilizing the TTD lands. There will be 101 purposes to create amenities to pilgrims and therefore, the TTD Lands need to be utilized for the said purpose. అదే విధంగా, ఏ గ్రామానికి వెళ్లినా, గ్రామస్థులు తమ గ్రామంలో ఉన్న పురాతన దేవాలయాలను ఆధునీకరించండని అడగని గ్రామం కాని, పంచాయతి కాని లేదు. రాష్ట్రంలో, దేశంలో ఎన్నో పురాతన దేవాలయాలున్నాయి. టీటీడి ఆధ్వర్యంలో ఒక ట్రస్టును ఏర్పాటు చేస్తే, దేశ, విదేశాలలోని వేలాది మంది భక్తులు టీటీడి మీద ఉన్న నమ్మకంతో పురాతన దేవాలయాల పునరుద్ధరణకు డొనేట్ చేస్తారు. దేవాలయాల పునరుద్ధరణకు టీటీడి డబ్బు ఇవ్వవద్దు. దాతలు సూచించన దేవాలయ పునరుద్ధరణకు ఆ డబ్బును వినియోగించడానికి టేకప్ చేయండి.

మ.1.20

చిత్తూరులోగానీ, మరోచోట గానీ నేను ఒక గుడికి డొనేట్ చేద్దామనుకున్నప్పుడు టిటిడి ద్వారా డొనేట్ చేస్తే నాకు నమ్మకం ఏర్పడుతుంది. ఎందుకంటే ఆ ప్రాంతంలో ఉన్న ట్రస్ట్ ద్వారా చేసిన డొనేషన్లను వారు సక్రమంగా వినియోగిస్తారో లేదో నాకు తెలియదు. కాబట్టి, ఈ విధంగా చేసినట్లయితే కొన్ని వేల కోట్ల రూపాయలు వసూలు చేయవచ్చు. ఈ విధంగా చేసినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో జీర్ణావస్థలో ఉన్న దేవాలయాల పునరుద్ధరణకు ఎంతగానో ఉపయోగపడినట్లు అవుతుంది. టిటిడి ద్వారా ఆన్‌లైన్ ఆఫరింగ్స్ సిస్టమ్ అనే సంస్థను పెట్టినట్లయితే ప్రైవేటు వ్యక్తులు మిస్ యూజ్ చెయ్యకుండా ఉంటారని విజ్ఞప్తి చేస్తున్నాను. 'Papers laid on the table of the Committee mentioned that adult reports of TTD need not be submitted to the Legislature'. I cannot understand this, because, the TTD is a Government organization and as such, they are bound to submit the audit report to the Legislature. This aspect need to be examined thoroughly and necessary instructions be passed, so that the Audit Report of TTD can be submitted to the Legislature and placed on the Floor of the House.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:అధ్యక్షా, టిటిడిలో పవిత్రతను కాపాడటంలో పాలకులు విఫలమవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో శ్రీ రమణకుమార్ ఆధ్వర్యంలో ఒక ఎన్క్వైరీ జరిగిందని, ఆ రిపోర్టును అఫీషియల్‌గా సబిమిట్ చెయ్యలేదని ఇంతకు ముందు మిత్రులు ఒక విషయం చెప్పారు. ఎందుకని సబ్మిట్ చెయ్యలేదో తెలియదు. కొన్ని విషయాలు పేపర్లలో వచ్చాయి. ఏదైనా అధికారికంగా రిపోర్టును ప్రవేశపెడితే I will be very happy. శ్రీ గాదె వెంకటరెడ్డి గారి గురించి నాకు బాగా తెలుసు. అందుకే ఈ సలహా

ఇస్తున్నాను. మహాద్వార ప్రవేశం విషయమై, కొంతమందికి హక్కు ఉంది, మరికొంతమందికి హక్కు కల్పించారు. హక్కు లేనటువంటి వారికి మహాద్వార ప్రవేశం కల్పించారని తెలిసింది. మల్టీ నేషనల్ కంపెనీల వాళ్లు వస్తే రెడ్ కార్పెట్ పరచి, గౌరవం ఇచ్చి తీసుకువెళ్లడం పేపర్లల్లో చూస్తున్నాము. నేరుగా లోపలికి తీసుకువెడుతున్నారు. తీసుకువెళ్లే అధికారం ఎవరికి ఉంది? ఎందుకు తీసుకువెడుతున్నారు? ఈ పవిత్రతను కాపాడకుండా మీరే వయెలేట్ చేస్తున్నారు. అర్హత కొంతమందికి ఇచ్చారు. అర్హతలేనివారికి మహాద్వార ప్రవేశం కల్పించారు. అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సేవా టికెట్ల విషయమై పెద్ద ఎత్తున పేపర్లలో వచ్చిన విషయాలు చదివాను. కొంతమంది వారికున్న అధికారాన్ని ఉపయోగించుకొని 2060 సం. వరకూ సేవా టికెట్లు కొనుక్కున్నారు. మరో యాభై ఏళ్లపాటు ఆ సేవలన్నీ వారికే చెందినట్లు విమర్శలు వచ్చాయి. పెద్ద విమర్శే ఇది, మామూలు విమర్శ మాత్రం కాదు. It is impenitent. ఇటువంటి పెద్ద పెద్ద విమర్శలు వస్తుంటే పవిత్రత గురించి సామాన్యుడికి ఏం చెబితే అర్థమవుతుంది. అసలిప్పుడు సామాన్యుడిపైనే దాడి జరుగుతోంది. కొన్ని కోట్ల మంది భక్తుల మొక్కుబడుల రూపంలో, వారు ఇచ్చేటువంటి డబ్బుతోనే టిటిడి దినదినాభివృద్ధి చెందుతోంది. అల్టిమేట్‌గా ప్రభుత్వంలోకి వచ్చిన పెద్దలు రాష్ట్రమంతటా టిటిడి తరఫున చాలా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పెద్ద మొత్తంలో ప్రజాధనాన్ని ప్రజలకు ఉపయోగించే పద్ధతి నాకు నచ్చింది. ఇంత పెద్ద కార్యక్రమం చేసేటప్పుడు అనివార్య కారణాలవల్ల కొంత దుర్వినియోగం అవుతుంది, కానీ ప్రజల సొమ్మును తిరిగి ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా చేర్చడమనేది చాలా మంచి కార్యక్రమం. అయితే సేవా టికెట్ల విషయమై గానీ లడ్డుల విషయమై గానీ కొన్ని ఇర్రెగ్యులారిటీలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఇవాళ నెయ్యి మీద కొంతమంది సభ్యులు ప్రశ్న వేశారు. ఇందుకు సంబంధించి వేలం పాటలో కొంత డిపాజిట్ కట్టవలసి ఉంటుంది. ఆ విధంగా కట్టకపోయినా, కొంతమందికి పార్టిసిపేట్ చేసే అవకాశం ఇచ్చారని పేపర్లలో వచ్చింది. అందులో కొంత క్లారిటీ ఇచ్చారని అన్నారు. క్లారిటీ ఇస్తే మంచిదే. అపార్థాలకు దారితీయకుండా ఉంటుంది. తిరుపతిలో మేము వెళ్లినప్పుడు కూడా చూస్తూ ఉంటాము, పేదవాళ్లు రోడ్ల మీద ఎటువంటి సౌకర్యాలు లేకుండా పడుకొని ఉన్న ఘటనలు చూస్తూ ఉంటాము. వారికి మరిన్ని కాటేజీలు కట్టిస్తే యాత్రికులకు వసతి సౌకర్యాలు కల్పించినట్లు ఉంటుంది. టెక్నీషియన్స్‌ను పిలిపించి, అలాగే ఆగమ శాస్త్ర పండితులతో కూడా చర్చించి రోప్ వే గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కొండ కింద నుండి యాత్రికులను మరింత సౌకర్యంగా తీసుకువెళ్లే అవకాశముంటుంది. ఆ విషయమై కొంత ఆలోచన చెయ్యవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎస్కలేటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లయితే కొంతమందికి అర నిముషం, మరికొంతమందికి అర సెకను చూడడానికి అవకాశం లేకుండా ఈక్వాలిటీ మెయింటెన్ చేస్తే బాగుంటుంది. అందరి కోరికలు తీర్చే వాడు భగవంతుడు, అయితే అలాంటి భగవంతుని దగ్గర పనిచేస్తూ ఆయన సొమ్మును తింటున్నారనే సంఘటల్ని చూసేవారికి చాలా అపనమ్మకం కలిగిస్తుంది. దేవుణ్ణి దేవుడు రక్షించుకోలేడు. You have to protect. ప్రొటెక్ట్ చేయవలసిన బోర్డు సక్రమంగా లేదు. కారణమేదైనా నేను వివరాల జోలికి పోకుండా ఇంతకుముందు గౌరవ సభ్యులు ఇచ్చిన పాజిటివ్ సూచనలను పరిగణనలోకి తీసుకోమని మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దేవుణ్ణి దేవుడు రక్షించుకోలేడనే మాట వద్దు లెండి. ఆయన మహాబలవంతుడు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అలాగే, ఆయన రక్షించుకోగలడు. నేను దానిమీద జడ్జిమెంట్‌కు ఇవ్వడం న్యాయం కాదు. ప్రజలకు న్యాయం జరగాలి. నమ్మకం ఉన్న భక్తులకు మేలు జరగాలి. గాదె వెంకటరెడ్డి గారి పరిపాలనలో కాస్త మంచి జరిగిందనే పేరు రావాలి, అదే మేము కోరుకునేది.

మ. 1.30

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. వాటి జోలికి నేను మరలా వెళ్ళడం లేదు. టిటిడి దేవస్థానం ఒకప్పుడు ప్రైవేటు సంస్థ అనే అభిప్రాయంతో, ప్రభుత్వానికి ఆడిట్ రిపోర్టులు ఏమీ సబ్‌మిట్ చేయలేదు. మేము ఒకసారి పేపర్స్ టు బి లెయిడ్ కమిటీ తరఫున తిరుపతి వెళ్ళినప్పుడు యాక్ట్ వివరాలను చూసిన పిమ్మట, టిటిడి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ కాదు, గవర్నమెంట్ ఏర్పాటు చేసిన ఛారిటబుల్ సంస్థ ద్వారా వచ్చింది కాబట్టి, మీరు ఖచ్చితంగా పబ్లిక్ అండర్ టేకింగ్స్ మాదిరిగానే ఆడిట్ రిపోర్టులను ప్రభుత్వానికి ఇవ్వాలని కోరడం జరిగింది. అది మళ్లీ రిపీట్ అయిందని రెడ్డప రెడ్డి గారు చెప్పారు. ఏమైనా సరే, ఇది ప్రైవేటు సంస్థ కాదు, ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులోని సభ్యులందరినీ ప్రభుత్వమే నామినేట్ చేస్తుంది. టిటిడి తీసుకున్న ప్రతి చిన్న నిర్ణయానికి కూడా ప్రభుత్వం అంగీకారం తెలియచేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా అక్కడ అనేక అక్రమాలు జరుగుతున్నాయని వార్తల్లో చూస్తున్నాము. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, స్పీకర్లు మొదలైన కొద్దిమంది ముఖ్యులకు గౌరవం ఇవ్వాలి కానీ, డబ్బుకలవారికి ఒక న్యాయం, పేదవారికి ఒక న్యాయం అనేది స్వామి దగ్గర ఉండకూడదని నా అభిప్రాయం. అంతేకాకుండా పవిత్రమైన దేవాలయంలో అక్రమాలు, అలవాట్లు, వివిధ రకాల టిక్కెట్లను పెట్టడం, మొదలైన వాటి వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. మనకు తిరుపతి ఒక్కటే దేవాలయం కాదు, దక్షిణ భారత దేశంలో అనేక ముఖ్య దేవాలయాలు ఉన్నాయి, మేము అన్నింటిని చూశాము, కానీ, ఈ రకంగా డబ్బు కలవారికి ఒక రకమైన సేవ, డబ్బు లేని వారికి ఇంకొక రకమైన సేవ ఎక్కడా లేదు. అవసరం అయితే, ఇందుకు ఒక కమిటీని వెయ్యండి. అవసరం అయితే, దక్షిణ ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాలను పర్యటిద్దాము. అలాగే మిరాసీ వ్యవస్థను పునరుద్ధరించాలని, బంగారు పతకాలను దేవాలయం చుట్టూ తాపడం పెట్టాలని, మొదలైన వివాదాస్పదమైన సంఘటనలపై ప్రభుత్వమే తగు నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. వీటికి ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుంటే, కొద్ది మంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం వేరుగా నిర్ణయాలు తీసుకుని అభిప్రాయాలను వెల్లడిస్తే, అది చాలా అన్యాయమే అవుతుంది. మరొక ముఖ్యమైన విషయం పెద్దల పెళ్లిళ్ళు, ఫంక్షన్లు జరుగుతుంటే అక్కడకు టిటిడి అర్చకులు వచ్చి, అక్కడ పార్టిసిపేట్ చేస్తున్నారు, ఇది టిటిడి పలుకుబడిని తగ్గించడం, అర్చకుల యొక్క పద్ధతిని అపవిత్రం చేయడంగా నేను భావిస్తున్నాను. అలాగే కొద్దిమంది ఎక్కువ ఉద్యోగస్తులకు తక్కువ జీతాలు, తక్కువమంది ఉద్యోగస్తులకు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు. 7,000 మంది ఉండే పర్మినెంట్ ఉద్యోగులకు రూ.250 కోట్లు ఖర్చు పెడితే, 8,000 మంది ఉండే టెంపరరీ ఉద్యోగులకు కేవలం రూ.40 కోట్లు ఖర్చుపెట్టడం జరుగుతోంది. తిరుపతి కొండమీద సుమారుగా 1500 మంది 'టీ' అమ్ముకునే వాళ్లు ఉన్నారు. వాళ్ళ పొట్ట కొట్టి ఒకే కంపెనీకి మొత్తం కొండ మీద టీ సప్లై చేసే ఏజన్సీకి ఇస్తే ఎలా, ఒక వైపు సంక్షేమం అంటున్నాము, మరొక వైపు పెద్ద పెద్ద వాళ్ళందరికీ సౌకర్యాలు కల్పిస్తున్నాం. అలాగే తిరుపతి కొండని ప్లాస్టిక్ ఫ్రీ టౌన్‌గాపెట్టి, అక్కడ ఏ రకమైనటువంటి ప్లాస్టిక్ కవర్లు గానీ, ఇతరత్రా కాలుష్యకారకాలను వాడకుండా స్థల పవిత్రతను పెంపొందించే విధంగా చెయ్యాలని కోరుతున్నాను. అంతేగాక, మా మిత్రులు చెప్పిన అన్ని విషయాలతో ఏకీభవిస్తూ, పై విషయాలలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఇది ప్రభుత్వ సంస్థ అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, పబ్లిక్ అండర్ టేకింగ్స్ మాదిరిగానే అన్ని అకౌంట్లు ఒక ఆరునెలలోపల వచ్చే విధంగా చెయ్యాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ముందు వెంకట రెడ్డి గారి తండ్రిని అభినందిస్తున్నాను. ఎందుకంటే, వారికి ఆ పేరు పెట్టినందుకు. దేవుడికి మంత్రి అవుతారని ఆయనకు ఎలా తెలుసు? వెంకటేశ్వరుడికి, వెంకటరెడ్డి గారు మంత్రికావడం అనేది గొప్ప విషయం.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచింది. అక్కడ ఐఏఎస్ అధికారులను మంచి పేరున్న వారినే అంటే సుబ్బారావు గారు, రమణాచారి గారు తదితరులను సెలెక్ట్ చేసి, అడ్మినిస్ట్రేషన్ బాగా జరగాలని నియమిస్తున్నారు. అదేవిధంగా బోర్డు ఛైర్మన్, కొంతమంది సభ్యులు మీడియాలలో, టీవీలలో ఎక్కువగా విమర్శలు రాకుండా చూసుకోవాలి, వాటి వలన భక్తులకు దేవుడిమీద నమ్మకం సన్నగిల్లడానికి అవకాశం ఉంటుంది. ఎప్పుడూ ఎవరో ఒకరు వచ్చి అలజడులు సృష్టించి, వార్తల్లోకి వస్తున్నారు. ఇటువంటి వార్తలను కంట్రోలు చెయ్యడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. అలాగే తిరుపతి వెళ్లిన వారికి వెంటనే కాటేజీలు దొరకడం లేదు. చాలా మంది భక్తులు రోడ్డు మీదనే పడుకుంటున్నారన్న వార్తలను మనము రోజూ పత్రికలలో చూస్తున్నాము. తిరుపతి దేవాలయానికి సంబంధించి కోట్ల రూపాయల డబ్బులు ఉన్నాయి కదా! బ్రహ్మోత్సవాలప్పుడు, ప్రత్యేకమైన సందర్భాలలో భక్తులు ఎక్కువమంది స్వామి దర్శనానికి వస్తూ ఉంటారు. కాబట్టి పర్మనెంట్‌గా కాటేజీలు కట్టించి, మరింత ఎక్కువ మంది భక్తులకు సౌకర్యాలు కల్పించవచ్చు కదా! డబ్బులు కూడబెట్టి ఏం చేస్తారు? ఇన్ని కోట్లు ఉన్నాయని చెప్పడం తప్ప ఏమి చేస్తున్నారు? స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలతో భక్తులకు కాటేజీలు కట్టించే మనసు వెంకటరెడ్డి గారికి, అధికారులకు ఎందుకు లేదో అర్థం కావడం లేదు. అక్కడ భక్తులకు ఉపయోగపడే విధంగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే, వారు స్వామికి నిరంతరం హుండీలోనే కానుకలు వేస్తూ ఉంటారు.

ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి.లకు ప్రోటోకాల్ అన్నారు. దానిని తీసేయ్యనన్నా తీసేయ్యండి, No MLA, No MLC. మినిస్టర్లు, సి.ఎం., ఛైర్మన్లు వాళ్లకే లిమిట్ చెయ్యండి. స్వయంగా వెంకట్‌రెడ్డి గారే అధికారులకు చెప్పినా మమ్మల్ని పట్టించుకునే వాళ్లు లేరు. ముఖ్యంగా అక్కడ లడ్డూ చాలా ఫేమస్ అంటారు. దానిని ఇక్కడకు తీసుకువస్తే ఎంతో మంది కళ్ళకద్దుకుని మరీ తింటారు. లడ్డూకు సంబంధించి పూర్వం ఉన్న టేస్ట్ లేదని, నాణ్యత ఇంతకు ముందు ఉన్నట్లుగా ఇప్పుడు లేదంటున్నారు. ఇదంతా విశ్వాసానికి, నమ్మకానికి సంబంధించిందని అంటారు. భక్తులు ఒక 10 లడ్డూలు ఎక్కువ కావాలంటే ఇవ్వరు, ఏం పోయింది వాళ్లు డబ్బులు పెట్టి కొనుకుంటున్నారు కదా! ఎక్కువ ఇస్తే నష్టం ఏం ఉంది? ఫ్రీగా ఏమీ ఇవ్వడం లేదు కదా! పైగా వాళ్లందరూ చాలా దూరాల నుంచి స్వామి దర్శనం కోసం వచ్చి, తిరిగి వెళ్ళేటప్పుడు లడ్డూలు తీసుకుని, వాళ్ళ బంధువులకు, స్నేహితులకు ఇవ్వడానికి తీసుకు వెడుతున్నారు. దాని విషయంలో కూడా మంత్రివర్యులు తగిన విధంగా ఆలోచన చెయ్యవలసిందిగా కోరుతున్నాను. నేను ఈ సేవల గురించి, బంగారు నాణాలకు సంబంధించి నేను వెల్లదలచుకోలేదు. సామాన్యభక్తులకు సంబంధించిన విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. లడ్డూలను 5, 10 కన్నా ఎక్కువ అడుగుతారు తప్ప, వందలు, వేలు అడగరు కదా! కాబట్టి దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ముఖ్యంగా కొండ మీద మంగలివాళ్ళకు టైమింగ్స్ పెట్టారు. నేను, ఇంద్రసేన్ రెడ్డి గారు తదితరులు కమిటీకి సంబంధించి కొండమీదకు వెళ్ళాము. ఉదయం తలనీలాలు సమర్పించి, స్వామి దర్శనం చేసుకుందామని వెడితే, అక్కడకు 6, 7 గంటలవరకు మంగలి వాళ్లు అందుబాటులో లేరు. 8 గంటలు చొప్పున మొత్తం 24 గంటలు పెట్టండి, దానికేమి ఇబ్బంది ఉంటుంది?

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మోహన్ రెడ్డి గారు మంగలి వాళ్లు అనద్దు, నాయీ బ్రాహ్మణులు అనండి.

(సభలో నవ్వులు)

శ్రీ బి. మోహన్ రెడ్డి : మా తెలంగాణలో మంగలి వాళ్లు అనే అంటాము. ఇందులో చెడ్డ అభిప్రాయం లేదు. అయితే, వాళ్ళకు తిరుపతి కొండ మీద 24 గంటలు పెట్టినట్లయితే, గుండు కొట్టించుకోవడానికి ఎదురు చూడవలసిన అవసరం లేదు. ఈవిషయమై తగు ఆలోచన చెయ్యవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అయితే, అప్పుడు నేను తలనీలాలు తీయించుకోనిదే రానంటే, వారందరూ నా కోసం వెయిట్ చేయవలసి వచ్చింది.

(కొందరు సభ్యులు వెంట్రుకలు ఏమి ఉన్నాయని సభలో కామెంట్ చేయడం జరిగింది.)

ఉన్న వెంట్రుకలకు అయినా చేయించుకోవలసిందే కదా. ముఖ్యమంత్రి రోశయ్యగారు, నేను, మేమంతా ఒకటే కేటగిరి.

(సభలో నవ్వులు)

మ. 1.40

ఇంతకుముందు మేము పోతే ధర్మారెడ్డిగారు వంటి అధికారులు హుండీ కూడా చూపించేవారు. ఎంఎల్ఏ, ఎంఎల్సి కంటే జెఏసి లీడర్స్‌గా ఉన్నపుడు గౌరవం, ఖదర్ ఎక్కువగా ఉండేది. ఎంఎల్ఏలను, ఎంఎల్సిలను చూడనిస్తారు గానీ, సామాన్యుడు గర్భగుడిలోకి వెళితే తోసేస్తూనే ఉంటారు కాబట్టి కొంత దయాగుణం ఉన్న సాత్వికులను ఎంపికచేసి గర్భగుడిలో వేయాలని కోరుతున్నాను. పది పన్నెండు గంటలు ప్రయాణంచేసి, రెండు మూడు గంటలు క్యూలో నిలబడి వస్తే వారిని తనివితీరా కనీసం ఒక్క నిముషం కూడా ఉండనివ్వకుండా గుంజివేయడం బాగుండదు. కాబట్టి ఒక్క నిముషం ఒకరికి కేటాయించాలని కోరుతున్నాను. మద్యం, సిగిరెట్లు కొండమీద దొరుకుతున్నాయి అని పేపర్లో చూశాము. అది పవిత్రమైన ప్రదేశం కాబట్టి స్ట్రిక్ట్‌గా చెక్‌పోస్టులలో తనిఖీలు జరిగేట్లు అధికారులు చర్యలు తీసుకోవాలి. రోప్‌వే వస్తే ఆకర్షణ ఇంకా పెరుగుతుంది. భక్తులకు కూడా సదుపాయంగా ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పటికే మ.1.40 అయింది. లిస్ట్‌లో ఇంకా 9 మంది మాట్లాడవలసినవారున్నారు. లిస్ట్‌లో లేనివారు ఇంకా ఉన్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, ఆమోస్‌గారు ఒక ప్రశ్న వేశారు, మోహన్‌రెడ్డిగారు కూడా కొన్ని అడిగారు. షార్ట్ డిస్కషన్ నడుస్తున్నది. అయిన తరువాత వివరంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి అనేక రకాల ఛానెల్స్, పేపర్లలో, రకరకాల కథనాలు వస్తున్నాయి. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం దేవాదాయ శాఖమీద ఉంది. కాబట్టి దానికి సమయం కావాలి. మాట్లాడేవారిని మాట్లాడనివ్వండి. నాకు ఒక నలభై నిముషాల నుండి గంట వరకు సమయం ఇస్తే విస్తారంగా చెబుతాను. అందువలన సోమవారం పెట్టుకుందాము, తరువాత మీ ఇష్టం.

(అన్ని పార్టీల సభ్యులు చర్చ సోమవారం కొనసాగించాల్సిందిగా ఛైర్మన్‌గారిని అభ్యర్థించసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : సరే. మినిస్టరుగారు కూడా అడుగుతున్నారు కాబట్టి సోమవారం పెట్టుకుందాము. Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 12th July, 2010.

(The House then adjourned at 1.44 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 12th July, 2010).